


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:06 సంచిక :24 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ శనివారం- 04 - అక్టోంబర్ - 2025

## రాజ్‌నాథ్ సింగ్‌కు తెలంగాణ ప్రభుత్వం కీలక విజ్ఞప్తి

- రక్షణ శాఖ భూములను అప్పగించే ప్రక్రియను వేగవంతం చేయాలని మెమోరాండం
- తెలంగాణ ప్రభుత్వానికి రావాల్సిన యూజర్ ఛార్జీలు పెండింగ్‌లో ఉన్నాయన్న పొన్నం ప్రభాకర్
- కంటోన్మెంట్ బోర్డుకు ఎన్నికలు త్వరగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్న పొన్నం
- కంటోన్మెంట్ నుంచి తెలంగాణ ప్రభుత్వానికి రావాల్సిన సుమారు రూ. 1000 కోట్ల యూజర్ ఛార్జీలు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని రాజ్‌నాథ్ సింగ్ దృష్టికి



ప్రజా ప్రయోజనాల దృష్ట్యా హైదరాబాద్ నగరంలోని కొన్ని రక్షణ శాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను అభ్యర్థించింది. ఒక కార్యక్రమానికి హాజరయ్యేందుకు హైదరాబాద్ వచ్చిన రాజ్‌నాథ్ సింగ్‌కు హైదరాబాద్ ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. సంబంధిత అంశాలపై ఆయన ఒక మెమోరాండం సమర్పించారు. జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ సంతకాలతో కూడిన - మిగతా 2 లో

## తెలంగాణలో భారీగా పెరిగిన మద్యం విక్రయాలు



దసరా ముందు ఎంత పెరిగిందంటే

సెప్టెంబర్ నెలలో రూ. 3,046 కోట్ల మేర మద్యం అమ్మకాలు

దసరాకు ముందు పెద్ద ఎత్తున మద్యం అమ్మకాలు

గత ఏడాదితో పోలిస్తే 3 రోజుల్లోనే 80 శాతం విక్రయాలు పెరుగుదల

# సందడిగా అలయ్ బలయ్ కార్యక్రమం

- సందేశం పంపిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో అలయ్ బలయ్ కార్యక్రమం
- పాల్గొన్న ప్రముఖులు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ, నాగార్జున వంటి ప్రముఖుల హాజరు
- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆహార అలవాట్లు చాటిచెప్పేలా అలయ్ బలయ్ కార్యక్రమం
- సోదరభావాన్ని పెంపొందించే వేడుక అలయ్ బలయ్ అని ద్రౌపదీ ముర్ము అన్నారు



హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో అలయ్ బలయ్ సందడిగా సాగింది. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. దసరా మరుసటి రోజు నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమాన్ని హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రారంభించారు.

**సందడిగా అలయ్ బలయ్ కార్యక్రమం**

**పాల్గొన్న పలువురు ప్రముఖులు**

ఈ వేడుకలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు, ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న మేజర్ జనరల్ అజయ్ మిశ్రా, తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీపీఐ నేత నారాయణసినీనటులు నాగార్జున, బ్రహ్మానందం పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆహార అలవాట్లు చాటిచెప్పేలా అలయ్ బలయ్ కార్యక్రమం సాగింది. ఈ - మిగతా 2 లో

## ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ. 15 వేల

# పథకానికి కేబినెట్ ఆమోదం

- ముగిసిన ఏపీ కేబినెట్ సమావేశం
- అమరావతి అభివృద్ధి పనుల వేగవంతానికి ఎస్‌పీవీ ఏర్పాటు
- రాజధానిలో మిగిలిన భూముల సేకరణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్
- టెక్ హబ్‌ల ఏర్పాటుకు 'లిఫ్ట్' పాలసీకి అనుబంధ ప్రతిపాదనల ఆమోదం
- ఈ నెల 16న ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లపై మంత్రులకు దిశానిర్దేశం
- రాష్ట్రంలో కారవాన్ టూరిజం పథకానికి మంత్రివర్గం ఆమోదం
- "అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మించాలంటే ఎస్‌పీవీ ఏర్పాటు ఎంతో అవసరం. ఇది పనుల్లో వేగాన్ని, పారదర్శకతను పెంచుతుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు
- జలవనరుల శాఖ పరిధిలోని పలు పనులకు, అమృత్ 2.0 పథకం కింద 20 మున్సిపాలిటీలలో చేపట్టే అభివృద్ధి పనులకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది



ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశం ముగిసింది. ఈ మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేశారు. రాష్ట్రంలోని వివిధ వర్గాల సంక్షేమంతో పాటు రాజధాని అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు సుమారు 20 అజెండా అంశాలపై కేబినెట్ చర్చించి ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలు రాష్ట్ర ప్రగతికి మరింత ఊతమిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.

**ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఆర్థిక అండ**

రాష్ట్రంలోని ఆటో, ట్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లకు అండగా నిలుస్తూ రూ. 15,000 ఆర్థిక సాయం అందించే పథకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గతంలో ఎదుర్కొన్న ఆర్థిక ఇబ్బందుల నుంచి డ్రైవర్లను ఆదుకునే లక్ష్యంతో ఈ పథకాన్ని తిరిగి ప్రారంభిస్తున్నారు. ఈ పథకాన్ని శనివారం విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ముఖ్యమంత్రి చంద్రబాబు - మిగతా 2 లో

## ఉత్తరాంధ్ర పరిస్థితులపై సీఎం చంద్రబాబు ఆరా

- వారికి రూ.4 లక్షల పరిహారం
- ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు, వరద పరిస్థితులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్
- ప్రస్తుతం జిల్లాల్లో పరిస్థితులపై ఆరా



ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు, వరద పరిస్థితులపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ తదితర జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. - మిగతా 2 లో

# తిరుపతిలో హై అలర్ట్



- రైల్వే స్టేషన్, బస్టాండులో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు
- తిరుపతి నగరానికి బాంబు బెదిరింపుతో కలకలం
- ఈమెయిల్ ద్వారా నగరంలో బాంబులు పెట్టినట్టు హెచ్చరిక
- వెంటనే అప్రమత్తమైన జిల్లా పోలీసు యంత్రాంగం
- తిరుమల, శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాల్లో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు
- ప్రజలు భయపడొద్దని, వదంతులు నమ్మొద్దని ఎస్పీ భరోసా
- ఈమెయిల్ బెదిరింపుపై కేసు నమోదు చేసి దర్యాప్తు

## యుద్ధాన్ని ఎలా ముగించాలో భారత్‌ను చూసి ప్రపంచం నేర్చుకోవాలి

- ఐఏఎఫ్ చీఫ్ ఏపీ సింగ్
- పాకిస్థానే కాల్పుల విరమణ కోరింది.. ట్రంప్ గొప్పలు చెప్పొద్దు
- ఆపరేషన్ సిందూర్‌లో పాక్ యుద్ధ విమానాలు కూల్చివేశామన్న ఏపీ సింగ్
- కాల్పుల విరమణ కోసం పాకిస్థానే తమను అభ్యర్థించిందని స్పష్టీకరణ
- డొనాల్డ్ ట్రంప్ వాదనలను తోసిపుచ్చిన ఎయిర్ చీఫ్
- పీఓకేలో 9 ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశామని వెల్లడి
- భారత్ విమానాలు కూలాయన్నది పాక్ ఆర్మీ దుష్ప్రచారమన్న ఏపీ సింగ్




ఆపరేషన్ సిందూర్ అనంతరం కాల్పుల విరమణ కోసం పాకిస్థానే భారత్‌ను అభ్యర్థించిందని, ఇందులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రమేయం ఏమాత్రం లేదని భారత వాయుసేన చీఫ్, ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ శుక్రవారం స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్‌లో పాకిస్థాన్‌కు చెందిన అమెరికా తయారీ - మిగతా 2 లో

## కరూర్ తొక్కిసలాట ఘటన

# సిట్ విచారణకు మద్రాస్ హైకోర్టు ఆదేశం

- కరూర్ తొక్కిసలాటలో 41 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయినప్పటికీ, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం విజయ్ పట్ల ఉదాసీనత ప్రదర్శిస్తోందని న్యాయస్థానం మండిపడింది
- రోడ్లు, జాతీయ రహదారులపై బహిరంగ సమావేశాలు సహా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండా ఉత్తర్వులు ఇచ్చింది



కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్ విచారణకు మద్రాస్ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఐజీ అస్రాగార్గ్ నేతృత్వంలో సిట్ దర్యాప్తునకు ఆదేశించింది. ఈ తొక్కిసలాట ఘటనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ పేరును ఎందుకు చేర్చలేదంటూ దాఖలైన రిట్ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. తొక్కిసలాట జరిగిన తర్వాత టీవీకే నేతలందరూ ఘటనా స్థలం దగ్గర నుంచి వెళ్లిపోవడాన్ని - మిగతా 2 లో

## అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్న కవిత

దత్తాత్రేయ అంటే తెలంగాణ వ్యక్తిత్వం కలిగిన గొప్ప వ్యక్తిగా తెలుసన్న కవిత

20 ఏళ్లుగా కుల, మతాలకు అతీతంగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్నారన్న కవిత

దత్తన్న వద్దకు ఏదైనా పని కోసం వెళితే కచ్చితంగా పరిష్కారమయ్యేదని వ్యాఖ్య



# ఇప్పటికే వీడని సందేహాలు




బిహార్‌లో వివాదరహితంగా, పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపొంది ంచాలన్న సదుద్దేశం ఎన్నికల సంఘానికి (ఈసీ)కి ఉందా? మంగళవారం విడుదల చేసిన బిహార్ ఓటర్ల తుది జాబితా గమనిస్తే ఈ విషయంలో ఎవరికైనా సంశయం కలుగుతుంది. రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 7.42 కోట్లని ఆ జాబితా ప్రకటిస్తోంది. వివాదాస్పదమైన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరిట జూన్ 24న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభించే నాటికి బిహార్ ఓటర్ల సంఖ్య 7.89 కోట్లు.అంతకు ఆర్నెల్ల ముందు ప్రకటించిన ఆ జాబితాను కాదని మళ్లీ ఆదరా బాదరాగా ఈ సవరణ దేనికని విపక్షాలు ప్రశ్నించాయి. 2003 జనవరి 1ని ప్రాతిపదికగా తీసుకుని, అటుపై జాబితాలోకి ఎక్కిన వారిని సంశయ ఓటర్లుగా పరిగణించి వారి నుంచి వివిధ రకాల పత్రాలు కోరటం కొత్తగా అమల్లోకి తెచ్చిన ప్రక్రియ సారాంశం. దాని ప్రకారం 1987 జూలై 1 లేదా అంతకు ముందు జన్మించినవారు జనన ధ్రువీకరణ పత్రం లేదా పుట్టిన ఊరు ధ్రువీకరణ పత్రం... లేదా రెండూ సమర్పించాలి.జూలై 1, 1987 – డిసెంబర్ 2, 2004 మధ్య జన్మించిన వారు ఈ పత్రాలతో పాటు తల్లితండ్రుల్లో ఎవరో ఒకరి జనన లేదా ప్రాంత ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలి. ఆ తర్వాత జన్మించిన వారు తమ ధ్రువీకరణ పత్రాలతో పాటు తల్లితండ్రులిద్దరివీ కూడా సమర్పించాలి. లేనట్టయితే జాబితాలో చోటుండబోదని ఈసీ ప్రకటించింది. సుప్రీంకోర్టు జోక్యంతో చివరకు ఆధార్‌ను చేర్చారు.ఆగస్టు 1న ప్రకటించిన తొలి ముసాయిదా జాబితా ఓటర్ల సంఖ్యను 7.24 కోట్లుగా ప్రకటించినప్పుడు విపక్షాలు తీవ్రంగా విమర్శించాయి. సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఆధార్‌ను కూడా పరిగణనలోకి తీసుకోవాలన్న ధర్మాసనం సూచన అమలు చేసి తాజాగా ప్రకటించిన ముసాయిదాలో కూడా సంశయాలు తప్పలేదు. 2020 జూలైలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ – జనాభా జాతీయ కమిషన్ సంయుక్తంగా విడుదల చేసిన జనాభా అంచనా నివేదిక ప్రకారం బిహార్‌లో 18 ఏళ్లు, అంతకుపైబడి వయసున్న జనాభా 8.18 కోట్లు. తాజా ఓటర్ల జాబితా గమనిస్తే ఇందులో 76 లక్షలమంది ఓటర్లుగా నమోదు చేసుకోలేదనుకోవాలి. అయిదేళ్లనాటి కేంద్ర నివేదిక కేవలం అంచనాయే అనుకున్నా తాజాగా ప్రకటించిన ఓటర్ల జాబితాలోని సంఖ్య దానికి దరిదాపు ల్లోనైనా ఉండొద్దా? ఈసీ తీరుపై సంశయాలు వ్యక్తం కావటానికి మరో కారణముంది. సెప్టెంబర్ 1న గడువు ముగిసే సమయానికి ఓటర్ల జాబితాలో చేర్చమంటూ తమకు 16.93 లక్షల దరఖాస్తులు అందాయని సంస్థ స్వయంగా ప్రకటించింది. ఇకపై దరఖాస్తులు స్వీకరించేది లేదని కూడా చెప్పింది. మరి 21.53 లక్షలమంది కొత్త ఓటర్లు చేరారని ఇప్పుడెలా ప్రకటించారు? సెప్టెంబర్ 1 తర్వాత కూడా దరఖాస్తులు తీసుకున్నారనుకోవాలా? రెండింటి మధ్యా వ్యత్యాసం ఏకంగా 4.60 లక్షలుంది. మరి సంశయాలు రావా? దీనిపై వివరణనివ్వొద్దా? ఆ సంగతలా ఉంచి తొలగించిన 47 లక్షలమందిలో ఏయే కారణాలతో ఎంతమందిని తొలగించారన్న డేటా లేదు. ఈసీ అనుమానించినట్టు వాస్తవంగా 'విదేశీయులు'గా ముద్రపడిన వారెందరు? 'అనర్హులైన ఓటర్లు'గా పరిగణించి 3.66 లక్షలమందిని తొలగించామన్నారు. వీరంతా 'విదేశీయులు' అనుకోవాలా? ఏ పత్రమూ దాఖలు చేయలేని వారి మాటేమిటి? ఇక మృతులు, శాశ్వతంగా వలసపోయినవారు,రెండుచోట్ల నమోదైనవారు ఎందరన్న వర్గీకరణ కూడా లేదు. జిల్లాలవారీ డేటా సైతం ఇవ్వలేదు. పట్నా జిల్లాలో ఓటర్ల సంఖ్య 1.63 లక్షలు పెరిగిందని అక్కడి జిల్లా పాలనాయంత్రాంగం చెప్పింది. ఇతర జిల్లాల్లో తగ్గిందని చెప్పటం తప్ప వాటి వివరాలు లేవు.ఇది ఇక్కడితో ఆగిపోదు. తొలగించిన పేర్లు, కొత్తగా చేర్చిన పేర్లు విపక్షాలు జల్లెడపట్టి ఈసీ ప్రకటించిన తుది జాబితా దుమ్ము దులుపుతాయి. దేశమంతటా 'సర్' అమలు చేస్తామని సంబరంగా ప్రకటించటం కాదు... బిహార్‌లో తలెత్తుతున్న సందే హాలకు ఈసీ సమాధానం చెప్పాలి. పారదర్శకంగా ఉండాలి. ఆంధ్రప్రదేశ్‌తో సహా పలు రాష్ట్రాల్లో ఈవీఎంలపై వచ్చిన సంశయాలను ఇంతవరకూ ఈసీ నివృత్తి చేయలేదు. ఎన్నికల వ్యవస్థ విశ్వసనీయతను పెంచడానికి ఏం చేయబోతున్నారో చెప్పిందీ లేదు. ఈ దశలో ఈసీ చిత్తశుద్ధిని పార్టీలైనా, ప్రజానీకమైనా నమ్మగలరా?

# తిరుపతిని పేల్చేస్తామంటూ ఈమెయిల్

**మొదటిపేజీ తరువాయి –** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరానికి బాంబు బెదిరింపు రావడం తీవ్ర కలకలం సృష్టించింది. నగరాన్ని బాంబులతో పేల్చివేస్తామంటూ గుర్తు తెలియని వ్యక్తులు ఈమెయిల్ ద్వారా హెచ్చరికలు జారీ చేశారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు స్పందిస్తూ, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావొద్దని భరోసా ఇచ్చారు.ఈమెయిల్ బెదిరింపు విషయం తెలియగానే జిల్లా పోలీసు యంత్రాంగం వెంటనే అప్రమత్తమైంది. జిల్లా వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేసినట్టు ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. కేవలం తిరుపతిలోనే కాకుండా, తిరుమల మరియు శ్రీకాళహస్తి వంటి ఇతర ప్రధాన పుణ్యక్షేత్రాల్లోనూ బాంబ్ స్క్వాడ్ బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టాయి.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "పలు రాష్ట్రాల్లో ఇలాంటి బెదిరింపులు వస్తున్నాయి. అదే తరహాలో తిరుపతి జిల్లాకు కూడా బెదిరింపు వచ్చింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం. ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు లోనుకావద్దు. అనవసరమైన అపోహలను, ఊహాగానాలను నమ్మవద్దు," అని స్పష్టం చేశారు. పోలీసులు అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారని, పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని ఆయన వివరించారు.నేడు చెన్నైలోని సీఎం స్టాలిన్, నటి త్రిష నివాసాలకు కూడా బాంబు బెదిరింపులు రావడం తెలిసిందే.

# రాజ్‌నాథ్ సింగ్‌కు తెలంగాణ ప్రభుత్వం కీలక విజ్ఞప్తి

**మొదటిపేజీ తరువాయి –** వినతిపత్రాన్ని రాజ్‌నాథ్ సింగ్‌కు అందజేశారు. అదేవిధంగా, కంటోన్మెంట్ నుంచి తెలంగాణ ప్రభుత్వానికి రావాల్సిన సుమారు రూ. 1000 కోట్ల యూజర్ ఛార్జీలు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ బకాయిలను సకాలంలో విడుదల చేయడం ద్వారా రక్షణ శాఖ పరిధిలో అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రోత్సాహకంగా ఉంటుందని ఆయన అన్నారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు సాధ్యమైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నికలు జరగకపోవడంతో ప్రజాస్వామ్య పాలన మరియు స్థానిక ప్రాతినిథ్యం దృష్ట్యా ఈ ఎన్నికలను త్వరగా నిర్వహించాలని రాజ్‌నాథ్ సింగ్‌కు అందజేసిన వినతి పత్రంలో పొన్నం ప్రభాకర్ కోరారు. వినతి పత్రాన్ని పరిశీలించి కేంద్ర మంత్రి తగు నిర్ణయం తీసుకుంటారని పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు.గత నెలలో ఢిల్లీలో రక్షణ మంత్రితో జరిగిన సమావేశంలో ప్రతిష్ఠాత్మక గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం హైదరాబాద్‌లోని 98.20 ఎకరాల రక్షణ భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.గత నెలలో ఢిల్లీలో రక్షణ మంత్రితో జరిగిన సమావేశంలో, ప్రతిష్ఠాత్మక గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కోసం హైదరాబాద్‌లోని 98.20 ఎకరాల రక్షణ భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీ, ఈసా నదుల సంగమం వద్ద గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీని స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రణాళికలను ముఖ్యమంత్రి ఆ సమయంలో కేంద్ర మంత్రికి వివరించారు.

# తెలంగాణలో భారీగా పెరిగిన మద్యం విక్రయాలు




**మొదటిపేజీ తరువాయి –** తెలంగాణ రాష్ట్రంలో గత నెలలో మద్యం విక్రయాలు గణనీయంగా పెరిగాయి. ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో రూ. 3,046 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. దసరా పండుగకు మూడు నాలుగు రోజుల ముందు నుంచే విక్రయాలు అధికంగా నమోదయ్యాయి.సెప్టెంబర్ 29న రూ. 278 కోట్లు, 30న రూ. 333 కోట్లు, అక్టోబర్ 1న రూ. 86.23 కోట్ల మేర మద్యం విక్రయాలు జరిగాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఈ మూడు రోజుల్లోనే 60 నుంచి 80 శాతం అధికంగా అమ్మకాలు జరిగాయని అధికారులు పేర్కొన్నారు.ఈ ఏడాది ఇప్పటి వరకు తెలంగాణ వ్యాప్తంగా 29.92 లక్షల కేసుల లిక్కర్, 36.46 లక్షల కేసుల బీర్లు అమ్ముడయ్యాయి. గత ఏడాదితో పోల్చితే మద్యం విక్రయాలు 7 శాతానికి పైగా పెరిగాయని ఎక్సైజ్ శాఖ వెల్లడించింది.

# ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ. 15 వేల పథకానికి కేబినెట్ ఆమోదం

**మొదటిపేజీ తరువాయి –** లాంఛనంగా ప్రారంభించనున్నారు. "ప్రతి వర్గాన్ని ఆదుకోవడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ సాయం వారి జీవనోపాధికి భరోసా ఇస్తుంది" అని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ నిర్ణయంతో లక్షలాది మంది డ్రైవర్లు లబ్ధి పొందనున్నారు.



**అమరావతి నిర్మాణానికి కీలక అడుగులు**

రాజధాని అమరావతి అభివృద్ధి పనులను పరుగులు పెట్టించేందుకు కేబినెట్ రెండు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంది. మొదటిది, అమరావతిలో మౌలిక సదుపాయాలు, రోడ్లు, భవనాల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయడానికి ఒక ప్రత్యేక ప్రయోజన సంస్థ (ఎస్‌పీవీ) ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈ ఎస్‌పీవీ ద్వారా నిధుల సమీకరణ, పనుల పర్యవేక్షణ సులభతరం అవుతుందని అధికారులు భావిస్తున్నారు. "అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మించాలంటే ఎస్‌పీవీ ఏర్పాటు ఎంతో అవసరం. ఇది పనుల్లో వేగాన్ని, పారదర్శకతను పెంచుతుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దీంతో పాటు, ల్యాండ్ పూలింగ్ పరిధిలోకి రాని మిగిలిన భూములను భూసేకరణ చట్టం ప్రకారం సేకరించేందుకు కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

**టెక్నాలజీ, పర్యాటక రంగాలకు ప్రోత్సాహం**

రాష్ట్రంలో టెక్నాలజీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఉద్దేశించిన 'ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్నికల్ హబ్స్ (లిఫ్ట్)' పాలసీ 2024–29కి సంబంధించిన అనుబంధ ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించింది. ఇది ఐటీ, బయోటెక్ వంటి రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని ప్రభుత్వం పేర్కొంది. మరోవైపు, రాష్ట్రంలో పర్యాటకాన్ని కొత్త పుంతలు తొక్కించేందుకు 'కారవాన్ టూరిజం' పథకానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

**ప్రధాని పర్యటన, ఇతర నిర్ణయాలు**

ఈ నెల 16న ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటనకు రానున్న నేపథ్యంలో, ఏర్పాట్లపై కూడా కేబినెట్ భేటీలో చర్చించారు. కర్నూలులో జరగనున్న ఎన్‌డీఏ ర్యాలీ, జీఎస్టీ తగ్గింపుపై రాష్ట్రవ్యాప్తంగా 60 వేలకు పైగా అవగాహన సభలు నిర్వహించాలని మంత్రులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. వీటితో పాటు జలవనరుల శాఖ పరిధిలోని పలు పనులకు, అమృత్ 2.0 పథకం కింద 20 మున్సిపాలిటీలలో చేపట్టే అభివృద్ధి పనులకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలన్నీ 'సూపర్ సిక్స్' హామీల అమలులో భాగమేనని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# ఉత్తరాంధ్ర పరిస్థితులపై సీఎం చంద్రబాబు ఆరా

**మొదటిపేజీ తరువాయి –**

ప్రస్తుతం జిల్లాల్లో ఉన్న పరిస్థితులను సీఎం అడిగి తెలుసుకున్నారు. గొట్టా బ్యారేజికి 1.89 లక్షల క్యూసెక్కులు, తోటపల్లికి 44 వేల క్యూసెక్కుల వరద వస్తోందని శ్రీకాకుళం కలెక్టర్ వివరించారు. ఒడిశాలోని ప్రాంతాల్లో పడిన భారీ వర్షాల కారణంగా వంశధారకు 1.05 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోందని తెలిపారు. భారీ వర్షాలు, ప్రమాదాల కారణంగా నలుగురు మృతి చెందినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. విశాఖలోని కంచరపాలెంలో ఒకరు, శ్రీకాకుళం జిల్లా మందసలో ఇద్దరు, పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో ఒకరు మృతి చెందినట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు 4 లక్షల రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని అధికారులను సీఎం ఆదేశించారు.ప్రస్తుతం ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షం లేదని, ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలతో నదుల్లో వరద ఉందని సీఎంకు వివరించారు. భారీ వర్షాల కారణంగా కొన్ని చోట్ల చెట్లు కూలాయని, ఇప్పటికే 90 శాతం కూలిన చెట్లను తొలగించామని చెప్పారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో దాదాపు 90 శాతం మేర విద్యుత్ సరఫరాను పునరుద్ధరించామని ఈపీడీసీఎల్ అధికారులు వెల్లడించారు. ఈ రోజు సాయంత్రంలోగా అన్ని ప్రాంతాల్లోనూ విద్యుత్ పునరుద్ధరించాలని సీఎం అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా పునరుద్దరణలో ఎక్కడా జాప్యం లేకుండా చూడాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు.విద్యుత్ శాఖకు రూ.9 లక్షల ఆస్తి నష్టం: శ్రీకాకుళం జిల్లాలోని ఆమదాలవలస మండలం మున్సిపాలిటీ పరిధిలో భారీ వర్షాల కారణంగా విద్యుత్ శాఖకు రూ.9 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని విద్యుత్ శాఖ ఏఈలు శ్రీనివాస్, రవికుమార్ తెలిపారు. భారీ వర్షం ఈదురు గాలులకు పలు ప్రాంతాల్లో 11 పెద్ద విద్యుత్ స్తంభాలు, 7 చిన్న విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో ఎక్కడికక్కడ విద్యుత్ వైర్లు తెగిపడిపోయాయని తెలిపారు. 2 రోజుల నుంచి రాత్రి, పగలు పని చేస్తూ విద్యుత్ అందిస్తున్నామని అన్నారు.ముంపునకు గురైన పంట పొలాలు: అదే విధంగా ఆమదాలవలస నియోజకవర్గంలో ఆమదాలవలస, సరుబుజ్జిలి మండలాల్లో వంశధార నదీ ఉధృతంగా ప్రవహించడంతో 2 మండలాల్లో పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. నది ఉధృతిని ఆముదాలవలస ఎస్సై బాలరాజు సిబ్బందితో కలిసి పరిశీలన చేపట్టారు. వరద ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉందని, గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే ఆమదాసలవలస నిర్వాసిత ప్రాంతానికి తరలిస్తామని గ్రామస్థులకు తెలిపారు. సరుబుజ్జిలి మండలంలో పెద్ద మాలపేట, అగ్రహారం, ఎరగాం, పాతపాడు, చిన్న కాకితాపల్లి, పెద్ద సబలాపురం వద్ద వరి, మొక్కజొన్న, ఉద్యాన పంటలు ముంపునకు గురయ్యాయి.

# యుద్ధాన్ని ఎలా ముగించాలో భారత్‌ను చూసి ప్రపంచం నేర్చుకోవాలి

**మొదటిపేజీ తరువాయి –** ఎఫ్–16, చైనా తయారీ జె–17 యుద్ధ విమానాలను కూల్చివేసినట్లు ఆయన సంచలన విషయాలు వెల్లడించారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగానే 'ఆపరేషన్ సిందూర్' చేపట్టామని ఏపీ సింగ్ తెలిపారు. ఈ చర్యలో భాగంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని విజయవంతంగా ధ్వంసం చేశామని అన్నారు. భారత సైనిక శక్తిని, కచ్చితత్వాన్ని ప్రపంచం మొత్తం చూసిందని ఆయన వ్యాఖ్యాని ంచారు.ఈ ఆపరేషన్‌లో భారత విమానాలు ధ్వంసమయ్యాయంటూ వస్తున్న వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు. అది కేవలం పాకిస్థాన్ పౌరులను తప్పుదోవ పట్టించేందుకు పాక్ సైన్యం చేస్తున్న దుష్ప్రచారం అని కొట్టిపారేశారు. "మేం 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించాం. ఆ తర్వాత వారే (పాకిస్థాన్) కాల్పుల విరమణ కోసం అడిగారు" అని ఏపీ సింగ్ వివరించారు. దాదాపు 100 గంటల పాటు సాగిన ఈ ఘర్షణలో పాక్ క్షిపణులు, డ్రోన్లను మన గగనతల రక్షణ వ్యవస్థలు సమర్థంగా తిప్పికొట్టాయని ప్రశంసించారు.భారత్–పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఘనత తనదేనని, వాణిజ్యపరమైన ఒత్తిళ్లతో తానే దీనిని సాధించానని ట్రంప్ పదేపదే చెబుతున్న నేపథ్యంలో వాయుసేన చీఫ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇదే సమయంలో, భవిష్యత్ యుద్ధాల స్వరూపంపై కూడా ఆయన హెచ్చరించారు. "తదుపరి యుద్ధం గతంలో జరిగిన వాటికి భిన్నంగా ఉంటుంది. మనం ఇప్పటి నుంచే భవిష్యత్తు కోసం సిద్ధంగా ఉండాలి" అని అన్నారు. గత నెలలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా సైబర్ వార్‌ఫేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్లు భవిష్యత్ యుద్ధాలను నిర్దేశిస్తాయని చెప్పిన విషయం తెలిసిందే.



# సందడిగా అలయ్ బలయ్ కార్యక్రమం

**మొదటిపేజీ తరువాయి –** సందర్భంగా ప్రముఖులను దత్తాత్రేయ సత్కరించారు.

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సందేశం :** ఈ వేడుకకు హాజరుకావాలని రాష్ట్రపతి ద్రౌపదీముర్మును దత్తాత్రేయ ఆహ్వానించారు. ఇతర షెడ్యూల్ కారణాలతో రాష్ట్రపతి ఈ వేడుకకు హాజరు కాలేక పోయినా సందేశం పంపారు. సోదరభావాన్ని పెంపొందించే వేడుక అలయ్ బలయ్ అని ద్రౌపదీ ముర్ము అన్నారు. హైదరాబాద్‌లో ఇవాళ పండుగ ఎంతో ఉత్సాహంగా నిర్వహించను న్నారని తెలిసి సంతోషించానని పేర్కొన్నారు. తెలంగాణ ఆచారాలను పునరుజ్జీవింపజేయడానికి అలయ్ బలయ్ పండుగను ప్రారంభించిన బండారు దత్తాత్రేయకు, తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలుపుతూ రాష్ట్రపతి సందేశం పంపారు."ఇది సోదరభావాన్ని పెంపొందించే వార్షిక సాంస్కృతిక ఉత్సవం. అన్ని వర్గాల ప్రజలను ఒక్కచోట చేర్చి తెలంగాణకు చెందిన గొప్ప సంస్కృతిని ప్రదర్శిస్తుంది. ప్రజల్లో ఐక్యత, సమాజ విలువలను వ్యాప్తి చేసేందుకు ఓ సామాజిక సమావేశంగా ఇది ఉపయోగపడుతోంది. అలయ్ బలయ్ వేడుకలు ఘనంగా జరగాలని కోరుకుంటున్నాను "అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన సందేశంలో పేర్కొన్నారు.కార్యక్రమానికి హాజరైన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, వేషభాషలు వేరయినా అందరం భారతీయులమనే భావనతో కలిసి ముందుకెళు త్నామని అన్నారు. అందరం కలిసి ఉండాలనేది అలయ్ బలయ్ ఉద్దేశమని తెలిపారు. 20 ఏళ్లుగా బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని కొనియాడారు."చిన్నచిన్న విభేదాలు వచ్చినా భారతీయులం అంతా ఒక్కటే అనే భావనతో అందరూ కలిసి ముందుకు వెళ్తుంటారు. ఈ కార్యక్రమంతో ఐక్యతా సందేశాన్ని అందించడం మహదానందంగా ఉంది. కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు అభినందనలు". **ఇలాంటి కార్యక్రమాలు ఐక్యతకు ఉపయోగపడతాయి :** ఇలాంటి కార్యక్రమాలతో మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రజలకు తెలుస్తాయని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అందరినీ ఒక్కచోట చేర్చి ఐక్యత తెచ్చేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సంప్రదాయాలకు అనుగుణంగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు ఆయన అభినందనలు తెలిపారు.దత్తాత్రేయ అజాత శత్రువు : పండుగల సీజన్‌లో ప్రధాని మోదీ మరో పండుగ ఇచ్చారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. జీఎస్టీ తగ్గించి ప్రజలకు అతి పెద్ద పండుగ ఇచ్చారన్నారు. జీఎస్టీ తగ్గించి నిజమైన అలయ్ బలయ్ మోదీ కల్పించారని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, దత్తాత్రేయ అజాత శత్రువని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనను ప్రేమిస్తారని కొనియాడారు. అందుకే పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చారని ఆయన చెప్పారు.20 ఏళ్లుగా నిర్వహించడం గొప్ప విషయం : ఇలాంటి సత్కారం తనకు మొదటిసారి అని చాలా కొత్తగా ఉందని ప్రముఖ సినీనటుడు నాగార్జున చెప్పారు. దత్తాత్రేయకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు."2005 నుంచి ఇప్పటివరకు 20 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమం చేపట్టడం బాగుంది. ఇలాంటి కార్యక్రమాలు మాకెంతో కాన్ఫిడెన్స్ ఇస్తుంది. దత్తాత్రేయతో నాకు ఎప్పటినుంచో పరిచయం ఉంది, ఈ కార్యక్రమానికి రావడం ఎంతో ఆనందంగా ఉంది." **పరస్పరం గౌరవించుకోవడం అవసరం :** అలయ్ బలయ్ అంటే హృదయపూర్వకంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ప్రేమను పంచుకోవడమని ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం చెప్పారు. శాంతి, ప్రేమ కరవైపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పరస్పరం గౌరవించుకోవడం అవసరమని అన్నారు.అలయ్ బలయ్‌లో అదిరిపోయే వంటకాలు : కార్యక్రమానికి హాజరైన అతిథులకు భోజనంలో తెలంగాణ స్పెషల్స్ వడ్డించారు. జొన్న రొట్టెలు, మక్కగారెలు, మాంసం కూర, తలకాయ, బోటి, కోడిపులుసు, చికెన్ ఫ్రై, పొట్టురొయ్యలు, బగారా, మటన్ బిర్యానీ, చికెన్ బిర్యానీ, చేపల పులుసు, సర్వపిండి, డబల్ రోటీ, ముంత శనగలు, గుడాలు, బొబ్బర్లు, మురుమురాలు, అటుకులు, చుడువా, గరంగరం మసాలాలు, సకినాలు, గారెలు వంటి అనేక తెలంగాణ వంటకాలు అతిథులకు ఆత్మీయతతో వడ్డించారు.

# కరూర్ తొక్కిసలాట ఘటన సిట్ విచారణకు మద్రాస్ హైకోర్టు ఆదేశం

**మొదటిపేజీ తరువాయి –** మద్రాస్ హైకోర్టు తప్పుపట్టింది. ప్రమాదాన్ని పట్టించుకోకుండా పార్టీ నేతలందరూ అక్కడి నుంచి వెళ్లిపోవడం, వాళ్ల ఆలోచనా ధోరణిని తెలియజేస్తోందని కఠినంగా వ్యాఖ్యానించింది.

**విజయ్ పట్ల అంత ఉదాసీనత ఎందుకు?**

కరూర్ తొక్కిసలాటలో 41 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయినప్పటికీ, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం విజయ్ పట్ల ఉదాసీనత ప్రదర్శిస్తోందని న్యాయస్థానం మండిపడింది. 'కరూర్‌లో ఏం జరిగిందో ప్రపంచమంతా చూసింది. ఎక్కువ సంఖ్యలో వచ్చే ప్రజల కోసం తగిన ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత లేదా?' అని హైకోర్టు కార్యక్రమ నిర్వాహకులను, పోలీసులను ప్రశ్నించింది. ఇంత దారుణం జరిగిన తర్వాత కూడా మేం కళ్లు మూసుకుని ఉండ లేమని ఘాటు వ్యాఖ్యలు చేసింది. మరోవైపు టీవీకే నాయకులు బుస్సీ ఆనంద్, సీటీఆర్ నిర్మల్ కుమార్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై ఆదేశాలను రిజర్వ్ చేసినట్లు మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సెంథిల్ కుమార్ తెలిపారు.

**బహిరంగ సభలపై మధ్యంతర ఉత్తర్వులు**

తొక్కిసలాట ఘటనపై దాఖలైన పలు పిటిషన్లను విచారించిన మద్రాసు హైకోర్టు తమిళనాడులో బహిరంగ సభలపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రోడ్లు, జాతీయ రహదారులపై బహిరంగ సమావేశాలు సహా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండా ఉత్తర్వులు ఇచ్చింది. ప్రామాణిక నిర్వహణ విధాన నిబంధనలు (ఎస్‌ఓపీ) రూపొందించే వరకు నిషేధం అమల్లో ఉంటుందని స్పష్టం చేసింది. కేటాయించిన ప్రదేశాలు మినహా జాతీయ రహదారులపై భేటీలకు అనుమతించబోమని తేల్చిచెప్పింది.

**సీబీఐ దర్యాప్తునకు నో**

మరోవైపు తొక్కిసలాట ఘటనపై సీబీఐ దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్లను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తు ఇంకా ప్రారంభ దశలోనే ఉందని గుర్తుచేసింది. ఇప్పుడే సీబీఐ దర్యాప్తు కోరడం సరికాదని పేర్కొంది. కోర్టులను రాజకీయ వేదికలుగా మార్చవద్దని హితవు పలికింది. విచారణ సందర్భంగా రాజకీయ పార్టీలకు మద్రాస్ హైకోర్టు కీలక సూచనలు చేసింది. భవిష్యత్తులో నిర్వహించే బహిరంగ సభలు, సమావేశాల్లో తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలు, అంబులెన్స్ సేవలు, నిష్క్రమణ మార్గాలు వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని ఆదేశించింది. ప్రజల ప్రాణాల రక్షణకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని మద్రాస్ హైకోర్టు వెల్లడించింది. తొక్కిసలాటపై ఇటీవల విజయ్ ఓ వీడియో విడుదల చేసిన విషయం తెలిసిందే. అందులో తనను ఏదైనా చేయండి కానీ, ప్రజల జోలికి వెళ్లొద్దంటూ సీఎం స్టాలిన్‌ను లక్ష్యంగా చేసుకుని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై అధికార డీఎంకే పార్టీ చాలా తీవ్రంగా స్పందించింది. సినిమాల్లోగానే నిజ జీవితంలో కూడా విజయ్ నటన పూర్తిగా విఫలమైందని తమ పార్టీకి చెందిన వార్తా పత్రిక సంపాదకీయంలో విమర్శలు గుప్పించింది. బాధిత కుటుం బాలకు తమ డీఎంకే ప్రభుత్వం ఇప్పటికే పరిహారం చెల్లించిందని, కానీ నటుడు విజయ్ ఒక్క రూపాయి కూడా ఇప్పటి వరకు ఇవ్వక పోవడాన్ని తప్పుపట్టింది. తనను అరెస్టు చేయాలంటూ సవాలు విసు రుతూ, 41 మంది అమాయక ప్రజలు మరణించిన అంశాన్ని దారి మళ్లించేందుకు విజయ్ ప్రయత్నిస్తున్నారని డీఎంకే ఆరోపిం చింది. తొలుత డిసెంబరు 13న షెడ్యూల్ చేసిన పర్యటనను ముందుకు జరపడంపై కూడా పలు అనుమానాలు వ్యక్తంచేసింది.

# అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్న కవిత



**మొదటిపేజీ తరువాయి –** బండారు దత్తాత్రేయ అంటే బీజేపీ నాయకుడిగానో, గవర్నర్‌గానో కాకుండా పదిమందిని కలుపుకుని పోయే తెలంగాణ వ్యక్తిత్వం కలిగిన గొప్ప వ్యక్తి అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన 'అలయ్–బలయ్' కార్యక్రమంలో కవిత మాట్లాడుతూ, 20 ఏళ్లుగా దత్తాత్రేయ రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ప్రశంసించారు.దత్తాత్రేయ వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని ఆయన కుమార్తె విజయలక్ష్మి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. తాను రాజకీ యాల్లో ఎదుగుతున్న క్రమంలో దత్తాత్రేయ గురించి చాలామంది తనకు చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. ఏదైనా పని కోసం దత్తన్న వద్దకు వెళితే వారి సమస్య కచ్చితంగా పరిష్కారమయ్యేదని అన్నారు.పండుగ అంటేనే పదిమంది కలవడమని, పండుగ అంటే పదిమందితో ఆనందాన్ని పంచుకో వడమని కవిత అన్నారు. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించే ఇలాంటి వేదికను ఇరవై సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారని కవిత అన్నారు. విజయ లక్ష్మి కూడా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు.

# మాజీ ఎమ్మెల్యే ఆనంద్ కు దసర శుభాకాంక్షలు తెలిపిన షఫీ



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** బీఆర్ ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, వికారాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కు బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు షఫీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ నివాసానికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే ఆనంద్ దంపతులకు షఫీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. దసరా పండుగ అంటేనే చెడు పై మంచి సాధించడం. మాజీ ఎమ్మెల్యే ఆనంద్ కు కూడా మంచి రోజులు రావాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పై నిత్యం పోరాటం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్ కు శుభాలు కలగాలని వారు కోరుకున్నారు.

# అంగరంగ వైభవంగా కంటోన్మెంట్ న్యూ బోయినపల్లిలో దసరా వేడుకలు





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కంటోన్మెంట్ న్యూ బోయినపల్లిలో దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. బోయినపల్లి ప్లే గ్రౌండ్‌లో బోయినపల్లి యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జమ్మి పూజలు, రావణ దహనం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అర్చకులు జమ్మివృక్షం వద్ద భక్తులందరితో మంత్రోచ్చారణలు జరిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకుర మల్లారెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ పాల్గొన్నారు. అలాగే యూత్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు సామల రాఘవ రెడ్డి, మోహన్, సదానంద్ రెడ్డి, జంపన రవి, జంగారెడ్డి (44 రాజు), బానుక మల్లికార్జున్, కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ప్రభుకుమార్ గౌడ్, సాయిబాబా యాదవ్, యాదగిరి, దుర్గయ్య, కరణ్ సింగ్, బండి శ్రీను, షకీబ్, సీరాజ్ తదితరులు పాల్గొన్నారు. దసరా పండుగలో భాగంగా నిర్వహించిన రావణ దహనం కార్యక్రమం స్థానికులను ఆకట్టుకుంది.

# తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలిగా గట్టు కరుణ

**అక్షర విజేత ఖమ్మం:-** తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలిగా గట్టు కరుణ నియమితులయ్యారు.



తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన జాగృతి రాష్ట్ర కమిటిని, జిల్లా కమిటీలు అనుబంధ కమిటీలను శుక్రవారం ప్రకటించారు. గతంలో జిల్లా మహిళా అధ్యక్షురాలుగా పలు సేవా కార్యక్రమాలలో గట్టు కరుణ చురుకుగా పాల్గొని జాగృతి బలోపేతానికి కృషి చేశారు. అందుకే కరుణ కు జిల్లా అధ్యక్ష పదవి దక్కింది. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కోసం పోరాడుతున్న కవిత...కరుణ చేసిన కృషిని గుర్తించి బీసీ బిడ్డనైన ఆమెకు జిల్లా అధ్యక్ష పదవిని కట్టబెట్టారు. ఈ సందర్భంగా కరుణ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో పదవిని ఇచ్చిన కవితక్కకు కృతజ్ఞతలు తెలిపారు.. జాగృతి బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు గట్టు కరుణకు జి.సుందర్, డాక్టర్ యం యస్ చిన్ని, వసంత్, యం స్వరూపరాణి, అరుణ శ్రీ, ఆశా జ్యోతితో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఓల్డ్ బోయిన్పల్లి కార్పొరేటర్

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** విజయదశమి (దసరా) పర్వదినం సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును ఆయన క్యాంపు కార్యాలయంలో ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ శాలువాతో సన్మానించి, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఎజాజ్ భాయ్, డివిజన్ సెక్రటరీ హరినాథ్, మట్టి శ్రీనివాస్, బుర్రి యాదగిరి, పిట్ల రాజు, కుమ్మరి దేవేందర్, వెంకటేష్, కుమ్మరి బాలరాజ్, ఐలేష్, రాజు గౌడ్, కోమటి బాలరాజ్, మక్కల సత్యనారాయణ, నాగేష్, కృష్ణారెడ్డి, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొని ఎమ్మెల్యేకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.





# దసరా పర్వదినాన కోట మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ, తాతా మధుసూదన్





**అక్షర విజేత కారేపల్లి:-** ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు తాతా మధుసూదన్ విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని కారేపల్లి మండలం ఉసిరికలయపల్లి గ్రామంలో కోట మైసమ్మ దేవాలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం పూజారులతో వేద ఆశీర్వచనం తీసుకున్నారు అమ్మవారి దర్శనానంతరం గుడి చైర్మన్ పట్టాభి రామారావు శాలువాతో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి మాజీ జడ్పీటీసీ వాంకుడొతు జగన్, సొసైటీ వైస్ ఛైర్మన్ మంగీలాల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యాల వెంకటప్పారావ, జాలా సాంబా, యలమద్ది రవి, దొండేటి అశ్విని కుమార్, చావా శ్రీనివాస్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# దసరా పండుగ శుభాకాంక్షలు పంచుకున్న ప్రముఖ నాయకులు











**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** విజయదశమి పర్వదినం సందర్భంగా ప్రముఖ నాయకులు కలిసి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, చ. మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కంటోన్మెంట్ సీఈఓ మాధుకర్ నాయక్, మాజీ చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి గజ్జెల నాగేశ్ పాల్గొన్నారు. వారితో పాటు మాజీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్, టీఆర్ఎస్ సీనియర్ లీడర్ పనస సంతోష్, సంతోష్ గౌడ్ కూడా పాల్గొని దసరా శుభాకాంక్షలు పంచుకున్నారు.

# ఫలించిన మాజీ ఎంపీ నామ కృషి - రాష్ట్రానికి నాలుగు కేంద్రీయ విద్యాలయాలు



## ప్రజల ఆశల సాకారం దిశగా మాజీ ఎంపీ నామ అడుగులు.

## రాష్ట్రంలో మాజీ ఎంపీ నామకు పలువురి కృతజ్ఞతలు.

**అక్షర విజేత ఖమ్మం:-** ఎట్టకేలకు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు కృషి ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి నాలుగు కేంద్రీయ విద్యాలయాలు మంజూరు కావడంతో ఎంతోకాలంగా కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు కోసం మాజీ ఎంపీ నామా చేసిన పోరాటానికి ఫలితం దక్కినట్టు అయింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన జిల్లాలకు అభివృద్ధి ప్రాధాన్యం ఇస్తూ, కేంద్రీయ విద్యాలయాలను అందుబాటులోకి తీసుకురావాలన్న సంకల్పంతో బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు నిరంతర కృషి చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రం విభజన అనంతరం జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరిగిన తరువాత, విద్యా రంగ అభివృద్ధికి కీలకంగా మారిన కేంద్రీయ విద్యాలయాల మంజూరులో నామ పాత్ర




విశేషమైందనే చెప్పాలి. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల ఆశీర్వాదంతో రెండు సార్లు ఎంపీగా గెలిచిన నామ తన నియోజకవర్గానికి, రాష్ట్రానికి అనేక కేంద్ర పథకాలను తీసుకురావడంలో కృషి చేశారు. మొదటి సారి ఎంపీగా గెలిచినప్పటి నుంచే కేవీ బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల సమస్యలు, విద్యాలయాల్లో మౌలిక సదుపాయాల కోసం ఆయన నిరంతర పోరాటం కొనసాగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత, కొత్త జిల్లాలు వచ్చిన నేపథ్యంలో 17వ లోక్‌సభలో అనేక సార్లు పార్లమెంట్ లో రాష్ట్రనికి రావాల్సిన పలు కీలకమైన ప్రాజెక్టులపై ప్రశ్నలు అడగటంతో పాటు, కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రికి లేఖలు రాసి విజ్ఞప్తులు చేసి సమస్యను ఢిల్లీ దాకా తీసుకెళ్లారు. దీర్ఘకాలిక కృషి ఫలితంగా కేంద్రం ఇటీవల నాలుగు కొత్త కేంద్రీయ విద్యాలయాలను తెలంగాణకు మంజూరు చేసింది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ కింద, ములుగు జిల్లా కేంద్రం లో , వనపర్తి జిల్లా నాగవరం శివార్ లో , జగిత్యాల జిల్లా చెల్గల్ లో నూతనంగా కేవీ లు ఏర్పాటు కానున్నాయి. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కేవీ లు 35, కొత్తగా మంజూరైనవి 4తో వాటి సంఖ్య 39 కు చేరనున్నవి. దేశవ్యాప్తంగా 57 కొత్త కేవీ లు మంజూరైతే అందులో 20 ఇప్పటివరకు కేవీ లేని జిల్లాలుకు, 14




ఆశావహ జిల్లాలు, 4 %-% ఎల్‌డబ్ల్యూఈ జిల్లాలు, 5 ఈశాన్య రాష్ట్రాలు/పర్వత ప్రాంతాలు వున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కేవీ మంజూరు కావడం ప్రత్యేక ప్రాధాన్యం కలిగింది. ఇది వెనుకబడిన, గిరిజన ప్రాంతాల్లో అక్షరాస్యత స్థాయి పెంచడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, రక్షణ మరియు పారామిలటరీ దళాల సిబ్బంది, హెవీ వాటర్ ప్లాంట్, ఎన్ఎమ్‌డీసీ, సింగరేణి బొగ్గు గనుల కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్య అందించే అవకాశం కల్పిస్తుంది. నామ కృషితో ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నవోదయ విద్యాలయం కూడా స్థాపించబడింది. ఇది స్థానిక విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా మారింది. విద్యా రంగానికి మాత్రమే కాకుండా ఖమ్మం జిల్లాకు శాశ్వత అభివృద్ధి తీసుకురావడంలో నామ పాత్ర విశేషమైంది. ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా, ప్రజల సమస్యలపై లోతుగా ఆలోచించి, కేంద్ర స్థాయిలో ఫలితాలను సాధించే విజన్ ఉన్న నాయకుడుగా నామ నిలుస్తున్నారు అనుటలో సందేహం లేదు. నామ కృషి ఫలితంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం తో పాటు రాష్ట్రం లో మరో మూడు కేంద్రీయ విద్యాలయాల మంజూరుపై ప్రజలు, విద్యావంతులు సంతోషం వ్యక్తం చేస్తూ, ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# శ్రీ స్తంభాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న తుమ్మలు



**అక్షర విజేత ఖమ్మం కార్పొరేషన్:** విజయ దశమి (దసరా) సంధర్భంగా స్థానిక జమ్మిబండ ( పారువేట స్థలం ) కు విచ్చేసిన శ్రీ స్తంభాద్రి లక్ష్మీ నరసింహస్వామి వారిని తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. జమ్మి బండ వద్దకు విచ్చేసిన మంత్రి కుగౌరవ మర్యాదలతో ఆలయ అర్చకులు, ఈవో మరియు స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రాలతో మర్యాద పూర్వకంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీర్వాదాలను అందుకున్న మంత్రివర్యులు , స్వామి వారికి పట్టు వస్త్రలను సమర్పించి అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భం గా భక్తులను ఉద్దేశించి మాట్లాడుతు ఈ జమ్మిబండ ను (



పారువేట స్థలం ను ) స్థానిక శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి వారి ఆలయ అభివృద్ధి, భక్తుల కొరకు సౌకర్యాల విస్తరణ, ఇంకా మెరుగైన సదుపాయాలు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తుమ్మల గారు భక్తులకు హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రజలందరికి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

**స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మంత్రివర్యుల రాకపై ఆనందం వ్యక్తం చేశారు.**

ఈ కార్యక్రమంలో వారితోపాటు నగర మేయర్ పునుకొల్లు నీరజ ఉప మేయర్ ఫాతిమా జోహార , స్థానిక కార్పొరేటర్ కర్నాటి కృష్ణ , మార్కెట్ చైర్మన్ హనుమంతరావు , సాధు రమేశ్ రెడ్డి ' పాలేపు వెంకటరమణ , ప్రసన్న క్రిష్ణ, శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి ఆలయ ఈఓ



జగన్ మోహన్ రావు , నాయకులు ఉన్నారు.

# దుర్గాదేవి శోభాయాత్రలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్







**అక్షర విజేత కామేపల్లి :** శ్రీ శరన్నవ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గాదేవి పలు మండపాలలో కొలువై ఉండినవరాత్రులు పూర్తి చేసుకుని, నవరాత్రులతోపాటు బతుకమ్మ సంబరాలు ను ప్రతి గ్రామము ప్రతి వీధి ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. గురువారం నాడు కామేపల్లి మండలం లో మరియు పండితాపురం గ్రామంలో జరిగిన శోభాయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పలు మండపాల వద్ద ప్రారంభించి ఉత్సాహంగా యువకులు మహిళలతో కోలాటం డాన్సులు స్టెప్పులతో అలరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ సృష్టిలో శక్తికి ధైర్యానికి ప్రతిరూపమైన అమ్మవారి కరుణాకటాక్షాల వల్ల పచ్చని పైరులతో పంటలు కళకళలాడాలని, ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటున్నట్లుగా, దసరా శుభాకాంక్షలు తెలిపారు. దసరా పండుగ అంటేనే ప్రతి ఒక్కరికి ఎంతో ఆనందకరమైన పండుగని, విద్యార్థులకు దాదాపు 15 రోజులు దాకా సెలవులు రావడం వలన బంధువులు అమ్మమ్మల ఇండ్లకు వెళ్లి సంతోషంగా గడుపుతారని హర్షం వ్యక్తం చేశారు. దసరా పండుగకు ఒక ప్రత్యేకత ఉందని చెడుపై మంచి విజయం సాధించిన రోజు అని , పురాణాల ప్రకారం దుర్గాదేవి మహిషాసురుడు అనే రాక్షసుడిని సంహరించడం వలన ఆరోజు విజయదశమి కావడం వలన మనం ఉత్సవం జరుపుకుంటున్నామని, అంతేకాకుండా విజయదశమి రోజుననే శ్రీరాముడు రావణాసురుని సంహరించాడని, అదే విజయదశమి రోజున పాండవులు జమ్మి చెట్టుపై దాచిన తమ ఆయుధాలను విజయదశమి రోజున పూజ చేయడం వలన అప్పటివరకు రహస్యంగా ఎవరికీ కనిపించకుండా ఉన్న ఆయుధాలు తిరిగి తమ చేతులకు రావడం వలన యుద్ధం చేయటం వలన గెలుపు సాధించారు. పురాణాలలో ఏ కథలో ఎలాంటిది ఉన్నప్పటికీ సారాంశం మాత్రం చెడుపై మంచి తప్పక ఎప్పుడైనా గెలుస్తుంది అని దాని అర్థం అని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాలలోని మహిళలు యువకులు, ప్రజలు భారీ ఎత్తున శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేకల మల్లికార్జునరావు, శీలం పుల్లయ్య ఎస్.కె రబ్బానీ పాషా దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్ భూక్య నాగేంద్రబాబు, బాదావత్ నాగరాజు, బానోతు ముత్తయ్య, బోడ నాగు, గుగులోతు కిషన్, బానోతు సీతారాములు, రాయల వెంకన్న, పాడి బండ్ల ప్రసాదు, బానోతు వీరనాగులు, బండి ఉపేందర్ బానోతు శ్రీను, మేకల మహేష్, మేకల లక్ష్మీనారాయణ, తురక బిక్షం, బండి ఎల్లయ్య, బత్తుల ఉపేందర్, గొడుగు సాయి, బత్తుల ఎల్లయ్య తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేసిన ఏం డీ అన్వర్

**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నిర్మాణానికి కర్కపట్ల గ్రామానికి చెందిన ఎండి అన్వర్ పది వేల రూపాయిలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాలరాజు మాట్లాడుతూ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నిర్మాణానికి కుల మతాలకు అతీతంగా విరాళం అందజేసిన ఎం డి అన్వర్ కు ధన్యవాదాలు తెలిపారు. అలాగే దేవాలయ నిర్మాణానికి ఎవరైనా దాతలు ఉంటే ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాళ్ల బండి బాలకృష్ణ,నర్సింలు,మధు, ఆలయ కమిటీ సభ్యులు రామస్వామి,శేఖర్,బాలచారి,వేణు,సాయి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్‌ఫీల్డ్ హైవే సర్వీసు రోడ్డు ఏర్పాటు చేయండి

## బిజేపి రాష్ట్ర అధ్యక్షులకు నెల్లూరి వినతి.

**అక్షర విజేత ఖమ్మం:-**ఖమ్మం నుండి దేవరపల్లి వెళుతున్న గ్రీన్ఫీల్డ్ హైవే విషయంలో రైతులు పడుతున్న సమస్యలను బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపనేని రామచంద్ర దృష్టికి తీసుకువెళ్లారు. శుక్రవారం హైదరాబాదులోని పార్టీ కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఖమ్మం నుండి దేవరపల్లి వరకు నిర్మాణంలో ఉన్న గ్రీన్‌ఫీల్డ్ హైవే వలన రైతులు పడుతున్న ఇబ్బందులను ఈ సందర్భంగా వివరించారు. సత్తుపల్లి ఎగ్జిట్ వరకు సాగుతున్న ఈ హైవే నిర్మాణం భూములను రెండు ముక్కలుగా విభజించిందని, పొలాలకు వెళ్లే దారులు లేక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, ధాన్యం రవాణా వాహనాలకు దారి లేకపోవడంతో సాగు పనులు స్తంభించిపోతున్నాయని, చెరువులు%-%వాగులు%-%కాలువల క్రింద ఉన్న భూములకు చేరుకోవడమే కష్టసాధ్యమైందని నెల్లూరి వివరించారు. నాగార్జునసాగర్ కమాండ్ ఏరియాలో ఉన్న ఈ భూములు నీటిపారుదల ఆధారంగానే పంటలు పండిస్తాయని, కానీ సర్వీసు రోడ్లు లేకపోవడం వల్ల వ్యవసాయ కార్యకలాపాలు కొనసాగించడం కష్టమైందని చెప్పారు. హైవే కోసం రైతులు వ్యతిరేకం కాదని, కానీ వారి జీవనాధారాన్ని కాపాడే విధంగా వెంటనే ఇరువైపులా సర్వీసు రోడ్లను నిర్మించాల్సిన అవసరం ఉందని ఆయన రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లారు. సర్వీస్ రోడ్ నిర్మాణ విషయంలో జాతీయ నేతల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా వినతి పత్రాన్ని కేంద్ర రహదారులు, రవాణా %డ% హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బిజెపి జాతీయ నాయకులు,



కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి లకు వినతి పత్రం పంపినారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బిజెపి నాయకులు బండారు నరేష్, యార్లగడ్డ రాఘవ రావు తదితరులు ఉన్నారు.

# కమ్యూనికేషన్స్, ఐటీ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డికి రెండోసారి అవకాశం

## ఇంకో ఏడాదిపాటు ఈ హెూదాలో ఉండేలా కొనసాగింపు.



**అక్షర విజేత ఖమ్మం:** కమ్యూనికేషన్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి వరుసగా రెండోసారి అవకాశం దక్కింది. డాక్టర్ నిషికాంత్ దూబే చైర్మన్ గా ఉన్న కమిటీలో తొలి ఏడాదిని ఇటీవల పూర్తి చేసుకోగా.. తాజాగా రెండోసారి కూడా అవకాశం లభించింది. తద్వారా మరో ఏడాదిపాటు ఈ హెూదాలో కొనసాగనున్నారు. 20 మంది పార్లమెంట్ సభ్యులు, పదిమంది రాజ్యసభ సభ్యులతో ఏర్పడే ఈ కమిటీలో.. గతంలో మన ఎంపీ చూపిన చొరవ, తనదైన శైలిలో ఇచ్చిన సలహాలు, సూచనలతో ప్రత్యేకత చాటుకున్నారు. ప్రతిష్టాత్మక కమిటీలో మరో మారు అవకాశం లభించడం పట్ల.. కాంగ్రెస్ శ్రేణులు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎంపీ రఘురాం రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# కృష్ణ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ



జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీస్





**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండలకేంద్రంలో జిల్లా ఎస్పీ డా వినీత్ ఐపీఎస్ కృష్ణ పోలీస్ స్టేషన్ మరియు బోర్డర్ చెక్పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా బోర్డర్ చెక్పోస్ట్ ను పరిశీలించి ఇక్కడ జిల్లా పోలీసులతో 24X7 పర్మినెంట్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని నిరంతరం వాహనాల తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం కృష్ణ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ మ్యాప్ ను పరిశీలించి బోర్డర్లో ఉన్న గ్రామాలను జాతీయ రహదారి 167 పై రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, కేసుల రికార్డులు, జనరల్ డైరీ, తనిఖీ చేసి సిబ్బందికి ప్రతిరోజు రోల్ కాల్ తీసుకోవాలని, పక్కగా విధులు నిర్వర్తించాలని, సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకొని, ప్రతి ఒక్కరు క్రమశిక్షణ సమయపాలన పాటించాలని అందరు ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు. మండల పరిధిలో నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు ఈ తనిఖీల్లో మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్ ఐ ఎస్ ఏం నవీద్, పోలీసు సిబంది ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ఆనంద్ కు శుభాకాంక్షలు తెలిపిన గాయాజ్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** బీఆర్ ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, వికారాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కు బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు గాయాజ్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ నివాసానికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే ఆనంద్ దంపతులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.దసరా పండుగ అంటేనే చెడు పై మంచి సాధించడం.మాజీ ఎమ్మెల్యే ఆనంద్ కూడా మంచి రోజులు రావాలని ఆకాంక్షించారు.ప్రజా సమస్యల పై నిత్యం పోరాటం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్ కు శుభాలు కలగాలని వారు కోరుకున్నారు.

# రాంరెడ్డి దామోదర్ రెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించిన మంత్రులు తుమ్మల, పొంగులేటి







**అక్షర విజేత ఖమ్మం:-** మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి బుధవారం రాత్రి మృతిచెందగా హైదరాబాద్ బంజారాహిల్స్ లోని వారి నివాసంలో పార్థివ దేహానికి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

**తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ...**

దామోదర్ రెడ్డి మరణం అత్యంత భాధాకరం అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, ప్రజల శ్రేయస్సుకోసం అహర్నిశలు కృషి చేస్తూ, సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన ఆయన సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధిస్తూ, కుటుంబ సభ్యులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ**

దామోదర్ రెడ్డి మరణం అత్యంత బాధాకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తూ సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పని చేసిన ఆయన సేవలు చిరస్మరణీయం అనే కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధిస్తూ కుటుంబ సభ్యులకు అభిమానులకు శ్రేయోభిలాషులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

# మాణిక్యపురంలో అదుపుతప్పి దుర్మరణం పాలైన గంగుల కుమారస్వామి

## మాణిక్య పురంలో అదుపుతప్పి దుర్మరణం పాలైన పెద్ద రామంచర్లకు చెందిన కుమారస్వామి





**అక్షరవిజేత, జనగామ జిల్లా :** జనగాం మండలం మాణిక్యపురం గ్రామం శివారులో అదుపుతప్పి పెద్ద రామంచర్లకు చెందిన గంగుల కుమారస్వామి దుర్మరణం పాలయ్యాడు. జనగామ పోలీస్ స్టేషన్ పరిధిలో వారి కథనం ప్రకారం పెద్దరామంచర్ల చెందిన గంగుల కుమ్మర స్వామి వయసు( 40) అనే వ్యక్తి మాణిక్యపురం వారి బంధువుల లాలో ఒకరు చనిపోవడం ద్వారా మాణిక్యపురం రావడం జరిగింది. ఆ చావు ముగించుకొని తిరుగు ప్రయాణంలో మాణిక్యపురం శివారులో టూ వీలర్ పై అదుపుతప్పి మరణించడం జరిగింది. అది గమనించిన తోటి బంధువులు హుటా హుటిన జనగామ ఏరియా హాస్పిటల్ కు తీసుకుపోవడం అక్కడ వారు నిరాకరించడంతో వరంగల్ ఎంజీఎం కు తీసుకవెళ్లారు మార్గమధ్యంలోనే మరణించడం జరిగింది. ఎంజీఎంలో పోస్టుమార్టం అనంతరం తన సొంత ఊరైన జనగామ జిల్లా పెద్దరామచర్లకు తీసుకువచ్చారు. దుఃఖంలో కూరుకుపోయారు.

# మాజీ కిషన్ రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన కప్పాడు బిఆర్ఎస్ నాయకులు

## స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

## మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటీ).





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** దసరా పండుగ పురస్కరించుకొని స్థానిక ఎలిమినేడు వ్యవసాయ క్షేత్రంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచి రెడ్డి కిషన్ రెడ్డిని, రాష్ట్ర నాయకులు ప్రశాంత్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కప్పాడు బిఆర్ఎస్ నాయకులు కలిసి వారికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ కార్యకర్తలు సత్తా చాటాలని, పార్టీ అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కొన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు దొరకడం లేదని, వారు ఇచ్చిన 6 గ్యారంటీలు హామీలు విఫలం చెందడం అని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో అనేక విధాలుగా అభివృద్ధి చేశాని వారు తెలిపారు. త్వరలోనే పార్టీ సమావేశం నిర్వహించుకొని సర్పంచ్ అభ్యర్థులకు ఎంపిటీసి అభ్యర్థులకు ఆశావాహుల పార్టీ అభ్యర్థి పేర్లు మండల కమిటీకి పంపివాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుతల జలంధర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్, మాజీ పార్టీ అధ్యక్షులు ఉడుతల శంకరయ్య గౌడ్, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ లు బూడిద బోజి రెడ్డి, బూడిద బల్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల నాయకులు జంగిలి మహేష్, మండల నాయకులు ఎరుపుల యాదయ్య, పలుపు ధనంజయ, నిట్టు మల్లయ్య, జంగిలి శంకర్, మండల యూత్ నాయకులు జంగిలి శివకుమార్, మాజీ వార్డ్ సభ్యులు జగన్, జంగిలి ప్రభాకర్, గ్రామం యూత్ నాయకులు నిట్టు మహేష్, నిట్టు శ్రీనివాస్, ఎమ్మార్పిఎస్ గ్రామ అధ్యక్షులు జంగిలి లింగం, సిపాయి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంచి రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన కురుమ సంఘ నాయకులు





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామానికి చెందిన కురుమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కురుమ సంఘ నాయకులు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిని కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సంవత్సరం దసరా పండుగకి గ్రామ కురుమ సంఘం తరఫున ఆయనకు శుభాకాంక్షలు తెలపడం ఆనవాయితీగా వస్తుంది.


# అక్టోబర్ 2 న 'ఖైదీల సంక్షేమ దినోత్సవం"

## సూపరింటెండెంట్ ఖమ్మం డిస్ట్రిక్ట్ జైల్

**అక్షర విజేత ఖమ్మం:-** "మహాత్మాగాంధీ జయంతి" సందర్భముగా "ఖైదీల సంక్షేమ దినోత్సవము" ను ఎ. శ్రీధర్, పర్యవేక్షణాధికారి జిల్లాజైలు, ఖమ్మం వారి ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించుట జరిగినది. గౌరవ అతిథి. గా కె.ఆర్.ప్రసాద్ రావు, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్, (లా అండ్ ఆర్డర్) ఖమ్మం, వారు మరియు ఆత్మీయ అతిథి గా . రామారావు, జిల్లా వైద్యాధికారి, మరియు ప్రోగ్రాం మేనేజర్, ఖమ్మం వారు, పాల్గొనుట జరిగినది. ఇట్టి కార్యక్రమమునకు వ్యాఖ్యతగా ఎ. సత్రు నాయక్, జైలర్ వారు వ్యవహరించారు. అనంతరము ఎ. శ్రీధర్, పర్యవేక్షణాధికారి జిల్లా జైల్, ఖమ్మం వారు మొదటగా మాట్లాడుచూ మహాత్మాగాంధీ గొప్పతనం ఆయన మనకు నేర్పిన అహింస సిద్ధాంతాలను గురించి మరియు ఈ సంవత్సరకాలములో జైలునందు చేపట్టిన అనేక ప్రగతి కార్యక్రమములను వివరిస్తు ముద్దాయిలకు జైళ్ళ శాఖ అందిస్తున్న అనేక సౌకర్యాలను, అనగా వృత్తి విద్యలు నేర్పించుట, విద్యాదాన కార్యక్రమము ద్వారా నిరక్షరాసులైన ఖైదీలకు విద్య నేర్పించుట, జైళ్ళశాఖ చే నిర్వహించబడుచున్న పెట్రోల్ బంక్ లలో ఉద్యోగాలు కల్పిస్తూ, వారికి వారి కుటుంబాలకు "మహాపరివర్తన్" ద్వారా లోన్స్ ఇప్పించుట, మరియు జిల్లా వైద్య అధికారుల సహకారం తో అనారోగ్య బాధితులైన ఖైదీలకు సరైన సమయంలో సరైన వైద్య సహాయం అందిచుట జరుగుచున్నది అని వ్యాఖ్యానించారు. గౌరవ అతిథి గా కె.ఆర్.ప్రసాద్ రావు, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్, (లా అండ్ ఆర్డర్) ఖమ్మం, వారు మాట్లాడుచూ ఖైదీలు నేరప్రవృత్తి విడనాడి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎందాలని తెలిపినారు. తదుపరి రామారావు, జిల్లా వైద్యాధికారి, మరియు ప్రోగ్రాం మేనేజర్, ఖమ్మం వారు, ఖైదీలకు అవసరమైన వైద్య సహాయం ను తప్పక చేస్తామని భరోసా ఇచ్చినారు. ఈ సందర్భముగా జైలు నందు విశిష్ట సేవలు అందించిన సిబ్బందికి ప్రశంసలను ఎ. శ్రీధర్, పర్యవేక్షణాధికారి జిల్లాజైల్, ఖమ్మం, కె.ఆర్.ప్రసాద్ రావు, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్, (లా అండ్ ఆర్డర్) ఖమ్మం, వారి చేతుల మీదుగా అందచేసారు. అనంతరము ఇట్టి కార్యక్రమమును ఇంత దిగ్విజయముగా జరుగుటకు విచ్చేసిన అతిథులకు, జైల్ సిబ్బందికి మరియు ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా పాత్రికేయ మిత్రులందరికి ఎ. సత్రు నాయక్, జైలర్, జిల్లా జైల్, ఖమ్మం వారు ధన్యవాదములు తెలియజేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో ఎ. శ్రీధర్, పర్యవేక్షణాధికారి జిల్లా జైల్, ఖమ్మం, వారు, జైలర్లు,ఎ. సత్రు, జి. లక్ష్మినారాయణ, డిప్యూటీ జైలర్లు, ఎ. సుభాన్, కె.హనుమంతరావు, యం. వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది పాల్గొనుట జరిగినది.





# అమ్మమును కొట్టి చంపిన మనవడు



**అక్షర విజేత ఎర్రుపాలెం :-** వ్యసనాలకు లోనై జులాయిగా తిరుగుతున్న మనవడిని అమ్మమ్మ మందలించినందుకు తీవ్రంగా కుట్టి చంపిన ఘటన ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం పరిధిలోని సఖినవీడు గ్రామంలో శుక్రవారం ఈ దారుణం చోటు చేసుకుంది. గ్రామస్తుల పోలీసులు తెలిపిన సమాచారం మేరకు సఖిన వీడు గ్రామానికి చెందిన శాఖమూరి పద్మ (63 )అనే వృద్ధురాలు తన కుమార్తె చనిపోవడంతో మనవడు సాయి తన వద్దనే ఉంటున్నాడు. మద్యం ,గంజాయి, బెట్టింగులకు బానిసై తిరుగుతూ ఉండడంతో మందలించిన కారణంగా తలపై ఇనపరాడ్ తో తీవ్రం కొట్టడంతో రక్తస్రావం అయ్యి అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న వైరా ఏసిపి రెహమాన్, సీఐ మధు, ఎర్రుపాలెం ఎస్సై ఎం రమేష్ కుమార్లు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# దుర్గమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే

## భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



అక్షర విజేత గజ్వేల్: దుర్గాదేవి దయ ఉంటే అన్ని ఉన్నట్లే అని భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు తెలిపారు. శుక్రవారం రోజు సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో దుర్గామాతను దర్శించుకొని ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిషాసురుడిని వదించడానికి దుర్గామాతగా అవతరించి తొమ్మిది రోజులు రాక్షసులతో పోరాడి, మహిషాసురుడిని సంహరించి విజయం సాధించిన రోజు విజయ దశమిగా జరుపుకుంటున్నామన్నారు. భక్తులందరు 9రోజుల పాటు నియమ నిష్టలతో మాల ధరించి దుర్గమ్మను కోల్చుకుంటారన్నారు. భజనలతో, కీర్తనలతో అమ్మను సేవించుకొని భక్తులు తరిస్తారన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర అభిషేక ఆనంద ఆలయం గర్భాలయం ప్రధాన ద్వారం ప్రతిష్ట

## ముఖ్య అతిధిగా టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హాజరు.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆహ్వానం మేరకు శుక్రవారం శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వర అభిషేక ఆనంద ఆలయం గర్భాలయం ప్రధాన ద్వారం ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్, మునగనూర్ కొండ పైన ఉదయం ఏమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఎంతో ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్మించ తలపెట్టిన శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర అభిషేక ఆనంద నిలయం ప్రధాన ద్వారం గడప పూజ కార్యక్రమం, కళ్యాణ మహోత్సవం, పూర్ణాహుతి కార్యక్రమం వేద పండితుల మంత్రోత్సవాలతో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అనసూయ దంపతులు టి ఎస్ ఆర్ డి సి చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి అనురాధ దంపతులు, మల్ రెడ్డి యాదిరెడ్డి, మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, మల్ రెడ్డి సాయితేజ రెడ్డి వారి కుటుంబసభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, భక్తులు, పలు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ శాస్త్రీల జయంతి వేడుకలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మహాత్మా గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి సందర్భంగా కాంగ్రెస్ భవన్ లో వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తిలక్ గార్డెన్ వద్ద గల లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి, గాంధీ చౌక్ లోని గాంధీ విగ్రహానికి నుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేశ వేణు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకు రావడానికి మహాత్మా గాంధీ ఎంతో కృషి చేయడం జరిగిందని, ఉప్పు సత్యాగ్రహం వంటి ఎన్నో ఉద్యమాలు చేసి శాంతి, అహింస ద్వారా ఉద్యమాన్ని ముందుక నడిపిన గొప్ప నాయకుడని,స్వాతంత్ర్యం సిద్ధించడంలో ఎంతో మంది మహానుభావులు ఉంటే అందులో మొదటి వరుసలో గాంధీ వున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి,జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి, మీసాల సుధాకర్ రావు, బంటు బలరాం, ప్రమోద్, ప్రీతం, వినయ్, సుభాష్ జాదవ్, మెయిన్, సలీం, ముష్న పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆయుధ పూజ

## పాల్గొన్న సీపీ దంపతులు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లలో దసరాపండుగ పురస్కరించుకొని ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయాన్ని పాటిస్తూ ఆయుద పూజ, వాహనాలకు పూజా, బి.డి టీమ్ సామాగ్రికి పోలీసు కమిషనర్ సాయిచైతన్య గురువారం పూజలు నిర్వహించారు. ఆయుద పూజ అనంతరం ఏకె 47 ఆయుదంతో 5 రౌండ్లు గాలిలో కాల్పులు జరిపారు. అనంతరం సీపీ దసరా పండుగ ప్రజలందరికీ శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు డి.సి.పి (అడ్మిన్) జి. బస్వారెడ్డి, అదనపు డి.సి.పి (ఎ.ఆర్ ) రామచందర్ రావు, రిజర్వు ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్, తిరుపతి, శేఖర్ బాబు, ఎమ్.టి సెక్షన్ పోలీస్ సిబ్బంది, బీ.డీ టీం సిబ్బంది, ఆర్మ్డ్ రిజర్వు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోపాల్ పోలీసుల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్










## విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన సీపీ సాయి చైతన్య

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** యువత సన్మార్గంలో నడిచినప్పుడు దేశ భవిష్యత్తు బాగుంటుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా యువత డ్రగ్స్, చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు మోపాల్ పోలీసులు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ఇతరులకు ఆదర్శమని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో శుక్రవారం పోలీస్ కమిషనర్ క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా టోర్నీలో విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మోపాల్ పోలీస్ స్టేషన్ వారి సరికొత్త ఆలోచనతో నిజామాబాద్ డివిజన్ పరిధిలోని మోపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రెసిడెంట్ పాఠశాల మైదానం లో 13 గ్రామాల నుండి 13 టీంలను ఏర్పాటు చేసి " కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో " భాగంగా యువత డ్రగ్స్ చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు యువత కోసం క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని మొపాల్ పోలీస్ వారి ఆధ్వర్యంలో గత నాలుగు రోజుల నుండి క్రికెట్ టోర్నమెంట్ ని నిర్వహించారు. యువకులకు మీరందరూ ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో ఉత్సాహంగా పాల్గొని ఆటలో స్ఫూర్తిని చూపినందుకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇది కేవలం ఒక ఆట మాత్రమే కాదు మిమ్మల్ని నైతికంగా, శారీరకంగా, మానసికంగా బలంగా తీర్చిదిద్దే ఒక మంచి సాధనంగా కూడా భావించాలి. ఈ రోజు మన సమాజంలో యువత పెద్ద ఎత్తున మత్తుపదార్థాల వైపు ఆకర్షితమవుతోంది. ఇది ఒక ప్రమాదకరమైన మార్గం. ఒక్కసారైనా ఆ వ్యసనాల్లోకి అడుగుపెడితే జీవితాన్ని పూర్తిగా నాశనం చేసుకునే ప్రమాదం ఉంది. యువత దేశ భవిష్యత్తు మీరు ఆరోగ్యంగా ఉంటూ మంచి ఆశయాలతో, పట్టుదలతో ముందుకు సాగాలని, ఇలాంటి క్రీడా కార్యక్రమాలు మీకు సానుకూలమైన దారిలో దిశానిర్దేశం చేస్తాయి. మిమ్మల్ని వ్యసనాల నుంచి దూరంగా ఉంచి సహజీవనాన్ని, క్రమశిక్షణను, మానవతను నేర్పుతాయి.మన బాధ్యతలు మనమే గుర్తించాలి. మంచి స్నేహితులను, మంచి అలవాట్లను ఎంచుకోవాలి. మీరు చేసిన ప్రతి మంచి పని,మీ కుటుంబాన్ని, సమాజాన్ని గర్వపడేలా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏసిపి రాజా వెంకటరెడ్డి,సౌత్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. సురేష్ కుమార్, మొగుపాల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జెడ్.సుస్మిత, 13 క్రికెట్ జట్ల యువత, పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆధర్మంపై ధర్మం విజయంగా “విజయదశమి” (దసరా)









**అక్షరవిజేత, రాయికల్:** విజయదశమి పర్వదినం హిందువులకు విశిష్టమైన రోజు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిర్వహించుకునే పండగే ‘దసరా’ విజయాలను చేకూర్చే ఆ జగన్మాత విజయదుర్గగా మండల ప్రజలకు ప్రతిక్షణం విజయాలను చేకూరుస్తూ, సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అనుగ్రహించే శక్తి స్వరూపిణి. దసరా అంటే దుర్గుణాలపై గెలుపు సాధించేందుకే విజయానికి శక్తినిచ్చేదే విజయదశమి (దసరా) రాయికల్ పట్టణం మరియు మండలంలోని గ్రామాలలో విజయదశమి పండుగను ప్రజలు ఉత్సాహంగా,అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. రాయికల్ పట్టణ కేంద్రంలో శ్రీ చెన్న కేశవనాథస్వామి ఆలయ ఆవరణలో చండిపరివార్ ప్రతిష్టించిన దుర్గమాత మహిసాసుర సంహారం జరిపిన అనంతరం ఆలయంలోని కొలువై ఉన్న శ్రీ లక్ష్మీసమేతవెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకమైన పల్లకిలో ఆ సీనులను చేసిన తదుపరి ఆయుధ పూజ చేసి, స్వామివార్లను ఊరేగింపుగా స్థానిక శివాజీ విగ్రహం దగ్గరకు రాగానే సంఘమిత్ర యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గాదేవి మహిషాసుర వధ చేసిన తరువాత శమీవృక్షానికి (జమ్మి చెట్టు) ప్రత్యేక పూజలు చేసిన తదుపరి పట్టణ ప్రజలు బంగారం (జమ్మిచెట్టు పత్రములు) స్వీకరించి పరస్పరం ఇచ్చిపుచ్చుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. శ్రీరాముడు రాక్షస రావణుడిని సంహరించిన పవిత్రమైన రోజు ‘విజయదశమి’. పాండవులు అజ్ఞాతవాసం పూర్తిచేసుకుని తిరిగి తమ ఆయుధాలను జమ్మి చెట్టుపై నుంచి తీసి పూజలు చేసిన అనంతరం కౌరవులను ఓడించాలని కూడా మనం విజయానికి సాంకేతంగా శమీ వృక్ష పూజ నిర్వహిస్తాం మన జీవిత లక్ష్యాలను సుసాధ్యం చేసుకోవడానికి ఈ విజయదశమి పర్వదినం ప్రేరణగా, ఆయుధ పూజలు చేసే ఆచారం మనలో జీవన సాఫల్య నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి నిదర్శమని శాస్త్రోక్త గ్రామాలలోని దేవి ఆలయాలలో, వివిధసేవాసమితి నిర్వహణలో దేవిశరనవరాత్రులలో భాగంగా అమ్మవారిని ప్రత్యేకమైన మండపాలలో ప్రతిష్టించి తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల అలంకారలతో దుర్గామాతను ప్రత్యేక పూజలు చేసి 10వ రోజు ప్రజలందరూ కలిసి దసరా పండుగను జరుపుకుంటారు. దుర్గమాత శక్తి స్వరూపిని (అమ్మవారి) చే మహిసాసురుడిని వధించిన అనంతరం ఆయుధ పూజ, దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసి, శోభయాత్ర కార్యక్రమం నిర్వహించారు. పట్టణం, మండలలోని గ్రామాల మాతలు అమ్మవారికి మంగళహారతులతో, మంగళ వాయిద్యాలతో భక్తుల అమ్మవారి నామస్మరణంతో జై దుర్గామాత! జై భవానిమాత!ను కీర్తిస్తూ, భజన చేస్తూ ఆటపాటలతో, మహిళల, యువకుల బృందనాట్యములతో ఆహ్లాద భరితంగా విజయదశమి పండగను పెద్ద ఎత్తున జరుపుకున్నారు.

# కొడపాకలో దుర్గామాత నిమజ్జన శోభాయాత్రలో మాజీ ఎమ్మెల్యే లు పద్మాదేవేందర్ రెడ్డి- శశిధర్ రెడ్డి







**అక్షరవిజేత,పాపన్నపేట :** మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని కొడపాక- సీతానగర్ గ్రామాల్లో నిర్వహించిన దుర్గామాత దేవీనవరాత్రి నిమజ్జనోత్సవ శోభాయాత్రలో మెదక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఎం పద్మదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి, మండల నాయకులతో కలసి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మహిళతో కలసి కోలాటం ఆడి సందడి చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దుర్గామాత శోభయాత్ర పాల్గొనడం సంతోషంగా ఉంది అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జి విష్ణువర్ధన్ రెడ్డి, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ ఎస్ బాలాగౌడ్, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు కుమ్మరి జగన్, మాజీ సర్పంచ్ లు సంగప్ప,సంజీవ రెడ్డి,బద్రి మల్లేశం వెంకట్ రాములు, నాయకులు కాశినాథ్ రావు,బెజగం శంకర్ గుప్తా, శ్రీనివాస్ గౌడ్, మరుమాల భూషణం, చారి , భాషప్ప,కృష్ణ, సాయి వర్ధన్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన

## తాండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి





**అక్షర విజేత, తాండూరు :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తాండూరు నియోజకవర్గ నాయకులు, ఆర్బీఓఎల్ సీఈఓ శ్రీనివాస్ రెడ్డి గురువారం కొడంగల్ నియోజకవర్గంలో లోని తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో విజయ దశమి శుభకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు ఆర్బిఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ తెలిపారు అనంతరం సీఎం రేవంత్ రెడ్డి తాండూరు రాజకీయ పరిస్థితులను శ్రీనివాస్ రెడ్డిని అడిగితెలుసుకున్నారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డితో శ్రీనివాస్ రెడ్డి తాండూరు రాజకీయాలతో పాటు అభివృద్ధి గురించి చర్చించారు. ఈ పరిణామం స్థానిక రాజకీయాలపై ఆసక్తిని పెంచింది.

# భక్తిశ్రద్ధలతో ఫ్రెండ్స్ అసోసియేషన్ దుర్గాదేవి నిమజ్జనం



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :- ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో గత 26 సంవత్సరాలుగా అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నటువంటి దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అమ్మవారి నిమజ్జనోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కె.వి రమేష్ రాజు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం కేంద్రంలో నవరాత్రి ఉత్సవాలు అనగానే ప్రతి ఒక్క భక్తుడికి ముఖ్యంగా గుర్తుకొచ్చేది ఫ్రెండ్స్ అసోసియేషన్ అన్నారు. మహిషాసురుడిని వదించడానికి దుర్గామాతగా అవతరించి తొమ్మిది రోజులు రాక్షసులతో పోరాడి, మహిషాసురుడిని సంహరించి విజయం సాధించిన రోజు విజయ దశమిగా జరుపుకుంటున్నామన్నారు. భక్తులందరు 9రోజుల పాటు నియమ నిష్టలతో మాల ధరించి దుర్గమ్మను కోల్చుకుంటారన్నారు. భజనలతో, కీర్తనలతో అమ్మను సేవించుకొని భక్తులు అమ్మవారిని నిమజ్జనం చేయడం జరుగుతుంది. ఈ నిమజ్జన కార్యక్రమానికి సహకరించిన పోలీస్ సిబ్బందికి, భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# గ్రీన్ గార్డెన్ హెటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే





**అక్షర విజేత, దేవరకొండ :** దేవరకొండ పట్టణంలోని ముదిగొండ ఎక్స్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన గ్రీన్ గార్డెన్ హెటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, గ్రీన్ గార్డెన్ హెటల్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వెదిరె మేఘా రెడ్డి తో కలిసి ప్రారంభించి, హెటల్ యజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వెదిరె మేఘా రెడ్డి, మాజీ ఎంపీపీలు జాని యాదవ్,బిక్కు నాయక్, కాంగ్రెస్ నాయకులు వైయస్ కరుణాకర్, జైరామ్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు

# రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని పరామర్శించిన సునీల్ రెడ్డి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సునీల్ కుమార్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. సోమవారం ఎమ్మెల్యే భూపతి రెడ్డి తల్లి లక్ష్మి నర్సమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె మరణించిన వార్త తెలుసుకున్న సునీల్ కుమార్ శుక్రవారం నగరంలోని బైపాస్ రోడ్డులో గల ఎమ్మెల్యే భూపతి రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. లక్ష్మి నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేణు యాదవ్, ఎ ఏం సి చైర్మన్ ముప్ప గంగారెడ్డి, బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగారెడ్డి, సాయిరెడ్డి కార్యకర్తలు ఉన్నారు.

# రాబోయే స్థానిక ఎలక్షన్ల గురించి బిజెపి పార్టీ ఆఫీసులో మండల సమావేశం



**అక్షర విజేత చింతకాని:-** రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లు దృష్టిలో పెట్టుకొని బీజేపీ మండల పార్టీ ఆఫీసులో మండల అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో మండల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో అన్ని ఎంపీటీసీ, జడ్పీటీసీ మరియు గ్రామ పంచాయతీ, వార్డ్ నెంబర్స్ గా స్థానాలలో పోటీ చేయాలని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దినేని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గోదా మంగయ్య, అధ్యక్షులు బక్క సత్తిమూర్తి,మాజి అధ్యక్షులు ఆలస్యం వీరప్రసాద్, సిహెచ్ కృష్ణ,నాయకులు కోరిపెల్లి శ్రీను, అనగాని రామారావు, చెన్నూరి నాగచారి, షేక్ సిద్దుమియా, కోట సికిందర్,నరసింశెట్టి కృష్ణ య్య, చింతలా తతారావు,సిధార్ధ, హేమంత్, బల్లి పిచ్చరావు, దేశాన్ని గోపాలరావు,శ్రీనివాసరెడ్డి, వేముల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెందుర్తి పోలీసుల చొరవ ,యువతి క్షేమం



**అక్షర విజేత పెందుర్తి:** మతిస్థిమితం లేని యువతి పోలీసుల చొరవతో క్షేమంగా కుటుంబ సభ్యులకు చేరువయింది, పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో రాంపురం ఎస్.సి కోలనీకి చెందిన అన్నంరెడ్డి సత్యవేణి కుమార్తె ప్రశాంతి(16) బుధవారం ఉదయం ఇంటి నుండి బయటికి వెళ్లి తిరిగి రాక పోవడంతో కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు పెందుర్తి పోలీసులు కేసు నమోదు చేసి పెందుర్తి ఇన్స్పెక్టర్ కేవి సతీష్ కుమార్ మార్గదర్శకత్వంలో ఎస్ ఐ ఎన్.వి భాస్కరరావు ఆద్వర్యంలో సిబ్బంది దర్యాప్తు ప్రారంభించి అన్వేషించగా ఆ యువతి ప్రశాంతి శ్రీకాకుళం బస్టాండ్ వద్ద మతిస్థిమితం లేకుండా తిరుగుతుండటం గుర్తించి సురక్షితంగా పెందుర్తి తీసుకువచ్చి ఆమెను కుటుంబ సభలకు అప్పగించారు,ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు పెందుర్తి ప్రజలు పోలీసుల అప్రమత్తతను చొరవను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

# గాంధేయ మార్గం అందరికి అనుసరణీయం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** గాంధేయ మార్గం అందరికి అనుసరణీయమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, అదనపు కలెక్టర్ అంకిత్ అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని గురువారం నిజామాబాద్ నగరంలోని గాంధీచౌక్ లో గల మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఇరువురు జాతి నేతలు దేశానికి అందించిన సేవలను కొనియాడారు. మహాత్ముడు చూపిన బాటలో పయనిస్తూ దేశాభ్యున్నతికి, సమాజ హితానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ జయంతి వేడుకలలో వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు, ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జనరల్ స్థానాలలో లంబాడి జాతి బిడ్డలు పోటీచ్చేయాలి

## బంజారా ఇంటర్నేషనల్ ఈసి మెంబర్ గుగులోత్ విక్రమ్ నాయక్



**అక్షర విజేత :** తెలంగాణ రాష్ట్రములో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినది రాష్ట్రములో ఉన్న లంబాడి జాతి బిడ్డలు ప్రతి జనరల్ ఎంపీటీసీ,జడ్పీటీసీ స్థానాలలో పోటీ చెయ్యాలని పిలుపు ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రములో ఆదివాసీ,లంబాడి గిరిజన తెగల మధ్య గొడవలు,చిచ్చు పెట్టి గిరిజనులు రాజకీయంగా ఎదగకుండా అనగాతొక్కలని చూస్తున్న అగ్రకుల వర్ణలకు సరైన గుణపాఠం మన జాతి జోలికి రావాలంటే వారి వెన్నులో వణుకు పుట్టాలంటే ప్రతి జనరల్ స్థానంలో కచ్చితంగా లంబాడా జాతి తరుపున,రాజకీయ పార్టీల అతీతంగా అందరు ఏకతటి పైన వచ్చి ఐక్యతతో పోటీ చెయ్యాలి.దీని ద్వారా అగ్రవర్ణాల వారికీ చెంపపెట్టు లాంటి గుణపాఠం ఈ ఎన్నికల ద్వారా వారికీ తెలియజేయ్యాలి అని వారు అన్నారు.

# రేవంత్ రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన

## బషీరాబాద్ మండల యువజన నాయకుడు గొట్టిక అనిల్ కుమార్ గౌడ్




**అక్షర విజేత, తాండూరు :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి విజయదశమి పండగ సందర్భంగా సొంత నియోజకవర్గంలో కొడంగల్ కు వచ్చారు,ఈ సందర్భంగా తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డికి కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు

# మంత్రాలయం లో అక్రమ మద్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసిన

## మంత్రాలయం ఎస్సై శివాంజల్



**అక్షర విజేత మంత్రాలయం :** మంత్రాలయం మండలంలో సూగూరు గ్రామంలో అక్రమంగా ఓ ఇంటిలో ఉంచిన మద్యాన్ని విక్రయిస్తుండగా స్వాధీనం చేసుకొని మంత్రాలయం ఎస్సై శివాంజల్ తెలిపారు ఎస్సై తెలిపిన వివరాలు మేరకు గ్రామానికి చెందిన బోయ నాగేష్ అనే వ్యక్తి తన ఇంటిలో ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్నాడు. అతని వద్ద నుంచి సూపర్ విస్కీ 180 ఎంఎల్ 26 బాటిల్స్ ను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేశామన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి కలసి

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన

## తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

## పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

## తాండూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్, సంపత్ కుమార్



**అక్షర విజేత, తాండూరు :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన కొడంగల్ లో వారి నివాసంలో తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డితో కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన తాండూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ , బీరారం మైపాల్ రెడ్డి, కోర్వార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ కి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు నాయకులు



**అక్షరవిజేత,తుర్కపల్లి :** విజయదశమి సందర్భంగా ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు యాదగిరిగుట్ట బీర్ల నిలయం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.

# ఘనంగా దుర్గామాత నిమజ్జనం కార్యక్రమం

## అమ్మ దుర్గమ్మ అందరిని చల్లగా చూడమ్మా

## అంగరంగ వైభవంగా బోనాలతో ఊరేగింపు

## అమ్మవారి వేలంపాటలో 35000 రూపాయలు పలికిన చీర





అక్షర విజేత గజ్వేల్ : సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శరావలి మాత ఉత్సవ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించి,శుక్రవారం రోజున నిమర్జన కార్యక్రమం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శరావలి మాత ఉత్సవ సేవా సమితి వారు మాట్లాడుతూ గత 9సంవత్సరాలుగా దుర్గామాత అమ్మవారి శరన్నవరాత్రులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా నవరాత్రులు అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించామని 9రాత్రులు ముగించుకొని శుక్రవారం రోజున అమ్మవారిని నిమర్జనం చేస్తున్నామని తెలిపారు. అమ్మవారి చీర వేలంపాటలో 35వేల రూపాయలకు చిన్నబోయిని నర్సింలు భాగ్య దంపతులు కైవసం చేసుకున్నారు. అనంతరం 301రూపాయలతో 2.5గ్రాముల బంగారం టోకెన్ మొత్తం 201టోకెన్ లలో లక్కీ డ్రాలో బోనాల కృష్ణ హైదరాబాద్ వాస్తవ్యులను అదృష్టం వరిచింది. అమ్మవారి టోకెన్ చీర జమల్ పూరి బాలకిషన్,కిరణ్మయి దంపతులు లక్కీ డ్రాలో అమ్మవారి చీర కైవసం చేసుకున్నారు. అనంతరం అధిక సంఖ్యలో మహిళలు దాండియా ఆడుతూ చిన్నారులు,డిజె స్టెప్పులతో అలరిస్తూ అంగరంగ వైభవంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శరావలి మాత ఉత్సవ సేవా సమితి సభ్యులు,ప్రజా ప్రతినిధులు,పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత నల్ల బెల్లం పట్టివేత



**అక్షర విజేత నర్సింహులపేట :** పోలీసులు తమ విధి నిర్వహణలో భాగంగా మండలంలో శుక్రవారం రోజున సాధారణ పెట్రోలింగ్ చేస్తు గోల్యాడ్కా తండ గ్రామపంచాయతీ పరిధిలోకి సమీపించగా అక్రమంగా నిలువ ఉంచిన 16.5 నల్ల బెల్లం మరియు 50 కేజీల పట్టిక లభించగా, దానిని స్వాధీన పరుచుకొని వివరాలు తెలుసుకొనగా బాధావత్ చొక్లా మరియు గుగులోతు రాజేష్ అను ఇద్దరు వ్యక్తులకు చెందినదని తెలియగా వారి ఇరువురిపై కేసు నమోదు చేయడమైనదని నర్సింహులపేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాలోత్ సురేష్ తెలిపారు

# రైల్వే ఆస్తుల రక్షణ మరియు ప్రయాణికుల భద్రతే ఆర్పీఎఫ్ యొక్క ప్రధాన లక్ష్యం

## డివిజనల్ కమిషనర్ ఎ. నవీన్ కుమార్



**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లా ఆర్పీఎఫ్ సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ కమిషనర్ ఎ.నవీన్ కుమార్ ఖమ్మం ఆర్పీఎఫ్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయం, బారక్‌లను పరిశీలించి నేర కేసులు మరియు సిబ్బంది అంశాలను సమీక్షించారు. ఆయన అధికారులు మరియు సిబ్బంది అందరూ రైల్వే ఆస్తులను రక్షించడానికి, ప్రయాణికుల భద్రతను కాపాడడానికి కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా నిషేధిత వస్తువులైన బ్లాక్ జాగరీ, గంజాయి, నిషేధిత మద్యం మొదలైన వాటి అక్రమ రవాణాను అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా బుర్ర సురేష్ గౌడ్, సీఐ ఖమ్మం, మోడిన్నా, ఏఎస్ఐ, ప్రసన్న కుమార్, ఏఎస్ఐ మరియు ఇతర సిబ్బంది హాజరయ్యారు.

# టిడిపి సీనియర్ నేత మృతి



**అక్షరవిజేత, రామకుప్పం :** మండల తెలుగు రైతు విభాగం మాజీ అధ్యక్షుడు ఆర్ సి సుబ్బారెడ్డి శుక్రవారం తీవ్ర అనారోగ్యానికి గురై మృతి చెందారు . సుబ్బారెడ్డి మృతి తెలుగుదేశం పార్టీ కి తీరని లోటని కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ,రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉపాధ్యక్షుడు పి ఎస్. మునిరత్నం పేర్కొన్నారు. సుబ్బారెడ్డి మరణ వార్త తెలియగానే వందలాదిమంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అఖిలపక్ష నేతలు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి ఘనంగా శ్రద్ధాంజలి వెతికించి ఘటించి ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ సందర్భంగా పీ.ఎస్. మునిరత్నం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుండి రామకుప్పం మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీలో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషిచేసి పార్టీ అభ్యున్నతికి కృషి చేసిన ఆర్ సి సుబ్బారెడ్డి కుటుంబానికి పార్టీ తరఫున అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తామని అలాంటి నాయకుడు నేడు లేదు అన్న వార్త వినడానికి చాలా బాధగా ఉందన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, మాజీ శాసన మండలి సభ్యుడు గౌనివారి శ్రీనివాసులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి ఆనంద రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పట్రా నారాయణ, ఎంపీపీ సులోచన గుర్రప్ప, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరమణ, మండల ప్రధాన కార్యదర్శి నరసింహులు,మాజీ సర్పంచులు సీతాపతి, రామకృష్ణప్ప, సింగల్ విండో వైస్ చైర్మన్ విశ్వనాధ్ ,మాజీ ఉపసర్పంచ్ గంటల రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, పద్మనాభ రెడ్డి తదితరులు సుబ్బారెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహనా కార్యక్రమం



**అక్షర విజేత గోపాలపట్నం:** కేంద్ర ప్రభుత్వం గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ (జిఎస్టి) ను తగ్గిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది, అయితే కేంద్రం జిఎస్టి శ్లాబులను ఎత్తివేయడం కొన్ని వస్తువులపై ట్యాక్స్ తగ్గించడం వలన దేశ ప్రజలకు భారీగా ప్రయోజనాలు చేకూరుతాయి, ఆర్థికంగా వచ్చేలాభాలను ప్రచారం చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది,సూపర్ జిఎస్టీ -సూపర్ సేవింగ్స్ పేరిటి రాష్ట్ర వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టింది,దీనిలొ భాగంగా పశ్చిమ నియోజకవర్గం లొ ఎమ్మెల్యే గణబాబు ఆద్వర్యంలో ఆయన క్యాంపు కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు,జిఎస్టి మార్పులతొ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చేకూరె ప్రయోజనాలను, ఆర్థిక పరమైన లాభాలను కూలంకషంగా ఎమ్మెల్యే గణబాబు ప్రజలకు వివరించారు,కార్యక్రమంలో నియోజకవర్గం పరిధిలోని కూటమి నాయకులు,అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల సంతోషమే నిజమైన పండుగ

## మహిళలకు చీరలు పంపిణీ చేసిన సామజిక కార్యకర్త అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి



**అక్షర విజేత :** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో దసరా పర్వదినం సందర్భంగా చేవెళ్లలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చేవెళ్లకు చెందిన సామాజిక కార్యకర్త అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి శుక్రవారం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి మాట్లాడుతూ.మహిళలకు సంతోషం కలిగించడం ద్వారానే పండగ ఆత్మస్థారకత సాధిస్తుందని, వారిని గౌరవించడమే సమాజాభివృద్ధికి బాట వేస్తుందని అన్నారు. సమాజంలో సేవా కార్యకమాలు చేపట్టడంలో ఉన్న ఆత్మ సంతృప్తికి మరెందులో లేదని తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అత్తెల్లి భాగ్యమ్మ, భవాని, శ్రీమాన్ రెడ్డి, శ్రీనికేత్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, మౌనిక, వీహ లు పాల్గొన్నారు.

# శాంతి అహింస ద్వారానే ఏదైనా సాధించుకోవచ్చనీ నిరూపించిన మహాత్మా గాంధీ

## వెలగా వెంకట కృష్ణారావు

## టిడిపి యువ నాయకుడు.





**అక్షర విజేత కోటనందూర :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు గ్రామంలో శాంతి అహింసా విధానంలోనే మనం ఏదైనా సాధించుకోవచ్చని జిల్లా ఆర్యవైశ్య సంఘం సెక్రటరీ, ప్రముఖ వ్యాపారవేత్త టీడీపీ యువ నాయకులు వెలగా వెంకటకృష్ణారావు అన్నారు. కాకినాడ జిల్లా, కోటనందూరు లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. మహాత్మా గాంధీ, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ బ్రిటిష్ వారి కబంధ హస్తాల నుండి శాంతి, అహింసా మార్గంలోనే స్వాతంత్రాన్ని సంపాదించారని, శాంతి ద్వారానే స్వాతంత్రం సంపాదించుకొనే విషయాన్ని ప్రపంచానికి తెలియజేశారని, గాంధీ మన జాతి బిడ్డ కావడం చాలా ఆనందమని, మనమందరము ఆయన బాటలోనే కొనసాగితే ఎన్నో విజయాలు సాధించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలగా వెంకట గంగాధర రంగనాయకులు, కొల్లూరి వీరబాబు, భత్తుల వెంకన్న బాబు, బొడ్డు కన్నయ్య శెట్టి, నున్న నర్సింహమూర్తి, వెలగా నాగేశ్వరరావు, పాలూరి తాతీలు, బోనగిరి మురళి, తాటికొండ రాము, కడిమిశెట్టి నాని, వెలగా వెంకన్నబాబు, కంకిపాటి రాము, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల మన్ననలు పొందాలి

## సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎండీ మీలా మహదేవ్

## సూర్యాపేటలో జుడియో స్టోర్ ప్రారంభం



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎండీ మీలా మహదేవ్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన జుడియో స్టోర్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.పెద్దపెద్ద నగరాలలో ఏర్పాటు చేసే కార్పొరేట్ కంపెనీల స్టోర్స్ ను సూర్యాపేట జిల్లా కేంద్రంగా మారిన తర్వాత ఇక్కడ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.వివిధ నగరాలకు వెళ్లకుండా స్థానికంగా ప్రజల ముందుకే ఆయా కంపెనీల స్టోర్స్ వస్తున్నాయని అన్నారు. వినియోగదారులకు నమ్మకమైన, నాణ్యమైన సేవలను అందించాలన్నారు.జిల్లా కేంద్రంలో జుడియో స్టోర్ ను ప్రారంభించడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖులు కక్కిరేణి చంద్రశేఖర్, కోటగిరి రాధాకృష్ణ,తోట శ్యాంప్రసాద్, రాచర్ల కమలాకర్, కక్కిరేణి మోహన్, శర్మ, కొత్త ఆంజనేయులు, గజ్జల జనార్ధన్, రాచకొండ శ్రీనివాస్, ముప్పారపు నాగేశ్వరరావు, ముప్పారపు నరేందర్, డాక్టర్ తోట కిరణ్, పోతగంటి నరసింహారావు, బజ్జురి శ్రీనివాస్, జుడియో ఏరియా మేనేజర్ రాజ్ కుమార్, స్టోర్ మేనేజర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల్లో వైభవంగా ముగిసిన దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు







## అమ్మవారి శోభాయాత్ర పల్లకీ సేవలో మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి- జిల్లా లైబ్రరీ చైర్మన్ సుహాసిని రెడ్డి

## ఉత్సవమూర్తి దుర్గాదేవి మంజీర లో మార్జనం

**అక్షరవిజేత,పాపన్నపేట :** శ్రీ ఏడుపాయల వనదుర్గాభవాని మాత పుణ్యక్షేత్రంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. దుర్గాదేవి అమ్మవారి నిమజ్జనం శోభాయాత్ర పల్లకీ సేవలో నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. పది రోజులపాటు ఏడుపాయల్లోని గోకుల్ షెడ్ ఉత్సవ మండపంలో రోజుకో అలంకారంలో పూజలు అందుకున్న దుర్గాదేవి, దసరా రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో సనాతన శర్మ, ఆర్ శంకర్ శర్మ, పార్టీవ శర్మ, మురళీధర్ శర్మ, రాజేశ్వర్ శర్మ వేద బ్రాహ్మణ పండితులు, అర్చకులచే ప్రత్యేక పూజలు అందుకున్నారు. అనంతరం ఉత్సవ మండపం నుండి ఉత్సవమూర్తి దుర్గాదేవి అమ్మవారిని విశేష పూజల మధ్య పల్లకిలో చేర్చి, భారీ ఊరేగింపుతో ఏడుపాయల ఆలయ రాజగోపురానికి చేరుకుంది. హారతి,ప్రత్యేక పూజలు మధ్య మంజీరా నదిపాయలకు అమ్మవారిని తీసుకెళ్లి గుమ్మడికాయలు కోట్టి, విశేష పూజలు నిర్వహించి మంజీరా లో మార్జనం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా లైబ్రరీ చైర్మెన్ సహాసిని రెడ్డి, వివిధ పార్టీల నాయకులు, ఆలయ సిబ్బంది, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# మంత్రాలయం లో ఘనంగా కెవిపిఎస్ 28వ ఆవిర్బ దినోత్సవం





**అక్షర విజేత మంత్రాలయం :** మంత్రాలయం మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ నందు కెవిపిఎస్ మండల అధ్యక్షులు జి సురేష్ మారెప్ప అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జి జయరాజు మండల కార్యదర్శి జి అంజి కెవిపిఎస్ సీనియర్ నాయకులు బి అనిలు పాల్గొనడం జరిగింది. 28వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ముందుగా అంబేద్కర్ కి పూలమాలవేసి కెవిపిఎస్ జెండా ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెవిపిఎస్ సంగం ఏర్పడటానికి గల ముఖ్య కారణం మూడు ప్రధానమైన డిమాండ్లు ఆధారం చేసుకుని ఏర్పడిన సంఘం కెవిపిఎస్ సంఘం జస్టిస్ పున్నయ్య కమిటీ సిఫారసు మేరకు రాష్ట్ర మొత్తం గ్రామాల మొదలుకొని పట్టణాల వరకు దళితులపై జరుగుతున్న అత్యాచారాలను అంటరానితనాన్ని కులవ్యక్షతను సర్వే చేసి 1998 అక్టోబర్ 2న కెవిపిఎస్ సంఘాన్ని స్థాపించడం జరిగింది గత 28 సంవత్సరాల నుండి కెవిపిఎస్ సంఘం దళితులు పై జరుగుతున్న అత్యాచారాలను కులవ్యక్షతను అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన సంఘం కెవిపిఎస్ సంఘం అలాగే జస్టిస్ పున్నయ్య కమిటీ ప్రకారం ఎన్నో రాజ్యాంగంలోని జీవోలను చట్టప్రకారం సాధించడం జరిగింది జీవో 1235 ను సాధించడం జరిగింది అలాగే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ సాధించుకోవడం జరిగింది ఎన్నో భూ పోరాటాలు ప్రతిఘటనలు ధర్నాలు నిర్వహించి దళితుల పక్షాన్న నిలబడిన సంఘం ఏకైక సంఘం కెవిపిఎస్ సంఘం అని వారన్నారు అంతే కాకుండా డప్పు కళాకారులను సంఘం ఏర్పాటు చేసి వారికి గుర్తింపును అలాగే పెన్షన్ను సాధించిన సంఘం మన కెవిపిఎస్ సంఘం మాత్రమేననీ అన్నారు అలాగే చర్మకారులను కూడా గుర్తించి పెన్షన్ సాధించిన సంఘం కాటికాపర్ల సంఘం ఏర్పాటు చేసి ప్రభుత్వం ముందు పెద్ద పోరాటాన్ని పెట్టడం జరిగింది కాటికాపర్లను గుర్తించి నాలుగో తరగతి ఉద్యోగస్తులుగా గుర్తించాలి అలాగే 18000 జీతాన్ని ఇవ్వాలి అని అన్నారు డప్పు కళాకారులకు చర్మకారులకు కాటికాపరులకు ప్రభుత్వం ప్రయాణాలు రాయితీ ఇవ్వాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించి పెన్షన్ వయసును తగ్గించి పెన్షన్ ఆన్లైన్ విడుదల చేయాలని అన్నారు గ్రామాల్లో మూడు సెంట్లు స్థలం పట్టణాల్లో రెండు సెంట్లు స్థలాన్ని కేటాయించి ఇల్లు కట్టించి ప్రభుత్వం ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దళితులపై జరుగుతున్న అత్యాచారాలను అంటరానితనాన్ని చూపుతున్న పెత్తందారులపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకొని దళితులకు తగిన న్యాయం చేయాలని వారు అన్నారు అలాగే ఈ నెల6 తారీఖున సోమవారం కర్నూలు కలెక్టరేట్ దగ్గర కాటికాపర్ల మహాధర్నాను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కాటికాపర్ల నాయకులు ఏలియా అనుమంతు ఆంజనేయ దప్పుకళాకారుల నాయకులు తిక్కయ్య భీమన్న చర్మకారులు డేవిడ్ వీరేష్ కెవిపిఎస్ నాయకులు దేవపుత్ర ఆటో దేవ తదితరులు పాల్గొనడం జరిగింది

# కాకరాపల్లి గ్రామంలో ముగిసిన దసరా ఉత్సవాలు

## పుష్కరిణిలో హంస వాహనంపై విహరించిన దుర్గామాత....








**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం, కాకరపల్లి గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవములు అత్యంత వైభవంగా 11 రోజులు పాటు జరిగినవి. అమ్మవారిని ప్రతిష్ఠించి ప్రతిరోజు గణపతి పూజ, పంచామృతాభిషేకములు, అలంకరణ, హారతి, కుంకుమ పూజలు ఘనంగా జరగగా సాయంత్రం హెూమాలు, సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ కనకదుర్గ అమ్మవారి 11 రోజులు 11 అవతారములలో భక్తులకు దర్శనం ఇవ్వగా తన్మయత్వంతో అమ్మవారిని పూజించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. చివరి రోజు శ్రీ రాజరాజేశ్వరి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. వేలాది మంది భక్తులు వచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించి, మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ లో పాల్గొన్నారు. సాయంత్రం ఆలయ కమిటీ చైర్మన్ వాసం నాగేశ్వరరావు, పద్మ దంపతులు చండీ హెూమం లో పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. పూర్ణాహుతితో హెూమాలు ముగించారు. అనంతరం శమ్మిపూజ నిర్వహించారు. అమ్మవారు హంస వాహనంపై పుష్కరిణిలో మూడుసార్లు విహరించారు. వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమాన్ని వీక్షించి తన్మయత్వం పొందారు. అనంతరం గ్రామ పురవీధులలో అమ్మవారిని ఊరేగింపుతో దసరా ఉత్సవాలు ముగించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ సంవత్సరం దసరా మహోత్సవంలు జరగడానికి అమ్మవారి కృప అని, ఈ ఉత్సవాలలో పాల్గొని సహకరించిన భక్తులకు, విరాళాలు ఇచ్చిన భక్తులకు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, ఇరుగుపొరుగు గ్రామాల ప్రజల సహకారంతో ఈ కార్యక్రమంలు ఘనంగా చేయగలిగామని సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# నైనా ఆనందభరితంగా దసరా ఉత్సవ వేడుకలు







**అక్షర విజేత నర్సింహులపేట :** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో జిల్లాలోనే ఎక్కడ జరగని విధంగా దసరా ఉత్సవ వేడుకలను ఘనంగా గత పది సంవత్సరాల కాలం నుండి దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో దాతల సహకారంతో దసరా ఉత్సవాలను ఎంతో వైభవమేతంగా, కన్నుల పండుగగా జరుపుతూ మండల ప్రజల మన్ననలు పొందుతూ ఘనంగా దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు, గురువారం రోజు నిర్వహించిన ఈ దసరా ఉత్సవాలను కనులారా వీక్షించేందుకు మండలంలోని ప్రతి గ్రామం నుండి వందల సంఖ్యలో ప్రజలు పాల్గొనగా స్కూల్ గ్రౌండ్ కిక్కిరిసింది, రకరకాల తారాజువ్వల కాంతులతో కనులు మిరుమిట్లు గోల్పగా అమితానందం పొందినారు, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే జమ్మి పూజ, కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ పూజా కార్యక్రమానికి కపిలగిరిపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ విగ్రహాలతో మేళతాళాల మధ్య పురవీధి సేవ చేసి జమ్మి పూజ చుట్టూ తిప్పుతూ సేవతీశా రు, ఉత్సవాలలో భాగంగా , మహిళలు, బతుకమ్మ ఆటపాటలతో హెూరెత్తించారు, ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని ప్రజలతోపాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అబాల గోపాలం వరకు పాల్గొని ఆద్యంతం ప్రతి ఒక్కరు దసరా ఉత్సవాలను ఆస్వాదించారు, అనంతరం రావణ వధ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాశ్వత విగ్రహ దాత ఎర్ర వెంకటేశ్వర్లు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు గౌని యాదగిరి, ఉపాధ్యక్షులు ఆవుల మహేష్, కార్యదర్శి కాస యాకయ్య, దోమల యాక స్వామి, పైండ్ల అనిల్, కొమిరే యాక స్వామి, గౌరవ సలహాదారులు, ఎర్ర వెంకట్రాంనర్సయ్య, అనుమండ్ల వెంకటరెడ్డి, గుండాల బిక్షం, గౌరవాధ్యక్షులు, దాస రోజు నాగేశ్వర చారి, ఆకుతోట నరేష్, రేఖ అనిల్ కమిటీ సభ్యుల కొంపెల్లి నరేష్, ఎండి మై పాషా, పొన్నం సోమేశ్, శ్యామ కూరి శ్రీకాంత్, పొన్నం రఘు, నిమ్మల శ్రీను, ఎర్ర నితీష్, కడుదుల రాజు, మొదలగు వారు పాల్గొన్నారుం

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి...

అవకాశవాదులను, అవినీతిపరులను ఓడించండి.

సిపిఎం అభ్యర్థులను గెలిపించండి.

ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ, మండల అభివృద్ధి కొరకు పనిచేసే నాయకులను గెలిపించండి.

బిజెపిఏతర పార్టీలతో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తాం.

బలమైన కేంద్రాల్లో పోటీ చేస్తాం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో నిర్వహించిన పార్టీ జిల్లా కమిటీ, మండల, పట్టణ కార్యదర్శుల సంయుక్త సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశవాదులను, అవినీతిపరులను ఓడించాలన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే సిపిఎం పార్టీని గెలిపించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామిక హక్కులు, లౌకిక విలువలు, రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తుందని, మతోన్మాద రాజకీయాలు చేస్తున్న బిజెపిని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లకు బిజెపి అడ్డుపడిందని విమర్శించారు. కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బలమైన ప్రాంతాలలో సొంతంగానే పోటీ చేస్తామన్నారు. వామపక్ష పార్టీలతో అవసరమైన చోట్ల సీట్ల సర్దుబాటు ఉంటుందన్నారు. బిజెపి ఏతర పార్టీలతో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తామన్నారు. పోటీ చేయని చోట్ల ఎన్నికల్లో సర్దుబాటు, కార్యాచరణ ఎలా ఉండాలని దానిపై అక్టోబర్ 4వ తేదీన పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, నాగారపు పాండు, పారేపల్లి శేఖర్ రావు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నామవరంలో దివంగత మహానటి సావిత్రి సాంస్కృతిక కళ్యాణ వేదిక

ప్రారంభోత్సవ బ్యానర్ ను ఆవిష్కరించిన జనసేన నేత గెడ్డం బుజ్జి



**అక్షర విజేత పాయకరావుపేట :** మండలంలోని నామవరం గాంధీ నగర్ లో దివంగత మహా నటి సావిత్రి అభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యంలో సావిత్రి సాంస్కృతి క కళ్యాణ వేదిక నిర్మాణం చేపట్టినట్లు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మండలంలోని గుంటపల్లిలో తన స్వగృహం వద్ద సావిత్రి అభ్యుదయ సేవా సంఘం సభ్యులతో కలిసి బ్యానర్ ను ఆవిష్కరించారు. ఈ కళ్యాణ వేదికను నవంబర్ ఒకటవ తేదీ (శనివారం) ఉదయం 9.45 నిమిషాలకు ప్రారంభించనున్నట్లు తెలిపారు. సకల సదుపాయాలతో నిర్మించ తలపెట్టిన ఈ కళ్యాణ వేదికను నామవరం పరిసర ప్రాంతంలోని నిరుపేద కుటుంబాల పిల్లలు కళ్యాణోత్సవాలకు వినియోగిస్తారని జనసేన పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ గెడ్డం బుజ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో దివంగత మహా నటి సావిత్రి అభ్యుదయ సేవా సంఘం సభ్యులు గెడ్డం వెంకటేశ్వర గాంధీ, నాగం వెంకటలక్ష్మి, ఇసరపు తాతారావు, గదుల లోవరాజు, కొత్తపల్లి చిట్టిబాబు, పల్లి దుర్గారావు,తాకాసి రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కక్లూర్ సూపర్ ప్రీమియర్ లీగ్-2 ముగింపు: మెగా మాస్టర్స్ విజేత

**అక్షర విజేత షాద్ నగర్ :** కక్లూర్ గ్రామంలో మూడు రోజుల క్రితం ప్రారంభమైన సూపర్ ప్రీమియర్ లీగ్ %-% 2 క్రికెట్ టోర్నమెంట్ ఈ రోజు విజయవంతంగా ముగిసింది. గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో పలు జట్లు ప్రతిభ చూపగా, ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లతో అభిమానులను అలరించాయి.

**ఫలితాలు:**

మొదటి బహుమతి: మెగా మాస్టర్స్ రూ.10,000 ట్రోఫీ

రెండో బహుమతి: మెగా ఛాలెంజర్స్ రూ.5,000

ప్రధాన స్పాన్సర్స్‌గా నగరం శ్రీను (ట్రోఫీ ప్రైజ్ మనీ), కలాల్ కృష్ణ గౌడ్ ETV (జెర్సీలు టీమ్స్), పానుగంటి సురేందర్ (క్రికెట్ కిట్) సహకరించగా, కో-స్పాన్సర్స్‌గా ఏరువ మురళీధర్ రెడ్డి, మామిడి భోజి రెడ్డి, శేరి రాజు మేస్త్రీ, గుండెడ్ నరేష్ సహకారం అందించారు. కక్లూర్ గ్రామంలో మూడు రోజుల క్రితం ప్రారంభమైన సూపర్ ప్రీమియర్ లీగ్ 2 క్రికెట్ టోర్నమెంట్ ఈ రోజు విజయవంతంగా ముగిసింది. గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో పలు జట్లు ప్రతిభ చూపగా, ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లతో అభిమానులను అలరించాయి.

**ఫలితాలు:**

మొదటి బహుమతి: మెగా మాస్టర్స్ రూ.10,000 % ట్రోఫీ

రెండో బహుమతి: మెగా ఛాలెంజర్స్ రూ.5,000

ప్రధాన స్పాన్సర్స్‌గా నగరం శ్రీను (ట్రోఫీ ప్రైజ్ మనీ), కలాల్ కృష్ణ గౌడ్ (జెర్సీలు టీమ్స్), పానుగంటి సురేందర్ (క్రికెట్ కిట్)



సహకరించగా, కో-స్పాన్సర్స్‌గా ఏరువ మురళీధర్ రెడ్డి, మామిడి భోజి రెడ్డి, శేరి రాజు మేస్త్రీ, గుండెడ్ నరేష్ సహకారం అందించారు.

# పారా వాలీబాల్ వరల్డ్ కప్ కు సోముదేవపల్లి వాసి అన్నం గణేష్ ఎంపిక

అభినందించిన జనసేన నాయకులు గెడ్డం బుజ్జి



**అక్షర విజేత పాయకరావుపేట :** ఈనెల 12వ తేదీన అమెరికాలో జరగనున్న పారా వాలీబాల్ వరల్డ్ కప్ కు ఎంపికైన ఎస్.రాయవరం మండలం సోముదేవపల్లి గ్రామానికి చెందిన అన్నం గణేష్ ను నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి అభినందించారు. మండలంలోని గుంటపల్లిలో గల అభిమాన జనసేన నేత బుజ్జి గృహానికి శు క్రవారం విచ్చేసిన పారా వాలీబాల్ క్రీడాకారుడు గణేష్ ను ఆయన శాలువాతో సత్కరించి నగదు ప్రోత్సాహకం అందజేశారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ చిన్ననాటి నుంచి పారా వాలీబాల్ క్రీడలలో ఆసక్తితో శ్రమిస్తున్న గణేష్ భారత జట్టుకు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. అక్టోబర్ 12 నుంచి అమెరికలో జరిగే పారా వాలీబాల్ వరల్డ్ కప్ లో రాణించి దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షను ఆయన వ్యక్తం చేశారు. వరల్డ్ కప్ కు ఎంపికైన వాలీబాల్ క్రీడాకారుడు గణేష్ కు ప్రభుత్వం నుంచి కూడా ప్రోత్సాహం అందేలా చూస్తానని జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన యువ నాయకులు గెడ్డం ఆకాష్ బాబు,ఎస్.రాయవరం మండల యూత్ అధ్యక్షుడు లింగంపల్లి జ్యోతి కుమార్,ఆ మండల జనసేన నాయకులు టి.అరవింద్ ,వినోద్ రాయల్స్ ,మాలేం రాజు ,వీసం సాయి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు

# బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్





**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్దశంకరంపేట్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మురళి పంతులు పెద్దశంకరంపేట్ పట్టణానికి చెందిన వార్డు మెంబర్లు వారి అనుచరులు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నియోజకవర్గ అభివృద్ధి నిరంతరం కృషి చేస్తు ఎల్లవేళ సమస్యల పట్ల స్పందించడం చూసి వారు చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై ఈరోజు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో దసరా శుభ సందర్భంగా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది

**అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ**

మురళి పంతులు గతంలో మా నాన్న స్వర్గీయ పట్లోళ్ల కిష్టారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వారి తండ్రి కూడా కాంగ్రెస్ పార్టీ తోనే పని చేశారని ఎమ్మెల్యే గుర్తు చేశారు శంకరంపేట మండలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను అందరిని అడిగి వారి కోరిక మేరకు మురళి పంతులు ని కాంగ్రెస్ పార్టీలో కి మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి ఎంతో మేలు జరుగుతుందని మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల కోరిక మేరకే ఈరోజు మురళీ పంతులు ని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు మురళి పంతులు పైన అనేకమంది అనేక రకాలుగా మాట్లాడుతున్నారని వారు ఎక్కడైనా తప్పు చేస్తే నేను కూడా సహించేది లేదు ప్రభుత్వ భూమిని ఎక్కడైనా కబ్జా చేస్తే వారు సొంత నా పార్టీవారైనా సరే ఎవరైనా సరే నేను ఎప్పుడు ఎవ్వరిని ప్రోత్సహించను అని ఎమ్మెల్యే అన్నారు మురళి పంతులు ఆధ్వర్యంలో ఇంకా భారీ చేరికలు ఉంటాయని శంకరంపేట్ మండలంలో పెద్ద ఎత్తున సభ పెట్టి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ అగ్ర నాయకులను వీలైతే పిసిసి అధ్యక్షులను పిలిచి పెద్ద ఎత్తున చేరికల కార్యక్రమం ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు

**అనంతరం మురళి పంతులు మాట్లాడుతూ**

గత 10 సంవత్సరాలుగా బి ఆర్ ఎస్ పార్టీ కోసం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కోసం ఎంతో కష్టపడి పనిచేశాను నా కష్టాన్ని గుర్తించలేకపోయారు మురళీ పంతులు అవేదన వ్యక్తం చేశారు నాపై కావలనే కొంతమంది కక్ష కట్టి దుష్ప్రచారం చేస్తున్నారని నేను ప్రభుత్వ భూమినీ కబ్జా చేసినట్టు నాపై నిందలు వేస్తున్నారని కానీ నేను ఎక్కడ ఒక గుంట కూడా ప్రభుత్వ భూమిని కబ్జా చేయలేదని ఎక్కడైనా కబ్జా చేసినట్టు నిరూపిస్తే నా సొంత పట్టా భూమిని ప్రభుత్వనికి ఇస్తానని మురళి పంతులు అన్నారు నా పై నమ్మకం ఉంచి నన్ను పార్టీ లో చేర్చుకున్నందుకు పార్టీ అభివృద్ధికై అహర్నిశలు కష్టపడి పనిచేస్తనాని అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పాయకరావుపేట విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమత్తు పనులు

పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**అక్షర విజేత పాయకరావుపేట :** ఇక్కడ గల 132 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ లో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు 33 కేవిఎ మరమ్మత్తు పనుల కారణంగా మండలంలోని పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలిగే వీలున్నదని అనకాపల్లి ఏపీఈపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలియచేసారు. ఇక్కడ గల 33/11కెవి లో మరమత్తు పనుల కారణంగా మండలంలోని సత్యవరం,శ్రీరాంపురంలలో గల 33/11కెవి సబ్ స్టేషన్ లకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగే అవకాశం ఉన్నదన్నారు. ఇందులో మండలంలోని మంగవరం, సత్యవరం, పెంటకోట, పెద్దిరాజుపాలెం, గోపాలపట్నం,ఆరాట్లకోట, కుమారపురం, వెంకటనగరం,రాజానగరం,పాల్మణపేట, రత్నయ్యపేట,కోర్లయ్యపేట,ఈదటం,చిన్న కండిపూడి, పెద్ద కండిపూడి, రాజగోపాలపురం, శ్రీరాంపురం, కేశవరం, రాజవరం, గజపతినగరం, పెదరామభద్రపురం పాల్తెరు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగవచ్చుని తెలియజేశారు. కారణంగా ఈ ఒక్కరోజు వ్యవసాయ మోటార్లకు (బోర్లు) విద్యుత్ సరఫరా సమయాలను మార్పు చేస్తూ ఉదయం 4:00 నుండి 9:00వరకు,మధ్యాహ్నం 01:00 నుండి 05:00 వరకు విద్యుత్ సరఫరా చేస్తారని అనకాపల్లి ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్ ద్వారా తెలియచేసారు

# పొద్దు తిరుగుడు విత్తనాలను అసలు ఎలా తినాలి..? ఏ సమయంలో తింటే మంచిది..? వీటితో కలిగే లాభాలు ఏమిటి..?

సాయంత్రం సమయంలో చాలా మంది చిరుతిళ్లను తినేందుకు ఆసక్తిని చూపిస్తుంటారు. బయట రహదారుల పక్కన బండ్లపై లేదా ఫుడ్ కోర్టులు వంటి వాటిల్లో సమోసాలు, బజ్జీలు, పునుగులతోపాటు బేకరీలలో వివిధ రకాల ఆహారాలను సాయంత్రం సమయంలో స్నాక్స్ లా తింటుంటారు. అయితే ఇవి మన ఆరోగ్యానికి ఎంతో హాని చేస్తాయి. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. డయాబెటిస్, గుండె జబ్బులు వచ్చేలా చేస్తాయి. కనుక ఈ ఆహారాలను తినకూడదు. సాయంత్రం సమయంలో ఆకలి అయితే ఆరోగ్యవంతమైన స్నాక్స్‌ను తినాల్సి ఉంటుంది. ఇవి ఆకలిని తీర్చడమే కాదు, మనకు పోషకాలను, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఇక అలాంటి ఆరోగ్యవంతమైన స్నాక్స్‌లో పొద్దు తిరుగుడు విత్తనాలు కూడా ఒకటి. చాలా మంది వీటిని తినేందుకు అంతగా ఇష్టపడరు. కానీ ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

### హైబీపీ తగ్గేందుకు..

పొద్దు తిరుగుడు విత్తనాల్లో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులతోపాటు ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. అందువల్ల ఈ విత్తనాలను తింటే మెదడు పనితీరు మెరుగు పడుతుంది. కణాల నిర్మాణం సరిగ్గా జరుగుతుంది. అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు. ఈ కొవ్వులతోపాటు ఈ విత్తనాల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండెకు ఎంతో మేలు చేస్తాయి. ఇవి మన శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రణలో ఉంచుతాయి. బీపీ తగ్గేలా చేస్తాయి. ఈ విత్తనాల్లో ఉండే మెగ్నిషియం గుండె వేగంగా కొట్టుకోవడాన్ని తగ్గిస్తుంది. దీంతో హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఈ విత్తనాల్లో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఇ, ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి శరీర కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్ ప్రభావాన్ని తగ్గిస్తాయి. దీని వల్ల శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గుతాయి. దీంతో క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

### డయాబెటిస్ ఉన్నవారికి..

పొద్దు తిరుగుడు విత్తనాలను తినడం వల్ల షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ఈ విత్తనాల్లో ఉండే ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వుల కారణంగా మనం తినే ఆహారాల్లో ఉండే పిండి పదార్థాలు రక్తంలో గ్లూకోజ్‌గా నెమ్మదిగా మారుతాయి. దీని వల్ల షుగర్ లెవల్స్ అమాంతం పెరగకుండా ఉంటాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. ఈ విత్తనాల్లో జింక్, సెలీనియం, విటమిన్ ఇ అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీని వల్ల శరీరం ఇన్ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాలు రాకుండా ఉంటాయి. ఈ విత్తనాల్లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. ఈ విత్తనాల్లో వృక్ష సంబంధ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కనుక నాన్ వెజ్ తినని వారికి ఈ విత్తనాలను చక్కని ఆహారంగా చెప్పవచ్చు. ఈ విత్తనాలను తింటే ప్రోటీన్లు లభించి శరీరానికి శక్తి అందుతుంది. ఉత్సాహంగా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. బద్దకం పోతుంది. నీరసం, అలసట తగ్గిపోతాయి.

### ఎలా తినాలి..?



గుప్పెడు పొద్దు తిరుగుడు విత్తనాలను తింటే సుమారుగా 165 క్యాలరీల శక్తి లభిస్తుంది. ప్రోటీన్లు 5.5 గ్రాములు, కొవ్వులు 14.4 గ్రాములు, పిండి పదార్థాలు 6.5 గ్రాములు, ఫైబర్ 3 గ్రాములు ఉంటాయి. అలాగే విటమిన్ ఇ, మెగ్నిషియం, సెలీనియం, జింక్, కాపర్ కూడా ఈ విత్తనాల్లో అధిక మొత్తాల్లో ఉంటాయి. పొద్దు తిరుగుడు విత్తనాలను గుప్పెడు మోతాదులో తినవచ్చు. అధికంగా తింటే వికారం, వాంతికి వచ్చినట్లు అనిపించడం, పొట్టలో అసౌకర్యంగా ఉండడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ విత్తనాలను నేరుగా తింటే వికారంగా అనిపిస్తుంది. కనుక పెనంపై కాస్త వేయించి తింటే మంచిది. పొద్దు తిరుగుడు విత్తనాలను సాయంత్రం సమయంలో స్నాక్స్‌లా తినవచ్చు. లేదా రాత్రి నిద్రకు ముందు తినవచ్చు. ఉదయం వ్యాయామం చేసిన తరువాత కూడా తినవచ్చు. ఇలా ఈ విత్తనాలను రోజూ తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# రీసర్వే ప్రాజెక్ట్ ఫేజ్ 3 లో భాగం గా పోరాం గ్రామంలో అవగాహన ర్యాలీ






**అక్షర విజేత మెంటాడ:** మండలంని పోరాం గ్రామంలో రీ సర్వే ప్రాజెక్టు తేజ్ త్రీ లో భాగంగా గ్రామ సభ మరి అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈరోజు (శుక్రవారం) నుండి గ్రౌండ్ త్రుతింగ్ మొదలగునవి పెట్టమని తెలియజేయడమైనది. ఈ గ్రామ సభలో రైతులు స్వచ్ఛందంగా రీ సర్వ్ చేయించుకొని రెవెన్యూ సమస్యలను అధిగమించాలని తహశీల్దార్ అరుణ కుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ , మండల సర్వేయర్ మరియు గ్రామ రైతులు పెద్దలు హాజరయ్యారు

# బతుకమ్మపై సర్కారు శీతకన్ను



సోయిలేని కాంగ్రెస్ పాలనలో బతుకమ్మ తీరు మారింది. స్వరాష్ట్ర ఉద్యమానికి నేపథ్యంలా నిలిచిన ప్రజల పండుగ అయిన బతుకమ్మకు ఆదరణ కరువై కళ తప్పుతున్నది. ఉమ్మడి రాష్ట్రంలో తిరుగుబాటు బావుటాలా ఎగిసిన బతుకమ్మ, కేసీఆర్ పాలనలో కీర్తి బావుటలా విలసిల్లిన బతుకమ్మ, కాంగ్రెస్ పుణ్యమా అని స్వరాష్ట్రంలో అనాదరణకు గురవుతున్నది. మార్పు పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులు చిన్న గా చిహ్నాల మార్పుతో మొదలుపెట్టి ఏకంగా తెలంగాణ తల్లినే మార్చే శారు. అమ్మ చేతిలో బతుకమ్మను మాయం చేశారు. ఇవీ తెలంగాణ తల్లి పట్ల, ఆ తల్లి గుండెల్లో నెలకొన్న బతుకమ్మ పట్ల వారికున్న భక్తిశ్రద్ధలు. ఇప్పుడు బతుకమ్మపైనే శీతకన్ను వేసి ప్రజల సెంటిమెంటుతో ఆటాడుకుంటున్నారు. కాంగ్రెస్ పాలనలో బతుకమ్మ కష్టాలు అన్నీఇన్నీ కావు. సంబురాలు జరిపేందుకు పంచాయతీలకు ఇచ్చే నిధులకు మొం డిచేయి చూపింది సర్కారు. బతుకమ్మ అంటేనే గుర్తొచ్చే చీరల పంపిణీకి రెండో ఏడాదీ ఎగనామం పెట్టింది. 60 లక్షల మందికి ఒక్కొక్కరికి ఒకటి కాదు, రెండు ఇస్తాం.. 1.2 కోట్ల చీరలు వస్తున్నాయని ఊరించిన సర్కారు చివరకు ఒక్కటీ ఇవ్వకుండా చేతులెత్తేసింది. ఆడపడుచు ల ఆశలపై నీళ్లు గుమ్మరించింది. అటు కాంగ్రెస్ మార్కు కరెంటు కష్టాలతో సద్దుల బతుకమ్మకు కూడా సెల్‌ఫోన్ వెలుగులే దిక్కయ్యాయి. బతుకమ్మను రాష్ట్ర ఉత్సవంగా గుర్తించేందుకూ కాంగ్రెస్ సర్కారుకు మనసు రాలేదు. ప్రజల పండుగ అంటున్నారు మరి ప్రజలే జరుపుకోవాలి అన్నట్టుగా చేతులు ముడుచుకుని కూర్చున్నది. హైదరాబాద్‌లో ఘనంగా పండుగ జరుపుకొనే సంప్రదాయాన్ని అటకెక్కించింది. పండుగ సందర్భంగా గుర్తుంచుకునే గొప్ప కార్యక్రమం ఏదీ సర్కారు చేపట్టకపోవడం కొట్టొచ్చినట్టు కనిపించింది. నగర కూడళ్లలో కళావిహీనమైన రబ్బరు ట్యూబుల బతుకమ్మలు పేర్చి తన కళాపోషణను చాటుకున్నది. నగర వీధులను హోరెత్తించే బతుకమ్మను సరూర్‌నగర్ స్టేడియంలోకి నెట్టేసి ఇంతే సంగతులు అనిపించింది. ఓ వెయ్యిమంది అక్కడ బతుకమ్మ ఆడితే ఇదే ప్రపంచ రికార్డు అని టాంటాం వేసుకుంటున్నది. ఆ మాత్రానికే మురిసిపోతే ఎలా? హనుమకొండ వేయిస్తంభాల గుడి, పద్మాక్షి గుట్ట, కరీంనగర్ సర్కస్ గ్రౌండు, మానేరు తీరం, సిద్దిపేట కోమటిచెరువు గట్టున జరిగిన బతుకమ్మల్లో వేలాదిగా పాల్గొన్న బతుకమ్మల రికార్డు ఎక్కడికి పోవాలి? ఉద్యమకాలంలో, స్వరాష్ట్ర సాధన తర్వాత నెక్లెస్ రోడ్డును అలంకరించిన బతుకమ్మ ఏమైపోవాలి? పండుగ గురించి సర్కారు పెద్దలు, పాలకపక్షీయులు చేసిన వ్యాఖ్యలు కొన్ని గందరగోళానికి దారితీస్తే మరికొందరు ఒక్కొక్కరు ఒక్కో రకం పేర్లతో నవ్వు తెప్పించారు. ఒకరు ఇది గిరిజనుల పండుగ అని సరికొత్త భాష్యం చెప్పారు. మరొకరు జానపద నృత్యమని రాగాలు తీశారు. అసలు బతుకమ్మ ఆత్మను మాత్రం కాంగ్రెస్ సర్కారు పట్టుకోలేదు, ఆ మాటకు వస్తే పట్టించుకోలేదు. 'జై తెలంగాణ' అనేందుకు నోరు రాని ముఖ్యమంత్రి, 'సజ్జల' బతుకమ్మకు, సద్దుల బతుకమ్మకు తేడా తెలియని మంత్రుల పరిపాలనలో బతుకమ్మ ఆగమాగం కాక ఏమవుతుంది? తల్లి తెలంగాణ నగలు వలిచినోళ్లు బతుకమ్మను నిరాదరణకు గురిచేయడంలో ఆశ్చర్యం ఏముంది? అందుకే బతుకమ్మ వేదికలు సర్కారు వ్యతిరేక నినాదాలతో ప్రతిధ్వనించాయి.

## అమ్మకాల ఒత్తిడితో మళ్లీ నష్టాల్లోకి జారుకున్న మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప నష్టాల్లో ముగిశాయి. రూపాయి పతనంతో పాటు అమ్మకాల ఒత్తిడితో సూచీలు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా మెటల్, పీఎస్‌యూలో అమ్మకాలు కనిపించాయి. అదే సమయంలో చివరి సెషన్‌లో సూచీలు అమ్మకాలతో పతనమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 78,707.37 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 78,877.36 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 78,397.79కి తగ్గింది. చివరకు 67.30 పాయింట్ల నష్టంతో 78,472.87 వద్ద ముగిసింది. నిఫ్టీ 25.80 పాయింట్లు తగ్గి.. 23,727.65 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,907 షేర్లు లాభాల్లో సాగగా.. మరో 1,926 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో పవర్ గ్రిడ్ కార్ప్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, టైటాన్ కంపెనీ, ఎస్‌బీఐ నష్టాల్లో కొనసాగాయి. టాటా మోటార్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఐషర్ మోటార్స్, బీపీసీఎల్, ఐటీసీ లాభాల్లో కొనసాగాయి. సెక్టార్లలో ఆటో, ఎఫ్ఎంసీజీ, ఆయిల్, గ్యాస్ రంగాల షేర్లలో కొనుగోళ్లు కనిపించాయి. ఐటీ, మీడియా, మెటల్, పీఎస్‌యూ బ్యాంక్‌లలో భారీగా అమ్మకాలు కనిపించాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగియగా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.3 శాతం పెరిగింది. ఇక క్రిస్మస్ సందర్భంగా బుధవారం స్టాక్ మార్కెట్లు మూతపడనున్నాయి. గురువారం మళ్లీ యథావిధిగా కొనసాగనున్నాయి.

## నిస్సాన్, హోండా ఒక్క గూటికి
## ఎంవోయూ కుదుర్చుకున్న జపాన్ కంపెనీలు




జపాన్‌కు చెందిన ప్రముఖ ఆటో రంగ సంస్థలు హోండా, నిస్సాన్ ఒక్కటవుతున్నాయి. తాజాగా ఇరు కంపెనీలు ఓ అవగాహన ఒప్పందాన్ని (ఎంవోయూ) కుదుర్చుకున్నాయి. ఈ రెండింటి కలయికతో ఏర్పడబోయే కొత్త సంస్థ.. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆటో రంగ సంస్థ కానున్నది. వాహన అమ్మకాలపరంగా టయోటా, ఫోక్స్‌వాగన్‌ల తర్వాత హోండా-నిస్సాన్‌ల కంపెనీయే నిలువబోతున్నది. ప్రస్తుతం మూడో స్థానంలో హ్యుందాయ్-కియా గ్రూప్ ఉన్నది. 2026 ఆగస్టుకల్లా ఈ విలీనం పూర్తికావచ్చున్న అంచనాలున్నాయి. కాగా, ఈ మెగా విలీనంలో మిట్సుబిషి మోటర్స్ కూడా భాగం కాబోతున్నది. ఈ మేరకు టోక్యోలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో స్పష్టమైన సంకేతాలొచ్చాయి. మిట్సుబిషిలో నిస్సాన్‌కు మెజారిటీ వాటా ఉన్న విషయం తెలిసిందే. చైనా, అమెరికా మార్కెట్లలో అమ్మకాల క్షీణత నేపథ్యంలో హోండా, నిస్సాన్‌లు విలీనానికి సిద్ధపడడం ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది. ఇప్పటికే ఉద్యోగ, ఉత్పత్తిలో కోతలకూ ప్లాన్ వేశాయి.

## మళ్లీ రూపాయి డౌన్
### 7 పైసలు దిగజారి 85.11 వద్దకు పతనం




దేశీయ కరెన్సీ రూపాయి విలువ మళ్లీ పడిపోయింది. గత వారం ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారిన రూపీ.. ఆ తర్వాత బాగానే కోలుకున్నట్టు కనిపించింది. కానీ సోమవారం తిరిగి నష్టాల్లోకి జారుకున్నది. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్సేంజ్ వద్ద డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 7 పైసలు క్షీణించి 85.11 వద్ద ముగిసింది. శుక్రవారం 9 పైసలు కోలుకోగా.. అంతకుముందు రోజు గురువారం 19 పైసలు కోల్పోయి మునుపెన్నడూ లేనివిధంగా తొలిసారి 85.13 వద్దకు మారకపు విలువ పతనం కావడం గమనార్హం. ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వచ్చే ఏడాది వడ్డీరేట్ల కోతల్ని తగ్గిస్తామని ప్రకటించిన దగ్గర్నుంచి ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్లకు డిమాండ్ మరింతగా పెరిగింది. దేశీయంగానూ దిగుమతిదారుల నుంచి డాలర్లకు పెద్ద ఎత్తున ఆదరణ కనిపిస్తున్నది. ఫలితంగా డాలర్ ముందు రూపాయి ఏమాత్రం నిలువలేకపోతున్నదని ఫారెక్స్ ట్రేడర్లు చెప్తున్నారు. అలాగే భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు, గ్లోబల్ మార్కెట్‌లో పెరుగుతున్న ముడి చమురు ధరలు కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయంటూ తాజా ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. నిజానికి ఉదయం 85.02 వద్దే మొదలైనా.. ఆఖర్లో మాత్రం ఇంకా రూపీ నేలచూపులు చూసింది.

## లక్ష కోట్ల డాలర్లు దాటిన ఎఫ్‌డీఐ
## పెట్టుబడులు ఈ దేశం నుంచే టాప్ ఇన్వెస్ట్ మెంట్




పరిశ్రమలు, అభివృద్ధికి పెట్టుబడులు అవసరం. ప్రత్యేకించి మౌలిక వసతుల కల్పనకు పెట్టుబడులు కావాలి. దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రారంభించిన తర్వాత విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్డీఐ)లకు అనుమతించారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 2000 ఏప్రిల్ నుంచి ఈ ఏడాది సెప్టెంబర్ వరకూ లక్ష కోట్ల డాలర్ల మార్కును దాటాయి. తద్వారా గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా భారత్ నిలిచింది. 2000 ఏప్రిల్ నుంచి ఈ ఏడాది సెప్టెంబర్ వరకూ 1,09,219 మిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐ పెట్టుబడులు వచ్చాయి. వాటిల్లో ఈక్విటీ ఇన్వెస్ట్ మెంట్లు రు.45.96 లక్షల కోట్లు (708.65 బిలియన్ డాలర్లు). మొత్తం ఎఫ్‌డీఐ పెట్టుబడుల్లో 69 శాతం పెట్టుబడులు 2014 ఏప్రిల్ %-% 2024 సెప్టెంబర్ మధ్య కాలంలో వచ్చినవే. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగంలో ఎఫ్‌డీఐ పెట్టుబడులు 26 శాతం పెరిగి 42.1 బిలియన్ డాలర్లకు చేరాయి. నాన్ డెట్ ఫైనాన్సియల్ రీసోర్సెస్ రూపంలో ఎఫ్‌డీఐ పెట్టుబడుల గ్రోత్ పెరిగింది. వీటి ద్వారా టెక్నాలజీ బదిలీ, ఉద్యోగ అవకాశాల కల్పన పెరిగింది. ఈ ఏడాది సెప్టెంబర్ త్రైమాసికంలో మొత్తం 19.81 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐ పెట్టుబడులు వస్తే వాటిల్లో 13.61 బిలియన్ డాలర్లు ఈక్విటీ పెట్టుబడులే కావడం గమనార్హం. ఎఫ్‌డీఐ పెట్టుబడుల్లో మారిషస్ నుంచి 25 శాతం పెట్టుబడులు వచ్చాయి. 2000 ఏప్రిల్ %-% సెప్టెంబర్ 2024 మధ్య మారిషస్ ద్వారా 177 బిలియన్ డాలర్ల పెట్టుబడులు భారత్ లోకి వచ్చాయి. రెండో స్థానంలో సింగపూర్ నిలిచింది. మొత్తం ఎఫ్‌డీఐ పెట్టుబడుల్లో 167.5 బిలియన్ డాలర్లతో సింగపూర్ వాటా 24 శాతం ఉంటుంది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగంలో మారిషస్ ను దాటేసిన సింగపూర్ 7.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులను భారత్ కు తరలించింది. భారత్ తో మారిషస్, సింగపూర్ ప్రభుత్వాలకు అనుకూల పన్ను ఒప్పందాలు ఉండటం దీనికి మరో కారణం.

## దేశీయ స్టాక్ మార్కెట్‌లో భారీగా పెరిగిన ఇన్వెస్టర్లు
## 39 రెట్లు డీమ్యాట్ అకౌంట్లు పెరిగాయన్న ఎస్‌బీఐ రిపోర్ట్




దేశీయ స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్టర్ల సంఖ్య పెరుగుతూ వస్తున్నది. దాంతో డీమ్యాట్ అకౌంట్ల సంఖ్య గణనీయంగా పెరగడాన్ని బట్టి తెలుస్తున్నది. గత పదేళ్లలో కొత్త డీమ్యాట్ అకౌంట్ల సంఖ్య 39 రెట్లు పెరిగిందని ఎస్‌బీఐ నివేదిక పేర్కొంది. 2014లో దేశంలో 10లక్షల డీమ్యాట్ అకౌంట్లు తెరువగా.. 2024 అక్టోబర్ నాటికి రికార్డు స్థాయిలో 3.91కోట్లకు చేరింది. ఈ ఏడాది కొత్త డీమ్యాట్ ఖాతాల సంఖ్య నాలుగు కోట్లు దాటుతుందని అంచనా. 2021 క్యాలెండర్ ఇయర్ నుంచి ఏటా దాదాపు మూడుకోట్లకుపైగానే డీమ్యాట్ ఖాతాలు ఓపెన్ అవుతున్నాయని.. అంటే ఏటా పెద్ద సంఖ్యలో ఇన్వెస్టర్లు స్టాక్ మార్కెట్‌లోకి చేరుతున్నట్లుగా నివేదిక పేర్కొంది. 2013-14లో 2.20 కోట్లుగా ఉన్న డీమ్యాట్ ఖాతాల సంఖ్య 2023-24 ఆర్థిక సంవత్సరం నాటికి 15 కోట్లు దాటుతుందని నివేదిక తెలిపింది. ఇందులో ఎన్ఎస్ఈ ఇన్వెస్టర్ల సంఖ్య 9.2 కోట్లు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు డీమ్యాట్ ఖాతాల సంఖ్య 17.76 కోట్లకు పెరిగింది.

**ఆరు రెట్లు పెరిగిన ఎన్ఎస్ఈ మార్కెట్ క్యాపిటల్..**

మార్కెట్‌లో ఇన్వెస్టర్ల సంఖ్య పెరగడంతో 2013-14 ఆర్థిక సంవత్సరం నుంచి నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (%చీూజు%) మార్కెట్ క్యాపిటల్ ఆరు రెట్లు పెరిగింది. 2013-24లో ఎన్ఎస్ఈ మార్కెట్ క్యాపిటల్ రూ.73,000 కోట్లు కాగా.. 2024-25 నాటికి అది రూ.441 లక్షల కోట్లకు పెరిగింది. ఎన్ఎస్ఈలో ఒక్కో ఇన్వెస్టర్ సగటు పెట్టుబడి ఒకటిన్నర రెట్లు పెరిగింది. 2013-14లో ప్రతి పెట్టుబడిదారుడు సగటున రూ.19,460 పెట్టుబడి పెట్టగా.. ఇప్పుడు అది 2024-25లో రూ.30,742కి ఎగిసింది. 2013-14 నుంచి 2024-25 అక్టోబర్ వరకు రైట్స్ ఇష్యూ, ఐపీఓ, ఇతర అంశాల ద్వారా 10 రెట్లు అధికంగా నిధులు సమీకరించారు. 2014లో ఇది రూ.12,008 కోట్లు కాగా, ఈ ఏడాది అక్టోబర్ నాటికి రూ.1.21 లక్షల కోట్లకు పెరిగింది. 2013-14లో మొత్తం 56 ఇష్యూలు జారీ చేయగా, ఇప్పుడు వాటి సంఖ్య 302కి పెరిగింది. వెస్ట్రన్ స్టేట్స్ అత్యధిక మూలధనాన్ని (54శాతం) సేకరించాయి. ఉత్తర భారతదేశానికి చెందిన కంపెనీలు 23.18శాతం మొత్తాన్ని సమీకరించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు మొత్తం 4.85 కోట్ల కొత్త సిప్ ఖాతాలు తెరవగా.. 2017-18లో వారి సంఖ్య 1.16 కోట్లుగా ఉంది. ఈ కాలంలో సిప్ ద్వారా పెట్టుబడి పెట్టిన మొత్తం 2017-18లో రూ.67,000 కోట్ల నుంచి రూ.1.85 లక్షల కోట్లకు చేరింది.

## ఎట్టకేలకు లాభాలు.. కోలుకున్న స్టాక్ మార్కెట్లు



### సెన్సెక్స్ 499, నిఫ్టీ 166 పాయింట్లు వృద్ధి

దేశీయ స్టాక్ మార్కెట్లు ఎట్టకేలకు కోలుకున్నాయి. గత వారం మొత్తంగా నష్టాల్లోనే కొట్టుమిట్టాడిన సూచీలు.. ఈ వారాన్ని లాభాలతో ప్రారంభించాయి. సోమవారం ఉదయం ఆరంభం నుంచే మదుపరులు పెట్టుబడులకు పెద్దపీట వేశారు. దీంతో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రధాన సూచీ సెన్సెక్స్ 498.58 పాయింట్లు లేదా 0.64 శాతం పుంజుకొని 78,540.17 వద్ద ముగిసింది. ఒకానొక దశలో 876.53 పాయింట్లు ఎగబాకింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ కూడా 165.95 పాయింట్లు లేదా 0.70 శాతం ఎగిసి 23,753.45 వద్ద స్థిరపడింది. దీంతో 5 రోజుల వరుస నష్టాలకు తెరపడినైట్టెంది.

**మెరిసిన బ్యాంకింగ్ షేర్లు**

బ్యాంకింగ్ రంగ షేర్లు మెరిశాయి. మదుపరులను అమితంగా ఆకట్టుకోవడంతో ఈ ఇండీసెస్ 1 శాతం పెరిగింది. మెటల్, చమురు-గ్యాస్ రంగాల షేర్లూ ఎగిశాయి.

**శనివారమైనా.. బడ్జెట్ రోజున ట్రేడింగ్**

వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. అయితే ఇది శనివారం అవుతున్నది. సాధారణంగా శని, ఆదివారం దేశీయ స్టాక్ మార్కెట్లకు సెలవు దినాలు. కానీ ఫిబ్రవరి 1 శనివారమైనా.. దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన వార్షిక బడ్జెట్ ప్రకటించనుండటంతో ఆ రోజున మార్కెట్లు ఎప్పట్లాగే ట్రేడ్ అవుతాయని అటు బీఎస్ఈ, ఇటు ఎన్ఎస్ఈ వర్గాలు సోమవారం స్పష్టం చేశాయి. ఉదయం 9:15 నుంచి మధ్యాహ్నం 3:30 వరకు ట్రేడింగ్ ఉంటుందని ఓ సర్క్యులర్‌లో పేర్కొన్నాయి. కాగా, గతంలో 2015 ఫిబ్రవరి 28, 2020 ఫిబ్రవరి 1ల్లో కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రకటించనప్పుడూ అవి శనివారాలే. అయినా మార్కెట్లు నడిచాయి. 2001లో కేంద్ర బడ్జెట్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే సమయం సాయంత్రం 5 గంటల నుంచి ఉదయం 11 గంటలకు మారిన దగ్గర్నుంచి స్టాక్ మార్కెట్లు బడ్జెట్ ఏ రోజైతే ఆ రోజు తప్పక ట్రేడింగ్‌ను జరుపుతూ వస్తున్నాయి.

## భారీ లాభాలతో మొదలైన స్టాక్ మార్కెట్లు.. ఇవే టాప్ 5 స్టాక్స్



దేశీయ స్టాక్ మార్కెట్లు గత వారం భారీ పతనం తర్వాత, మార్కెట్ కొంత స్థిరత్వాన్ని ఆశించింది. ఈ క్రమంలో సోమవారం (డిసెంబర్ 23) గ్లోబల్ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల సంకేతాల నేపథ్యంలో బలమైన ప్రారంభంతో మొదలైంది. ఈ నేపథ్యంలో ఉదయం 9.30 గంటల సమయానికి %దీూజు% సెన్సెక్స్ 526.78 పాయింట్లు పెరిగి 78,568.37 స్థాయిలో ఉండగా, నిఫ్టీ 50 ఇండెక్స్ 146.50 పాయింట్లు పుంజుకుని 23,734 పరిధిలో ఉంది. ఇదే సమయంలో బ్యాంక్ నిఫ్టీ 491 పాయింట్లు పెరుగగా, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 60 పాయింట్లు లాభపడి 59,943 పరిధిలోకి చేరింది.

**ఇవే టాప్ 5 స్టాక్స్...**

ఈ క్రమంలో మెటల్, ఎన్‌బీఎఫ్‌సీ షేర్ల పెరుగుదల నుంచి మార్కెట్‌కు మద్దతు లభిస్తోంది. గ్యాస్ స్టాక్‌లు, బీమా షేర్లలో స్వల్ప బలహీనత నెలకొంది. మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు కూడా మంచి వృద్ధిని నమోదు చేశాయి. ఈ క్రమంలో శ్రీరామ్ ఫైనాన్స్, %జీూఔ% స్టీల్, %ఎణఖీజ% బ్యాంక్, ట్రెంట్, భారతి ఎయిర్‌టెల్ కంపెనీల షేర్లు టాప్ 5 లాభాలలో ఉండగా, %హదీ×% లైఫ్ ఇన్సూరెన్స్, సిప్లా, హీరో మోటోకార్ప్, అపోలో హాస్పిటల్, %చీూజ% సంస్థల స్టాక్స్ టాప్ 5 నష్టాల్లో ఉన్నాయి. దీంతో మదుపర్లు కొన్ని నిమిషాల వ్యవధిలోనే కొన్ని లక్షల కోట్ల రూపాయలు సంపాదించారు.

**ఈ కంపెనీల షేర్లు కూడా..**

ఆటో షేరు ధర ఈరోజు మంచి డిమాండ్‌లో ఉంది. దీని ఒక్కో షేరు ఇంట్రాడేలో గరిష్ఠంగా రూ.1,725ను తాకింది. ఎన్‌సీడీల ద్వారా రూ. 2,000 కోట్లను సేకరించే ప్రణాళికల నేపథ్యంలో పిరమల్ ఎంటర్‌ప్రైజెస్ 2.7% పెరిగింది. పిరమల్ ఎంటర్‌ప్రైజెస్ రూ. 2,000 కోట్ల విలువైన సురక్షితమైన నాన్-కన్వర్టబుల్ డిబెంచర్లను జారీ చేయాలని యోచిస్తోంది. అజిలస్ డయాగ్నోస్టిక్స్‌లో 7.61 వాటాను కొనుగోలు చేసిన తర్వాత ఫోర్టిస్ హెల్త్‌కేర్ దాదాపు 1.5% పడిపోయింది. ఫోర్టిస్ హెల్త్‌కేర్ అజిలస్ డయాగ్నోస్టిక్స్‌లో 7.61 శాతం ఈక్విటీ వాటాను రూ.429 కోట్లకు కొనుగోలు చేసింది. ఆర్టిలరీ గన్‌ల కోసం రూ. 7,629 కోట్ల ఒప్పందంపై సంతకం చేయడంతో లార్సెన్ %ఱ% టూబ్రో 1.6% పెరిగింది.

**ది ఇండియా సిమెంట్స్ షేర్లు జూమ్...**

ది ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ కొనుగోలుకు కాంపిటీషన్ కమీషన్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపిన తర్వాత సోమవారం ట్రేడింగ్ సెషన్‌లో ఇండియా సిమెంట్స్ షేర్ ధర 11% పెరిగి కొత్త 52 వారాల గరిష్ట స్థాయికి చేరుకుంది. ప్రతిపాదిత ఏర్పాటులో అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ ప్రమోటర్లు, ప్రమోటర్ గ్రూప్ సభ్యుల నుంచి ది ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో 32.72 శాతాన్ని కొనుగోలు చేయడంతోపాటు 26% వరకు కొనుగోలు చేస్తుంది. ఈ క్రమంలో బీఎస్ఈలో ఒక్కో షేరు రూ. 376.3 వద్ద ఇంట్రాడేలో గరిష్టాన్ని నమోదు చేసింది.

## పసిడి ప్రియులకు గుడ్ న్యూస్ తగ్గిన గోల్డ్, సిల్వర్ రేట్లు



దేశంలో క్రిస్మస్ పండుగకు ముందే బంగారం ధరలలో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా భారీగా పెరిగిన ధరలు క్రమంగా తగ్గుతున్నాయి. ఈ నేపథ్యంలో నేడు ఉదయం 6.25 గంటల నాటికి 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 77,440కు చేరుకుంది. నిన్నటితో పోల్చితే ఈ రేటు రూ. 200 తగ్గుముఖం పట్టింది. మరోవైపు 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.70,990కు చేరుకుంది. ఇదే సమయంలో దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 77,590కు చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ.71,140కు చేరింది. ఇక వెండి ధరల గురించి మాట్లాడితే కిలో వెండి ధర రూ. 91,400గా ఉంది. ఇది నిన్నటితో పోల్చితే వెయ్యి రూపాయలు తగ్గింది. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన ప్రాంతాల్లో బంగారం, వెండి ధరల గురించి ఇక్కడ తెలుసుకుందాం.

**దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు (10 గ్రాములకు) (24 క్యారెట్స్, 22 క్యారెట్స్)**

ఢిల్లీలో రూ. 77,590, రూ. 71,140
హైదరాబాద్‌లో రూ. 77,440, రూ. 70,990
విజయవాడలో రూ. 77,440, రూ. 70,990
చెన్నైలో రూ. 77,440, రూ. 70,990
ముంబైలో రూ. 77,440, రూ. 70,990
వడోదరలో రూ. 77,490, రూ. 71,040
కేరళలో రూ. 77,440, రూ. 70,990
కోల్‌కతాలో రూ. 77,440, రూ. 70,990
బెంగళూరులో రూ. 77,440, రూ. 70,990
పూణేలో రూ. 77,440, రూ. 70,990

ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కిలోకు

తిరుపతిలో రూ. 98,900
హైదరాబాద్‌లో రూ. 98,900
విజయవాడలో రూ. 98,900
చెన్నైలో రూ. 98,900
కోల్‌కతాలో రూ. 91,400
ఢిల్లీలో రూ. 91,400
సూరత్‌లో రూ. 91,400
ముంబైలో రూ. 91,400
కేరళలో రూ. 98,900
వడోదరలో రూ. 91,400
పాట్నాలో రూ. 91,400
అహ్మదాబాద్‌లో రూ. 91,400

బంగారం స్వచ్ఛత తెలుసుకోవడం ఎలా?

బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) ద్వారా హాల్ మార్క్ ఇస్తారు. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999, 23 క్యారెట్‌లపై 958, 22 క్యారెట్‌పై 916, 21 క్యారెట్‌పై 875, 18 క్యారెట్‌పై 750 అని ఉంటుంది. ఎక్కువగా బంగారాన్ని 22 క్యారెట్లలో విక్రయిస్తుండగా, కొందరు 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తారు. క్యారెట్ 24కి మించదు, క్యారెట్ ఎక్కువైతే బంగారం స్వచ్ఛంగా ఉంటుంది. 24 క్యారెట్ల బంగారం 99.9% స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారం దాదాపు 91 శాతం స్వచ్ఛమైనది.

**గమనిక:** పైన పేర్కొన్న బంగారం, వెండి ధరలు ఎప్పటికప్పుడూ మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు తెలుసుకోవాలని సూచన.

# తెలుగు భాషపై చిన్నచూపు



వేల ఏండ్ల నుంచే తెలుగు భాష ఉన్నదనడానికి నిలువెత్తు సాక్ష్యం కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాలలోని బొమ్మలమ్మగుట్టపై ఉన్న కురిక్యాల శాసనం. 2008, అక్టోబర్ 31న నాటి కేంద్ర ప్రభుత్వం తెలుగు భాషకు ప్రాచీన హోదా కల్పించడానికి ఈ 'కురిక్యాల శాసనం' చాలా దోహదపడింది. ఈ శాసనాన్ని జినవల్లభుడు క్రీ.శ.945లోనే వేయించినట్టు చరిత్ర చెప్తున్నది. ఇదంతా బాగానే ఉన్నప్పటికీ రాష్ట్రంలో పాలనాపరంగా మాతృభాష సంపూర్ణంగా అమలుకాకపోవడం భాషాభిమానులను ఆశ్చర్యాన్ని గురిచేస్తున్నది. పాఠశాలలు, కళాశాలల్లో మాత్రమే తెలుగును పాఠ్యాంశంగా చూడటం కడు శోచనీయం. ఇంటర్మీడియట్ స్థాయిలో తెలుగు భాష పూర్తిగా కనుమరుగైపోయింది. 90 శాతం ప్రైవేటు కళాశాలలు సంస్కృతాన్నే ప్రోత్సహిస్తున్నాయి. ఇదిలాగే కొనసాగితే మాతృభాష మాట్లాడుకోవడానికి మాత్రమే మిగిలిపోతుంది. పుస్తకాల్లో, మస్తకాల్లో, పాఠశాలల్లో, కళాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో తెలుగు భాష సంపూర్ణంగా అమలుకానందుకు బాధపడాలో, సామాజిక మాధ్యమాల్లో తెలుగు భాషను ఎక్కువగా వాడుతున్నందుకు సం తోషపడాలో అర్థం కావడం లేదు. ఇదిలా ఉంటే సినిమా పేర్లను కూడా తెలుగులో పెట్టకుండా దేశంలోని ఇతర భాషల్లో వాడుతుండటం నిజంగా తెలుగు భాషను కించపరుస్తున్నట్టే లెక్క. ప్రభుత్వ యంత్రాంగం చూసీ చూడనట్టు ఇలాగే వ్యవహరిస్తే%ౌ% మాతృభాష అయిన తెలుగు భాష కొన్ని రోజుల్లో మృతభాషగా అవుతుందేమోనన్న అనుమానాలు బలపడుతున్నాయి.

# అడవుల రక్షణ బాధ్యత ఆదివాసీలదేనా?



దేశ వనరులను కాపాడాల్సిన బాధ్యత కేవలం ఆదివాసులదే కాదు, మిగతా వారిపై కూడా ఉంది. సహజ వనరులను కాపాడే క్రమంలో ఆదివాసీల జీవితాలు బలవుతున్నాయి. బీర్సాముండా, గుండాదర్, కుమ్రం భీం పోరాట ఫలితంగా రాజ్యాంగంలో ఆదివాసీలకు ప్రత్యేక రక్షణ కల్పిస్తూ 1/70, 1996 పేసా, 2006 అటవీ హక్కుల చట్టాలు రూపుదిద్దుకున్నాయి. ఆదివాసీల అభ్యున్నతే వీటి లక్ష్యం. కానీ, పాలకులు ఆ చట్టాలను అమలు చేయడం లేదు. కొద్ది నెలలుగా మధ్య భారతదేశంలో, ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్‌లో ఆదివాసీల మీద పెద్దఎత్తున అణచివేత కొనసాగుతున్నది. ఆదివాసీ గూడెంల సమీపంలో వందలాది పోలీసు క్యాంపులను ఏర్పాటు చేసి వారిని ఆందోళనకు గురిచేస్తున్నారు. మూలవాసీ బచావో మంచ్ నాయకుడు రఘు మాటల్లో ఈ దేశ వనరులను కాపాడేందుకు ఆదివాసులు చేస్తున్న పోరాటాన్ని మిగతా సమాజం పట్టించుకోవడం లేదు. ఇది ఆదివాసీలకు సంబంధించిన సమస్యగా అందరూ చూస్తున్నారు. 1980 నుంచి మావోయిస్టులు ఆదివాసీ సమాజంలోకి, దండకారణ్యంలోకి ప్రవేశించి అక్కడ జరిగే అమానుషం, ఫారెస్టు వాళ్ల దోపిడీలను అరికట్టడం కోసం కృషి చేశారు. కానీ, 1993లో ప్రత్యేక చట్టం వచ్చాక దండకారణ్యంలోని కోట్లాది విలువైన వనరులపై కార్పొరేట్లు, సామ్రాజ్యవాదులు, పెట్టుబడిదారుల కన్నుపడింది. వనరుల దోపిడీకి ఆదివాసుల భూములను ఆక్రమించేందుకు నాటి నుంచి నేటి వరకు వారు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఆదివాసీలకు మావోయిస్టులు మద్దతుగా ఉన్నందుకే 2005లో సల్వాజుడుం మారణ హోమాన్ని సృష్టించారు. ఐదేండ్లలో మూడు వేల గ్రామాలను దగ్ధం చేశారు. 450 మందిని అతి కిరాతకంగా హత్య చేశారు. ఆ క్రమంలోనే ఎర్రబోరు, డోర్నపాలు, కుంట ప్రాంతాల్లో సల్వాజుడుం బేస్ క్యాంప్‌లుగా మార్చి ఒక్కొక్క క్యాంపులో 50 వేలకు పైగా ఆదివాసీలను నిర్బంధించిన స్థితిని మనందరం చూశాం. చివరికి ప్రొఫెసర్ నందిని సుందర్ పోరాటం, జస్టిస్ సుదర్శన్ తీర్పు కారణంగా సల్వాజుడుం రద్దయిందేమో కానీ, దాని మరొక రూపం డీఆర్‌జీ నేటికీ వేటాడుతూనే ఉన్నది. ఆదివాసీల నిర్బంధంపై మాట్లాడినందుకు సునీత పొట్టం అనే ఆదివాసీ, మూలవాసీ బచావో మంచ్ నాయకురాలిని బలవంతంగా అరెస్టు చేశారు. అదేవిధంగా 2021 నుంచి సిలింగేర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సాయుధ బలగాల క్యాంపులకు వ్యతిరేకంగా మూలవాసీ బచావో మంచ్ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. మరోవైపు ఆదివాసులందరూ మావోయిస్టులేననే దుర్మార్గమైన ప్రచారాన్ని ప్రభుత్వం చేస్తున్నది. ఈ మధ్య జరిగిన ఎన్‌కౌంటర్లు, ఆదివాసీల నిర్బంధంపై మాట్లాడుతున్న హక్కుల నేతలను సైతం పోలీసులు బెదిరిస్తున్నారు. ఆదివాసీల సమస్యల గురించి ఎవరూ మాట్లాడొద్దా? ఇదే విధంగా సోనిసూరీ అనే ఆదివాసీ హక్కుల కార్యకర్తను నిర్బంధించారు. చనిపోయిన భర్తను చూసేందుకు కూడా ఆమెకు అనుమతి ఇవ్వలేదు. తమ హక్కుల కోసం పోరాడుతున్న యువతను అణచివేస్తున్నారు. దీన్ని అందరూ ఖండించాల్సిన అవసరం ఉన్నది. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో కగార్ మారణకాండ కొనసాగుతూనే ఉంది. ఆదివాసీల హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్ల దోపిడీకి సహకరిస్తున్నాయి. ప్రభుత్వాలే దళారీగా మారి పెట్టుబడిదారులకు సహజ వనరులను అప్పగించడం దారుణం. 2009లో మావోయిస్టు పార్టీ దేశానికి ప్రమాదకరమని అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ ప్రకటించారు. చెప్పినట్టే ఏకపక్ష దాడులకు దిగారు. సరిహద్దుల్లో ఉండాల్సిన సాయుధ బలగాలు మధ్యభారతంలోకి ప్రవేశించాయి. అదే ఇప్పుడు ఆపరేషన్ కగార్‌గా మారింది. ఇప్పుడు దంతెవాడ, బస్తర్ ప్రాంతాలతో పాటు బీజాపూర్ జిల్లా కూడా ఇనుప ఖనిజపు పుట్టినిల్లుగా మారింది. ఛత్తీస్‌గఢ్‌లోని ఇనుప ఖనిజ నిల్వలను వెలికితీసేందుకు ఒక స్టీల్ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం 2005లో ఒప్పందం కుదుర్చుకున్నది. దానికి తోడు నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండీసీ) ఈ ప్రాంతంలో ఇనుప ఖనిజ నిల్వలను వెలికితీసేందుకు పనిచేస్తున్నది. కంపెనీలతో జరిగిన ఒప్పందాల వల్లనే ప్రభుత్వాలపై ఒత్తిడి పెరుగుతున్నది. తద్వారా ప్రజలను చంపైనా సరే వనరులను అప్పగించాలనే స్థితికి ప్రభుత్వాలు చేరిపోయాయి. ఈ దోపిడీకి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు కొనసాగిస్తున్నందున వాటిని అణచివేసేందుకు అనేక రకాల ఆపరేషన్లు జరుగుతున్నాయి. అందులో భాగంగానే ఆదివాసీ ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతూ 2009లో ఆపరేషన్ గ్రీన్ హంట్, 2017లో ఆపరేషన్ సమాధాన్, నేడు ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసీల హత్యాకాండ కొనసాగుతున్నది. వేలాది మంది ఆదివాసీలు ఎన్‌కౌంటర్ అయ్యారు. ఈ ఏడాది జనవరి 1న బీజాపూర్ జిల్లా ముగ్దుం గ్రామానికి చెందిన 6 నెలల సోడి మంగ్లీతో మొదలైన హత్యాకాండ 275కు చేరింది. తెలంగాణలోనూ సెప్టెంబర్ 5న రఘునాథపాలెంలో ఏడుగురిని హతమార్చారు. డిసెంబర్ 1న ఆరుగురికి విషం పెట్టి మరీ కాల్చిచంపారు. కనీసం ఆ మరణాలపై సత్యశోధన చేయడానికి కూడా ప్రభుత్వాలు అనుమతులు ఇవ్వడం లేదు. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ నిషేధిత ప్రాంతంగా మారిపోయింది. హక్కుల సంఘాలకు అనుమతి ఇవ్వడం లేదు. ఎమర్జెన్సీ కాలంలోనూ ఇంతటి దారుణమైన పరిస్థితి లేదు. అందుకే ప్రజలు స్పందించాలని కురుసం శంకర్, రఘు లాంటి మేధావులు కోరుతున్నారు. ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వ అణచివేతలు ఎన్నడికీ విజయవంతం కావు. తెలంగాణ ఉద్యమమే అందుకు నిదర్శనం. మావోయిస్టుల సాకుతో ఆదివాసీలను నిర్బంధిస్తే ఉద్యమాలు ఆగవు. ప్రజాస్వామిక పోరాటాలను నిషేధించిన ప్రభుత్వాలు ఎక్కువ కాలం మనుగడ సాగించవు. పాలించే నైతిక హక్కును పాలకులు కోల్పోతారు. ఈ నేపథ్యంలో ప్రజా ఉద్యమాల పట్ల ప్రభుత్వాలు ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలి. మూలవాసీ బచావో మంచ్‌పై నిషేధం ఎత్తివేయాలి. మరీ ముఖ్యంగా ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని పౌరహక్కుల సంఘం డిమాండ్ చేస్తున్నది. ఆదివాసీలపై చేస్తున్న హత్యాకాండ పట్ల ప్రజల నుంచి మద్దతు దక్కని పక్షంలోనే ప్రభుత్వాలు అత్యంత దారుణంగా నరమేధాన్ని సృష్టిస్తాయి. ఈ విధానాన్ని మనమంతా ఖండించాలి. దేశ మూలవాసులైన ఆదివాసుల జీవించే హక్కును కాపాడుదాం. ఆపరేషన్ కగార్, ఆదివాసీ హననానికి వ్యతిరేకంగా గొంతెత్తుదాం.


# అనగనగా పెద్ద కథ!




**తెలుగు సాహిత్య ప్రపంచంలో కథ లేదా కథా సాహిత్యానికి ఒక విశిష్ట స్థానం ఉన్నది. 'కథ'ను అనగనగా అని మొదలుపెట్టి 'కథ కంచికి మనం ఇంటికి' అంటూ కథను ముగించడం తెలుగు కథకుల అలవాటు.**

'నిజ జీవితం ఆధారంగా అల్లబడిన సంఘటనల సమాహారం కథ' అని కొందరు, 'కల్పిత ప్రపంచ సమాహారం కథ' అని మరికొందరు కథకు రకరకాల నిర్వచనాలను ఇచ్చారు. కథలో ఉండాల్సిన నీతి విస్తృతం, ఎత్తుగడ, సంవేదన, నడక తీరు, ముగింపు, పరిమిత పాత్రలు, పాత్ర స్వభావాలు, ఏక వస్తు స్వరూపతల గురించి బొడ్డపాటి కుటుంబరాయ శర్మ, జె.నాగయ్య, పోరంకి దక్షిణామూర్తి వంటి అనేకమంది పండితులు అనేకరకాల అభిప్రాయాలను తెలియజేశారు. 'అనగనగా..' అంటే నిజంగా 'చాలాకాలం కిందట' అనే అర్థమేనా? కొంచెం తెలివితేటలు కలిగిన విద్యార్థి 'అనగనగా ఒక పిల్లి ఉంది అంటే చాలాకాలం కిందట ఒక పిల్లి ఉంది' అని అర్థం చెప్పుకోవాలా?, అలాగే 'అనగనగా ఒక రాజు అంటే చాలాకాలం కిందట ఒక రాజే ఉన్నాడని చెప్పుకోవాలా' అని ప్రశ్నిస్తే'అది అంతేలేరా' అని కొందరు గురువులు మృదువుగా మందలిస్తే, మరికొందరు గురువులు పిదప కాలం బుద్ధులు. దిక్కుమాలిన సందేహాలు అని విసుక్కుంటారు. ఏదేమైనా 'కథ్' అనే సం స్కృత ధాతువు నుంచి 'కథ' అనే పదం పుట్టింది. 'చెప్పు ట, సంభాషించుట' అని దీనికి అర్థాలుగా చెప్పవచ్చు. కథల్లో ఇతి వృత్తాన్ని బట్టి పురాణ కథలు, శృం గార కథలు, హాస్యకథలు, క్రైం కథ లు, రాజకీయ కథలు, అభ్యుదయ కథలు, స్త్రీవాద కథలు, దళిత కథలు వంటివి అనేకం ఉన్నాయి. ప్రాచుర్యాన్ని బట్టి చందమామ కథలు, పేదరాశి పెద్దమ్మ కథలు, పంచతంత్ర కథలు, విక్రమార్క కథలు, కాశీమజిలీ కథలు, బేతాళ కథలు, తాతమ్మ కథలు, పిట్ట కథలు వంటి వాటితో పాటు తెలుగు సాహిత్యంలో ప్రత్యేకంగా తెనాలి రామకృష్ణ కథల వంటి హాస్య కథలున్నాయి. ఇంకా హరి కథలు, బుర్రకథలు, ఒగ్గు కథలు, సైన్స్ కథలు, పొడు పు కథల వంటి అనేకరకాల కథలున్నాయి. ఈ ఆధుని క కాలంలో సినిమా కథల వంటివి కూడా ఉన్నాయి. తెలుగు కథలకు నిలయమైన 'కథా నిలయం' అనే పేరు గల గ్రంథాలయాన్ని 1997 ఫిబ్రవరి 22న శ్రీకాకుళంలో కాళీపట్నం రామారావు స్థాపించారు. తిక్కన శిష్యుడైన కేతన రాసిన 'దశకుమార చరిత్ర' కథా కావ్యం కాగా ఆధునిక కాలంలో గురజాడ వేంకట అప్పారావు రాసిన 'దిద్దుబాటు' అనే కథ తెలుగులో తొలి కథ అని అంటారు. ఇక బండారు అచ్చమాంబ, ఆచంట వేంకట సాంఖ్యాయన శర్మ వంటి వారు గురజాడ అప్పారావు కంటే ముందే కథా రచనకు శ్రీకారం చుట్టారు. ఆపై వేలూరి శివరామ శాస్త్రి, కొమర్రాజు వెం కటలక్ష్మణరావు, చింతా దీక్షితులు, కాళోజీ, చలం, బోయినపల్లి రంగారావు, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, ముని మాణిక్యం, బోయ జంగయ్య, పులిపాటి గురుస్వామి, అల్లం రాజయ్య, అడవి బాపిరాజు, భమిడిపాటి కామేశ్వరరావు, విశ్వనాథ సత్యనారాయణ, పీవీ, మల్లాది రామకృష్ణ శాస్త్రి, కొడవటిగంటి కుటుంబరావు, గూడూరి సీతారాం, సామల, యశోదారెడ్డి, అఫ్సర్, ముళ్లపూడి వెం కటరమణ, మంజుశ్రీ, చాగంటి సోమయాజులు, కాళీపట్నం రామారావు, రావిశాస్త్రి, హితశ్రీ, కొలకలూరి ఇనాక్, కాలువ మల్లయ్య, వాకాటి పాండురంగారావు, భానుమతి, చెరబండరాజు, ఓల్గా, హుమాయూన్ సం ఘీర్, ధీరజ్ కశ్యప్, వేముగంటి.. ఇలా చెప్పుకొంటూ పోతే తెలుగు కథా రచయితల నామధేయాలే చిన్నపాటి గ్రంథం అవుతుంది. నాడు చిన్న పిల్లలు నిద్రపోవడానికి తల్లిదండ్రులు లేదా నానమ్మ తాతయ్యాదులు చిన్నచిన్న కతలు చెప్పేవారు. తెలుగునాట ఎవరైనా సరే చిన్న పిల్లలకు, పెద్దలకు కథ చెప్పేటప్పుడు 'అనగనగ..' అని మొదలుపెడతారు. చిన్న పిల్లల్లో కథ అనగానే ముందుగా కథ వినాలనే ఉత్సాహం ఉంటుంది. కానీ, ప్రశ్నించే తత్వం ఉం డదు. ఏది నిజం, ఏది అబద్ధం అనే ఆలోచనా జ్ఞానం ఉండదు. కల్పనా ప్రపంచంలో విహరించాలి అంతే. కొందరికి కథ కునుకు పట్టిస్తుంది కానీ, ఇది నిజం, ఇది అబ ద్ధం అనే ఆలోచనలను పెంచదు. కథ ల్లోని వాస్తవ, అవాస్తవాలను పక్కకు నెట్టేసి మనసును దేవుని మీదికి పోయేటట్టు చేస్తాయి గుడిలోని హరికథలు, బుర్రకథలు, ఒగ్గు కథల వంటి కథలు. ఇక బడిలోని కథల గురించి చెప్పాలంటే.. అవి మంచిని, మానవత్వాన్ని, నీతిని, పెద్దల ఆదర్శాలను, చదువును సంస్కారాన్ని, సృజనాత్మకతను, సశాస్త్రీయ పథాన్ని తెలియజేసేవిగా ఉంటాయా? ఉన్నాయా? ఉండాలా? అంటే సమాధానం ఉండాలనే ఎక్కువగా వస్తుంది. నేడు సినిమా కథలే ఎక్కువగా కోట్ల వ్యాపారాల నడుమ ప్రకాశిస్తున్నాయి. కొందరు సినిమా కథలో ఏదో ఒక నీతి ఉండాలి, లేదా సమాజానికి ఉపయోగపడే ఏదో ఒక సందేశం ఉం డాలంటున్నారు. అయితే మాట ఒకరకంగా ఉంటుంది. చేత మరొకరకంగా ఉంటుంది. సహజంగా ఉపాధ్యాయులు గానీ, పెద్దలు గానీ, పిల్లలు కానీ కథ మొదలు పెట్టేటప్పుడు 'అనగన గా..' అని అంటారు. అనగనగా అంటే ఏమిటంటే పూర్వం, చాలాకాలం కిందట వంటి అర్థాలను చెప్తా రు. ఇంగ్లీష్‌లో కూడా కథ మొదలు పెట్టేటప్పుడు అని అంటారు. అది 'అనగనగా' కు ఆంగ్ల రూపం అనే చెప్పవచ్చు. నిజానికి కథ మొదలు పెట్టేటప్పుడు ముందుగా అనవలసింది 'అనగనగా?' అని కాదు, 'అనఘనఘ' అని అనాలి. వాడుకలో మహా ప్రాణాక్షరం ఘ..గ..గ మారిపోయి అనగనగా అయ్యింది. దానికి చాలాకాలం కిందట అనే అర్థం ఊహించి చెప్పబడింది. నిజానికి అనగనగా అంటే పదబంధం ప్రకారం చెప్పగ చెప్పగ అనే అర్థాన్ని చెప్పాలి. కానీ అలా చెప్ప డం లేదు. నిజానికి అఘం అంటే పాపం అని అర్థం. అనఘం అంటే పాపం కానిది పుణ్యం అని అర్థం. అనఘ అంటే ఓ పుణ్యాత్ముడని అర్థం. అనఘనఘ అంటే ఓ ఓ పుణ్యాత్ముల్లారా అని అర్థం. హరికథలు, బుర్రకథలు వంటివి చెప్పేటప్పుడు మాన్యులు, మహనీయులు, మహానుభావులు, పుణ్యాత్ములని సంబోధిస్తుంటారు. అలాగే కథ చెప్పేటప్పుడు కూడా 'ఓ ఓ పుణ్యాత్ముల్లారా' అని కథ చెప్పేవారు వినేవారిని సం బోధిస్తారు. ఆ ఉద్దేశంతోనే అనఘనఘ అనే పదబంధాన్ని పూర్వం సృష్టించారు. కానీ, ఉచ్ఛారణ ఆ పద బంధ అర్థానికే ప్రమాదం తెచ్చింది. ఎందరెందరో మహానుభావులు కథలు రాశారు, చెప్పారు. మంచి పేరు తెచ్చుకున్నారు. కథలు చెప్పేది పెద్దలు, వినేది పిల్లలు అంతే అనే దృష్టితో 'అనఘనఘ'ని 'అనగనగ' చేసి 'లాంగ్ లాంగ్ ఎగో' అని ఆంగ్ల భాషా పండితుల చేత కూడా మన పండితులు అనిపించేశారు. హరికథలు, బుర్రకథలు చెప్పేవారు ఇప్పటికీ వినేవారిలో చిన్నారులున్నా, పెద్దలున్నా, ఎవరున్నా మాన్యులు మహనీయులు, మహానుభావులు, పుణ్యాత్ములు అనే పదాలనే ప్రయోగిస్తుంటారు. కథ చెప్పేటప్పుడు కూ డా అనఘనఘ అనే కథ ప్రారంభించాలి. అంటే ఓ ఓ పుణ్యాత్ముల్లారా అని కథ వినేవారిని సంబోధించడం. తెలుగు సాహిత్యం లో మంచి మంచి అర్థాలతో ఇలాంటి పద ప్రయోగాలు కొన్ని ఉన్నాయి. వాటి అర్థం తెలుసుకొని ప్రయోగిస్తే మనం చెప్పే విష యం మహా అర్థవంతంగా ఉంటుంది.

# అతడి పాట కన్నీటి ఊట



ఆ పాట విన్నవారెవరైనా కంటి నుంచి నీళ్లు తీయకుండా ఉండలేరు. ఆ వాగ్గేయకారుడు రాసి, పాడిన పాటలు విన్న విద్యాశాఖాధికారులు రాష్ట్రంలోని రెండు లక్షల బాల కార్మికులను బడిలో చేర్పించారు. అంతెందుకు ఆ పాట విన్న ప్రభుత్వం సైతం రాష్ట్రంలో అక్షరాస్యతా శాతాన్ని పెంచేందుకు కృషిచేసింది. ఆ రచయితే చింతల యాదగిరి. ఆయన పాడిన పాటే 'నా చిట్టీ చేతులు చక్కని రాతలు నేర్వలేదయ్యో/ నా సంకల మేడితో సాలిరువాలు దున్నినానయ్యో'. చింతల యాదగిరి నల్లగొండ జిల్లా, మేళ్ల దుప్పలపల్లి అనే పల్లెటూరుకు చెందినవాడు. 7వ తరగతిలోనే డ్రాపౌట్ అయి ఎడ్లగాసి, నాగలి దున్ని తన బాల్యాన్ని వ్యవసాయానికి ఎరువుగా మార్చా డు. బహుశా ప్రజానాట్య మండలిలో పని చేసినందుకేనే మో 'నా చిట్టీ చేతులు' పాట చింతల యాదగిరి రాశాడని ఎక్కువగా తెలియదు. ఆయన తెలియకున్నా ఈ సమా జం ఆయన పాటలను విన్నది, పాడుకున్నది. ఆయన రాసి పాడిన మచ్చుకు కొన్ని పాటలను పరిశీలిద్దాం. 'గుండెలోన రగిలిన బాధ కన్నీరై కారుతుంది/ కష్టానికి కారకులెవరో తెలుపమని కోరుతుంది' అంటూ యాదగిరి కంటికి కనిపించని బాధకు రూపంగా, కన్నీటిని వస్తుగతంగా మనకు చూపెడుతున్నాడు. అందుకే యూట్యూబ్‌లో ఉన్న ఈ పాటకు పది మిలియన్లకు పైగా వ్యూస్ కనిపిస్తున్నాయి. మొదటి లైన్లలోనే పదునైన పద ప్రయోగం, పాట మొత్తం భావాన్ని ఒక్క పల్లవిలో కూర్చి శ్రోతలను తనవైపునకు తిప్పుకోవడంలో యాదగిరి దిట్ట. 'ఉన్న ఊరు కన్న తల్లిని వదిలి పోలేనే/ నేల తల్లి పొదుగును కాదని చెదిరీ పోలేనే' అని సరళంగా, సూటి గా, ఒక బలమైన స్టేట్‌మెంట్‌తో పాటను ప్రారంభించిన యాదగిరి మనల్ని ఆ పాటలోకి ఆకర్షిస్తాడు. మనకు తెలియకుండానే మనల్ని సమరానికి సన్నద్ధం చేస్తాడు. అంతెందుకు 'అన్నదాత ఆగమవుతుండే/ పురుగుమందుతో ప్రాణాలొదిలిండే/ మట్టిబిడ్డడు మాయమవుతుండే/ మనలనిడిసీ వెళ్లిపోతుండే/ కనికరించని కాలం తోడు/ కాటువేసిన పాలన చూడు' అని యాదగిరి విలపిస్తూ రైతు ఆత్మహత్యలపై పాడిన పాట విన్నవారెవ్వరైనా సరే ఏడవకుండా ఉండలేరు. నిజానికి చాలామంది కవులు కరువుకు కాలాన్ని, ప్రకృతిని కారణంగా చూపిస్తారు. కానీ యాదగిరి మాత్రం రైతులను ప్రభుత్వం కాటు వేసిందని, లేదంటే లోకానికి అన్నం పెట్టే రైతు ఆత్మహత్య చేసుకోడని చెప్తాడు. అంటే సమస్య పట్ల లోతైన అవగాహన ఒక ప్రజా, ఉద్యమ కవికి మాత్రమే ఉంటుందనే విషయం గమనార్హం. ఇలా ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి కావాల్సిన మార్క్సిస్టు దృక్పథాన్ని యాదగిరికి అందించింది ప్రజానాట్యమండలియే. 'అమ్మ రొమ్ము పాలలోన ఫ్లోరీను జాడ/ అన్నమిచ్చె పంట మీద విషపు నీళ్ల నీడ/ పాకులాడే ప్రాయమందు పట్టుకుంది వెన్ను/ కీలు కీలు అరగదీసి సంపుతుంది నన్ను' అంటూ నల్లగొండ జిల్లాను పట్టి పీడిస్తున్న ఫ్లోరైడ్ సమస్య మీద పాట రాసిన మొట్టమొదటి వాగ్గేయకారుడు చింతల యాదగిరి. దీని విష ప్రభావం నల్లగొండ జిల్లా నీళ్లలో ఎంత దారుణంగా ఉన్నదో పై చరణంలో మనకు తెలుస్తుంది. ఇలా చింతల యాదగిరి వందల పాటలు రాశాడు. ఆయన రాసిన కొన్ని పాటలతో 'తీగో నాగో ఎన్నియ్యలో' అనే పుస్తకాన్ని మట్టిముద్రణలు, అలగడప వారు ముద్రించారు. మూడు దశాబ్దాలుగా పాటల వ్యవసాయం చేస్తున్న చింతల యాదగిరికి నడుస్తున్న తెలంగాణ వాగ్గేయ చరితలో ప్రామాణికమైన పాటకవిగా, ప్రజాకవిగా, వాగ్గేయకారుడిగా కావాల్సిన ప్రచారం, గుర్తింపు దక్కలేదు. తెలంగాణ నేల గర్వించదగిన గొప్ప కవిగాయకుడు చింతల యాదగిరి. నిజానికి చింతల యాదగిరి పాటంటే ఆనందం కాదు, ఆవేదనల మూట. తన్మయత్వం కాదు, తనువు అణువణువులో చెలరేగే ఆవేశం. తన స్వరం నిప్పురవ్వలను వెదజల్లే ఎర్రని కొలిమి. ఆ మండే గొంతులోంచి తన్నుకొచ్చే జీర సముద్రపు అలల హోరును, తుఫాను గాలి జోరును గుర్తుచేస్తూ పాడుతుంది. ఆయన కలంతో పొడిచే పొద్దుపై సంతకం చేస్తూ.. కాలం నుదుటన మరిన్ని పదునైన పాటలు రాయాలని ఆశిద్దాం. (వాగ్గేయకారుడు చింతల యాదగిరి 2024, డిసెంబర్ 15న ఢిల్లీ వేదికగా బహుజన సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్న సందర్భంగా..)

# ఉదయం లేవగానే మడమలు నొప్పిగా ఉంటున్నాయా అయితే ఇలా చేయండి

చాలా మందికి ఉదయం నిద్ర లేచిన వెంటనే కాలి మడమలు లేదా పాదాలు నొప్పిగా ఉంటాయి. కొందరికి ఈ నొప్పులు చలికాలంలో ఇంకా ఎక్కువగా ఉంటాయి. అయితే ఈ నొప్పులు వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. కానీ పలు సూచనలు పాటిస్తే ఈ నొప్పులను చాలా సులభంగా తగ్గించుకోవచ్చు. ఇందుకు గాను ఇంగ్లిష్ మెడిసిన్‌ను వాడాల్సిన పనిలేదు. పలు సహజసిద్ధమైన పద్ధతుల్లోనే కాలి మడమలు లేదా పాదాల నొప్పులను తగ్గించుకోవచ్చు. అందుకు పాటించాల్సిన సూచనలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. పాదాలు లేదా మడమల నొప్పి వచ్చేందుకు ఒక ప్రధాన కారణం ఉంటుంది. అదేమిటంటే.. కాలి వేళ్లను, మడమలను కలిపే కణజాలం ఒత్తిడికి గురైనా లేదా ఎక్కువగా సాగినా కూడా ఈ నొప్పి అనేది వస్తుంది.

### అనేక కారణాలు..

పాదాలపై పదే పదే ఒత్తిడిని కలగజేస్తే ఈ విధంగా కణజాలం సాగే అవకాశాలు ఉంటాయి. అలాగే ఎక్కువ సేపు నిలబడడం, మరీ ఎక్కువగా వాకింగ్ లేదా రన్నింగ్, జాగింగ్ వంటివి చేయడం, సరైన షూస్ లేదా చెప్పులను ధరించకపోవడం వల్ల పాదాలపై, మడమలపై ఒత్తిడి పడుతుంది. దీంతో అక్కడ ఉండే కణజాలం వాపులకు గురవుతుంది. సాగుతుంది. దీని వల్ల పాదాలు లేదా మడమల్లో నొప్పులు వస్తాయి. అలాగే హై హీల్స్ ఉన్న చెప్పులను ధరించడం, అధిక బరువు ఉండడం వల్ల కూడా ఈ నొప్పులు వచ్చేందుకు అవకాశాలు ఉంటాయి.

### విశ్రాంతి అవసరం..

అయితే ఈ నొప్పులు ఉన్నవారు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలి. పాదాలు లేదా మడమల నొప్పులు పూర్తిగా తగ్గే వరకు విశ్రాంతి అవసరం. లేదంటే సమస్య మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది. దీంతో నొప్పులు మరీ ఎక్కువవుతాయి. అప్పుడు మరీ ఇబ్బందిగా ఉంటుంది. నడవడం కూడా కష్టంగా ఉంటుంది. కనుక ఈ తరహా నొప్పులు ఉన్నవారు కచ్చితంగా విశ్రాంతి తీసుకోవాలి. పాదాలకు విశ్రాంతిని ఇవ్వాలి. తేలికపాటి నడక అయినా సరే వద్దు. అలా చేయడం కూడా మంచిది కాదు. పూర్తిగా విశ్రాంతిని ఇవ్వాలి. దీంతో త్వరగా నొప్పుల నుంచి కోలుకునే అవకాశం ఉంటుంది.

### ఆవనూనెతో మసాజ్..

మార్కెట్‌లో పాదాలను సున్నితంగా ఉంచే పాదరక్షలు లేదా షూస్ లభిస్తున్నాయి. వాటిని ధరించాలి. దీంతో పాదాలపై భారం పడకుండా ఆపవచ్చు. దీని వల్ల కూడా నొప్పులు తగ్గుతాయి. అలాగే కాస్త ఆవనూనెను వేడి చేసి రాత్రి పూట పాదాలకు మర్దనా చేయాలి. దీంతో ఎంతగానో రిలీఫ్ లభిస్తుంది. మరుసటి రోజు ఉదయం వరకు నొప్పులు తగ్గిపోతాయి. ఇలా పూర్తిగా కోలుకునే వరకు చేయాలి. నొప్పులను తగ్గించడంలో ఆవనూనె ఎంతగానో పనిచేస్తుంది. పాదాలు సాగేలా చేసే వ్యాయామాలు లేదా యోగా చేయాలి. దీని వల్ల కూడా ఫలితం ఉంటుంది. ఈ తరహా నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా పలు సూచనలను పాటించడం వల్ల పాదాలు లేదా మడమల నొప్పులను సులభంగా తగ్గించుకోవచ్చు.



## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్ డీఏ 2 శాతం పెంపుకు కేబినెట్ ఆమోదం



కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగులకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం శుభవార్త చెప్పింది. డియర్‌నెస్ అలవెన్స్ (కరవు భత్యం) 2 శాతం పెంచింది. డీఏ పెంపు ప్రతిపాదనలకు కేంద్ర మంత్రివర్గం ఆమోద ముద్రవేసింది. తాజా నిర్ణయంతో జూలై ఒకటి నుంచి చెల్లించాల్సిన డియర్‌నెస్ అలవెన్స్ రేటు 53శాతం నుంచి 55శాతానికి పెరిగింది. కేంద్రం నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోని దాదాపు కోటిమందికిపైగా ఉద్యోగులకు లబ్ధి చేకూరనున్నది. ఇందులో 48లక్షల మంది ఉద్యోగులు, 67లక్షల మంది పెన్షనర్లు ఉన్నారు. ప్రస్తుతం 7వ వేతన సంఘం సిఫార్సుల ప్రకారం ఉద్యోగుల జీతభత్యాలు నిర్ణయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ పెంచుతుంది. ఇది జనవరి, జూలైల్లో జరగాల్సి ఉన్నప్పటికీ ఏటా మార్చి, అక్టోబరులో ప్రకటిస్తూ వస్తోంది. ఆలస్యంగా ప్రకటించినా.. బకాయిలతో కలిపి జనవరి, జూలై నుంచే చెల్లిస్తారు. ముఖ్యంగా డీఏ సవరణ కోసం ఆల్ ఇండియా కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్‌ను ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఇదే ద్రవ్యోల్బణాన్ని అంచనా వేస్తుంది. గతేడాది అక్టోబర్‌లో దీపావళి కానుకగా డీఏ 3 శాతం పెంచిన విషయం తెలిసిందే. కేంద్రం డీఏను సరవించిన నేపథ్యంలో రాష్ట్రాలు సైతం తమ ఉద్యోగులకు ఆ మేరకు డీఏ పెంచే అవకాశం ఉంటుంది.

# 1 ముకేశ్ 2 అదానీ

**రూ.8.6 లక్షల కోట్ల సంపదతో ఆసియా శ్రీమంతుడు**

**రూ.8.4 లక్షల కోట్లతో ఆ తర్వాతి స్థానంలో గౌతమ్**

**దేశ జీడీపీలో మూడోవంతు 284 మంది కుబేరుల సంపద**

**హురున్ ఇండియా జాబితాలో వెల్లడి..**






దేశీయ శ్రీమంతుడు ముకేశ్ అంబానీ సంపద హారతి కర్పూరంలా కరిగిపోయింది. గడిచిన ఏడాదికాలంలో ఆయన సంపద 13 శాతం తరిగిపోయి రూ.8.6 లక్షల కోట్లకు పరిమితమైనట్లు ప్రస్తుత సంవత్సరానికిగాను హురున్ ఇండియా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. అయినప్పటికీ దేశీయ శ్రీమంతుల జాబితాలో తొలిస్థానంలో నిలిచినట్లు పేర్కొంది. కానీ, ప్రపంచవ్యాప్తంగా 100 బిలియన్ డాలర్ల సంపద కలిగిన కుబేరుల జాబితా నుంచి వైదొలిగినప్పటికీ ఆసియా కుబేరుడిగా కొనసాగుతుండటం విశేషం. కానీ, ఇదే సమయంలో అదానీ గ్రూపు చైర్మన్ గౌతమ్ అదానీ లక్ష కోట్ల రూపాయల సంపదను పోగేసుకొని ఈ జాబితాలో రెండో స్థానంలో నిలిచినట్లు నివేదిక వెల్లడించింది. ఈ ఏడాది జనవరి 15తో ముగిసిన ఏడాదికాలంలో గౌతమ్ అదానీ రూ.8.4 లక్షల కోట్ల సంపదను కలిగివున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం భారత్‌లో 284 మంది బిలియనీర్లు ఉండగా, వీరి సంపద ఏడాది ప్రాతిపదికన 10 శాతం ఎగబాకి రూ.98 లక్షల కోట్లకు చేరుకున్నట్లు తెలిపింది. లేదా దేశ జీడీపీలో మూడోవంతు వీరివద్ద ఉన్నది.

**చైనాను అధిగమించిన భారత్...**

భారత్ మరో రికార్డు సృష్టించింది. కుబేరుల సరాసరి సంపదలో తన పొరుగు దేశమైన చైనాను అధిగమించి రికార్డు నెలకొల్పింది. భారత్‌లో ఒక్కొక్కరి సంపద రూ.34,514 కోట్లు కాగా, అదే చైనాలో ఇది రూ.29,027 కోట్లుగా ఉన్నది. మరోవైపు, 175 మంది బిలియనీర్ల సంపద పెరగగా, 109 మంది సంపద హరించుకుపోయింది.

**ప్రపంచ కుబేరుడిగా ఎలాన్ మస్క్....**

టెస్లా అధినేత ఎలాన్ మస్క్ 420 బిలియన్ డాలర్ల వ్యక్తిగత సంపదతో ప్రపంచ కుబేరుల జాబితాలో తొలిస్థానంలో నిలిచారు. గడిచిన ఏడాదికాలంలో ఈ సంస్థ అంచనాలకుమించి రాణించడం వల్లనే సంపద భారీగా పెరగడానికి ప్రధాన కారణం. అలాగే ఈ జాబితాలో 266 బిలియన్ డాలర్లతో అమెజాన్ ఫౌండర్ జెఫ్ బెజోస్ రెండో స్థానంలో నిలువగా.. మెటా కో-ఫౌండర్, సీఈవో మార్క్ జుకర్‌బర్గ్(242 బిలియన్ డాలర్లు), ఒరాకిల్ కో-ఫౌండర్ ల్యారీ ఎల్లిసన్(203 బిలియన్ డాలర్లు), బర్క్‌షైర్ హ్యాథ్‌వేస్ సీవో వారెన్ బఫెట్(167 బిలియన్ డాలర్లు) ఆ తర్వాతి స్థానాల్లో నిలిచారు.

## రాణించిన బ్యాంకింగ్ షేర్లు లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిశాయి. ఆటో దిగుమతులపై 25 శాతం టారిఫ్‌లు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ప్రకటించడంతో మార్కెట్లు గురువారం ఉదయం నష్టాల్లో మొదలయ్యాయి. బ్యాంకింగ్ రంగంలో కొనుగోళ్లు కనిపించాయి. ఆటో, ఫార్మా, టెలికాం షేర్లు సహా మిగతా అన్నిరంగాల సూచీలు లాభాల్లోనే ట్రేడయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 77,087.39 పాయింట్ల వద్ద నష్టాల్లోనే మొదలైంది. ఇంట్రాడేలో 77,082.51 పాయింట్ల కనిష్ఠానికి చేరుకున్న సెన్సెక్స్.. గరిష్ఠంగా 77,747.46 పాయింట్లకు పెరిగింది. చివరలో 317.93 లాభంతో 77,606.43 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 105.10 పాయింట్లు లాభపడి 23,591.95 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం పెరగ్గా.. స్మాల్ క్యాప్ ఇండెక్స్ దాదాపు ఒకశాతం వృద్ధిని నమోదు చేసింది. ట్రంప్ టారిఫ్‌లపై అనిశ్చితి కారణంగా ఫార్మా స్టాక్స్ ఒత్తిడికి గురయ్యాయి. ఆటో ఒకశాతం తగ్గగా.. ఫార్మా 0.4శాతం పతనమైంది. ఇక మిగతా అన్నిరంగాల సూచీలు పెరిగాయి. మీడియా, చమురు, గ్యాస్, రియాల్టీ ఒక్కొక్కటి ఒక శాతం వరకు పెరిగాయి. నిఫ్టీలో హీరో మోటోకార్ప్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎన్‌టీపీసీ లాభాలను ఆర్జించగా.. టాటా మోటార్స్, సన్ ఫార్మా, ఐషర్ మోటార్స్, మారుతి సుజుకి, భారతి ఎయిర్‌టెల్ నష్టపోయాయి. సోనా బీఎల్‌డబ్ల్యూ, హ్యాపీయెస్ట్ మైండ్స్, మెట్రో బ్రాండ్స్, మహీంద్రా లైఫ్, బజాజ్ ఎలక్ట్రికల్స్, జెన్సోల్ ఇంజినీరింగ్, వక్రంగీ, టీసీఐ ఎక్స్‌ప్రెస్, శివ సిమెంట్, రోలెక్స్ రింగ్స్, ఎక్స్‌ప్లియో సొల్యూషన్, బ్రెయిన్‌బీస్ సొల్యూషన్స్, సుయోగ్ టెలి, గెలాక్సీ సర్ఫ్యాక్టెంట్స్ తదితర 460 స్టాక్‌లు బీఎస్ఈలో 52 వారాల కనిష్ఠ స్థాయికి చేరుకుంది.

# ట్రంప్ దెబ్బకు ఆటో విలవిల.. దిగుమతయ్యే వాహనాలపై 25 శాతం సుంకం

**వచ్చే వారం నుంచి అమల్లోకి కొత్త పన్ను**




అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనిచేశారు. విదేశాల్లో తయారై అమెరికాకు దిగుమతయ్యే కార్లపై 25 శాతం సుంకం విధిస్తున్నట్లు తాజాగా ప్రకటించారు. కానీ, అమెరికాలో తయారైన కార్లపై ఎలాంటి సుంకం ఉండదని స్పష్టంచేయడం విశేషం. ఈ సుంకం పెంపు వచ్చే వారం నుంచి అమలులోకి రానున్నట్లు ప్రకటించారు. ఇది శాశ్వతమైన చర్యగా పేర్కొన్న ఆయన.. దీంతో అమెరికా ఆర్థిక వ్యవస్థకు ప్రతియేటా 100 బిలియన్ డాలర్ల ఆదాయం సమకూరనున్నదని పేర్కొన్నారు. ఈ నిర్ణయం విదేశీ ఆటోమొబైల్ సంస్థలకు షాకిచ్చినట్లు అయింది. దేశీయ తయారీ రంగాన్ని ప్రోత్సహించడంతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ట్రంప్ సుంకాల పెంపును తెరపైకి తీసుకొస్తున్నారు. ఇతర దేశాల నుంచి దిగుమతయ్యే ఏ వస్తువుపైన 25 శాతం సుంకం విధించనున్నట్లు గతంలోనే పేర్కొన్నారు.

**ప్రాణసంకటంగా ఆటోమొబైల్...**

ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో విదేశీ ఆటోమొబైల్ సంస్థల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. యూఎస్‌కు ఎగుమతి చేయాలంటే అధికంగా పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ధరలు పెంచాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఒకవేళ ధరలు పెంచితే వాహన అమ్మకాలు పడిపోయే ప్రమాదం ఉన్నదని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం అమెరికా మార్కెట్లో సరాసరి కారు ధర 49 వేల డాలర్లు ఉండగా, త్వరలో భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు. ఇతర దేశాల నుంచి దిగుమతయ్యే కారుపై విధిస్తున్న సుంకం 12,500 డాలర్లకు ఎగబాకనున్నది. ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో దేశీయ ఎగుమతులపై నీలినీడలు కమ్ముకోనున్నది. ప్రతియేటా భారత్ నుంచి 7 బిలియన్ డాలర్ల విలువైన కార్లు అమెరికాకు ఎగుమతి అవుతుండగా..తాజా నిర్ణయంతో ఆయా సంస్థలు వెనక్కితగ్గే అవకాశాలున్నాయి. ప్రధానంగా యూఎస్ మార్కెట్లో పాగావేసిన టాటా మోటర్స్ అనుబంధ సంస్థ జేఎల్‌ఆర్‌పై ఈ ప్రభావం అధికంగా పడనున్నది. బ్రిటన్ ప్లాంట్లో తయారైన జేఎల్‌ఆర్ వాహనాలను ప్రతియేటా లక్షల వాహనాలను అమెరికాకు ఎగుమతి చేస్తుండటమే ఇందుకు కారణం. సుంకాల పెంపు ప్రతిపాదనపై వాహన సంస్థలతోపాటు వాహన విడిభాగాల తయారీ సంస్థలు కూడా ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. ఈ టారిఫ్ బాదుడుతో తమ ఉత్పత్తుల విక్రయాలపై ప్రభావం చూపనున్నాయని వారు వాపోతున్నారు. 2024లో భారత్ నుంచి 2.2 బిలియన్ డాలర్ల విడిభాగాలు అమెరికాకు ఎగుమతి అయ్యాయి.

**కుప్పకూలిన ఆటో షేర్లు...**

ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో దేశీయ ఆటోమొబైల్ రంగ షేర్లు కుప్పకూలాయి. టాటా మోటర్స్ షేరు అత్యధికంగా 5.50 శాతం నష్టపోయింది. దీంతోపాటు అశోక్ లేలాండ్ 2.77 శాతం తగ్గగా, ఐచర్ మోటర్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, అపోలో టైర్స్ షేర్లు పతనం చెందాయి. మొత్తంగా ఆటో ఇండెక్స్ ఒక్క శాతం తగ్గి 48,220.85కి పడిపోయింది. వీటితోపాటు వాహన విడిభాగాల తయారీ సంస్థల షేర్లు కూడా ఒత్తిడికి గురయ్యాయి. సోనా బీఎల్‌డబ్ల్యూ షేరు 5.89 శాతం నష్టపోగా, సంవర్ధన్ మదర్‌సన్ ఇంటర్నేషనల్ 2.22 శాతం, భారత్ ఫోర్జ్ 2.30 శాతం, ఏఎస్‌కే ఆటోమోటివ్ లిమిటెడ్ 1.83 శాతం, రామ్‌కృష్ణ ఫోర్జింగ్స్ షేర్లు పతనం చెందాయి.

**సుంకాలను తగ్గిస్తాం: భారత్...**

కొన్ని అమెరికా ఉత్పత్తులపై సుంకాలను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తంచేసింది. అయితే అగ్రరాజ్యం అమెరికా ఒత్తిడికి తలొగ్గి ఈ నిర్ణయం తీసుకోలేదని ప్రభుత్వ వర్గాలు స్పష్టంచేశాయి. 23 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులు ప్రతియేటా భారత్ దిగుమతి చేసుకుంటున్నది. ఇరు దేశాల మధ్య జరిగిన ఒప్పందంలో భాగంగా దిగుమతి చేసుకునే వస్తువులపై టారిఫ్‌ను 55 శాతం వరకు తగ్గించడానికి భారత్ అంగీకరించినట్లు ప్రభుత్వ వర్గాలు సూచనప్రాయంగా వెల్లడించాయి.

# హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్ టాప్-10లో అంబానీకి దక్కని చోటు అదానీ ఏ స్థానంలో ఉన్నారంటే..!



హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్-2025 టాప్-10 సంపన్నుల జాబితాలో ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేశ్ అబానీ స్థానం కోల్పోయారు. గత సంవత్సరంతో పోలిస్తే పెరిగిన అప్పుల కారణంగా అంబానీ సంపద రూ.లక్ష కోట్లు తగ్గింది. దాంతో ఆయన టాప్-10 నిష్క్రమించగా.. ఆసియాలో అత్యంత సంపన్నుడిగా తన స్థానాన్ని ఆయన నిలబెట్టుకున్నారు. ఈ జాబితాలో టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ అత్యంత సంపన్నుడిగా కొనసాగుతున్నారు. ఆయన మొత్తం సంపద ఊహించని విధంగా 82శాతం పెరిగి.. 420 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇక 266 బిలియన్ డాలర్ల సంపదతో అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్ రెండోస్థానంలో ఉన్నారు. 242 బిలియన్ డాలర్లతో మెటా సీఈవో జుకర్‌బర్గ్ మూడో స్థానంలో ఉన్నారు. మరో వైపు రూ.3.5లక్షల కోట్ల సంపదతో హెచ్‌సీఎల్‌కు చెందిన రోష్ని నాడార్.. టాప్-10 సంపన్న మహిళల జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఆమె తండ్రి శివ్ నాడార్ ఇటీవల హెచ్‌ఎస్‌ఎల్ 47శాతం వాటాను ఆమె పేరిట బదిలీ చేయడంతో ఐదో స్థానానికి చేరుకున్నారు. టాప్-10 జాబితాలో చోటు కోల్పోయిన ముఖేశ్ అంబానీ.. ఆసియాలో సంపన్నుడిగా కొనసాగుతున్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఇంధన, రిటైల్ వ్యాపారాలతో ఇబ్బందిపడుతున్నది. నష్టాల నేపథ్యంలో రిలయన్స్ గ్రూప్ చైర్మన్ సంపద తగ్గింది. అలాగే, హురున్ జాబితాలో భారత్‌లో అంబానీ కుటుంబం తొలి స్థానంలో నిలిచింది. సంపద 13 శాతం తగ్గినా.. రూ.8.6 లక్షల కోట్లుగా ఉన్నది. ఆ తర్వాత గౌతమ్ అదానీ కుటుంబం రెండో స్థానంలో నిలిచింది. గత సంవత్సరంలో అదానీ నిరకర విలువ దాదాపుగా రూ.లక్ష కోట్లు పెరిగింది. ప్రస్తుతం అదానీ కుటుంబం ఆస్తులు రూ.8.4లక్షల కోట్లు. రోష్ని నాడార్ కుటుంబం (రూ.3.5లక్షల కోట్లు), సన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్‌కు చెంది దిలీప్ సంఘ్వీ కుటుంబం రూ.2.5 లక్షల కోట్లుగా ఉన్నది. ఆయన సంపద 21శాతం పెరగడంతో ఈ జాబితాలో ఐదోస్థానంలో నిలిచారు. అజీమ్ ప్రేమ్‌జీ కుటుంబం (రూ.2.2 లక్షల కోట్లు), కుమార మంగళం బిర్లా కుటుంబం (రూ.2.0లక్షల కోట్లు) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. సైరస్ పూనావాలా కుటుంబం (రూ.2లక్షల కోట్లు), నీరజ్ బజాజ్ ఫ్యామిలీ (రూ.1.6 లక్షల కోట్లు), రవి జైపురియా కుటుంబం (రూ.1.4 లక్షల కోట్లు) , రాధా కిషన్ దమానీ కుటుంబం (రూ.1.4లక్షల కోట్లు)తో టాప్-10లో చోటు దక్కించుకున్నారు. గత సంవత్సరంలో పోలిస్తే బిలియనీర్ల సంఖ్య పెరిగి 284కు చేరింది. గతంలో బిలియనీర్ల జాబితాలో ఉన్న 27 మంది సంపద కోల్పోయినా.. మొత్తం సంపన్నుల సంఖ్య పెరగడం విశేషం. వీరి వద్ద మొత్తం ఉన్న సంపద రూ.98లక్షల కోట్లు. 90 మంది బిలియనీర్లతో ముంబయి అగ్రస్థానంలో కొనసాతున్నది. 'బిలియనీర్స్ క్యాపిటల్ ఆఫ్ ఆసియా' టైటిల్‌ని ముంబయి కోల్పోగా.. చైనాలో షాంఘై నగరం దక్కించుకున్నది.

# అమెరికాకు.. జీ హుజూర్ డిజిటల్ ట్యాక్స్ రద్దు..ఏప్రిల్ 1 నుంచే అమలు

**గూగుల్, ఎక్స్, మెటా, అమెజాన్ తదితర అమెరికా సంస్థలకు లాభం**

**ట్రంప్ టారిఫ్ ఒత్తిళ్లకు తలొగ్గుతున్న మోదీ సర్కారు**

**ఖజానా ఆదాయానికి వేల కోట్ల రూపాయల్లో గండి**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుకున్నది సాధిస్తున్నారు. ఇతర దేశాల సంగతెలా ఉన్నా.. భారత్ మాత్రం ట్రంప్ ఆంక్షలకు తలొగ్గింది. ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలు ఉంటాయంటూ అగ్రరాజ్యాధినేత చేసిన హెచ్చరికలకు మోదీ సర్కారు బాగానే భయపడిపోతున్నది మరి. అమెరికా వస్తూత్పత్తులపై ఇప్పటికే దిగుమతి సుంకాలను మినహాయించడం లేదా తగ్గిస్తూ వచ్చిన కేంద్రం.. ఇప్పుడు అక్కడి టెక్ కంపెనీలకూ భారీ లాభాల్ని కట్టబెడుతూ డిజిటల్ ట్యాక్స్‌ను రద్దు చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధికారికంగా ప్రకటించారు. ఏప్రిల్ 1 నుంచి 'గూగుల్ ట్యాక్స్'గా పాపులరైన ఈ డిజిటల్ ట్యాక్స్‌ను పూర్తిగా ఎత్తివేస్తున్నట్టు చెప్పేశారు.

**వేల కోట్లలో నష్టం...**

2016 జూన్ 1న ఆన్‌లైన్ అడ్వైర్టైజింగ్‌పై డిజిటల్ ట్యాక్స్ లేదా లెవలింగ్ ఫీ, ఈక్వలైజేషన్ లెవీని కేంద్రం తీసుకొచ్చింది. అంతేగాక 2020లో ఈ పన్ను పరిధిని మరింతగా విస్తరించింది. దేశీయంగా ఎలాంటి కార్యకలాపాలు లేకున్నా భారతీయ వినియోగదారుల నుంచి పెద్ద ఎత్తున ఆదాయాన్ని దక్కించుకుంటున్న గూగుల్, ఎక్స్, మెటా, అమెజాన్ తదితర విదేశీ డిజిటల్ సంస్థలే లక్ష్యంగా 6 శాతం పన్నును విధించారు. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25)లోనే దీనిద్వారా కేంద్రానికి దాదాపు రూ.3,343 కోట్ల ఆదాయం రావడం గమనార్హం. అయితే ట్రంప్ సర్కారు తమ దేశ టెక్నాలజీ సంస్థలపై అడ్డగోలుగా భారత్ పన్నులు వేస్తోందని మండిపడుతున్నది. ప్రతీకార సుంకాల హెచ్చరికల సందర్భంగా ఈ విషయాన్ని నొక్కిచెప్పింది కూడా. ఈ నేపథ్యంలో ఆర్థిక బిల్లు 2025కి చేసిన 59 సవరణల్లో ఈ డిజిటల్ ట్యాక్స్‌ను ఎత్తివేస్తున్నట్టు ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం చెప్పింది. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ఈ బిల్లుపై లోక్‌సభలో చర్చ జరగగా, వచ్చే నెల మొదలు ఈ పన్నుకు బ్రేక్ పడనున్నది. ఇదే జరిగితే గూగుల్, మెటా, ఎక్స్, అమెజాన్ వంటి అమెరికా సంస్థలకు వేల కోట్ల రూపాయలు అప్పనంగా మిగిలినట్టే. ఇదే సమయంలో ఖజానా ఆదాయానికీ గండి పడ్డట్టే. నిజానికి లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టేటప్పుడు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి మాట్లాడుతూ.. గత ఏడాదే ఈ-కామర్స్ లావాదేవీలపై 2 శాతం లెవలింగ్ ఫీజును తొలగించామని, ఇప్పుడు ఆన్‌లైన్ ప్రకటనలపై పడుతున్న 6 శాతం డిజిటల్ ట్యాక్స్‌నూ ఎత్తివేస్తున్నామని గొప్పగా చెప్పుకొచ్చారు. తద్వారా మన చట్ట సభల నుంచే అమెరికాను మెప్పించే ప్రయత్నం మోదీ సర్కారు చేసేసింది.

**ట్రంప్ భేటీలోనే..**

గత నెలలో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు ఆ దేశాధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 2030కల్లా ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 500 బిలియన్ డాలర్లకు చేర్చాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. అయితే మేము ప్రతీకార సుంకాలకు దిగితే భారత్‌పైనా ఆ ప్రభావం ఉంటుందని ట్రంప్ అన్నారు. ఈ నేపథ్యంలో మోదీ.. వచ్చీరాగానే కొన్నింటిపై సుంకాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుసుకుని కోతలు పెట్టారు.

**నిపుణుల మాటేంటి?**

భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అవుతున్న జనరిక్ ఔషధాలతో అమెరికన్ల వైద్య ఖర్చులు 60 నుంచి 70 శాతం తగ్గుతున్నాయని ఆర్థిక విశ్లేషకులు గుర్తుచేస్తున్నారు. అలాంటప్పుడు వీటిపై సుంకాలు వేస్తే అక్కడి ప్రజానీకానికే ఇబ్బందని అంటున్నారు. ఇక అమెరికా ప్రయోజనాల కోసం మన ఆదాయాన్ని వదులుకోవాల్సిన అవసరం ఎంతమాత్రం లేదని అంటున్నావారూ ఉన్నారు. ఐటీ, ఆటో, స్టీల్, ఎలక్ట్రానిక్స్ తదితర రంగాలకు వచ్చిన ఇబ్బందేమీ లేదని, ప్రపంచ దేశాలు అమెరికాతో ఎలా వ్యవహరిస్తున్నాయో.. అలాగే భారత్ కూడా ఉండాలని సూచిస్తున్నారు.

## ఎన్ఆర్ఐ డిపాజిట్లు అదుర్స్ ప్రవాస భారతీయులకు కలిసొస్తున్న రూపాయి పతనం

**ఏప్రిల్-అక్టోబర్ మధ్యకాలంలో 12 బిలియన్ డాలర్లు**



రూపాయి పతనం ప్రవాస భారతీయులకు కలిసొస్తున్నది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రోజుకొక కనిష్ఠ స్థాయికి పడిపోతుండటంతో విదేశాల్లో స్థిరపడిన భారతీయులు దేశీయంగా భారీగా పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్నారు. ఇక్కడ కూడా రియల్ ఎస్టేట్ రంగం అంతంత మాత్రంగానే ఉండటంతో ప్రత్యామ్నాయాల్లో భాగంగా డిపాజిట్లకు మొగ్గుచూపుతున్నారని రిజర్వు బ్యాంక్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఏడు నెలల్లో(ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు) ఏకంగా 12 బిలియన్ డాలర్ల విలువైన డిపాజిట్లు చేశారు. వీటిలో ఫారిన్ కరెన్సీ నాన్-రెసిడెంట్(ఎఫ్‌సీఎన్ఆర్) డిపాజిట్లు, నాన్-రెసిడెంట్ ఎక్స్‌టర్నల్(ఎన్ఆర్ఈ) డిపాజిట్లు, నాన్-రెసిడెంట్ ఆర్డినరి(ఎన్ఆర్‌వో) డిపాజిట్లు ఉన్నాయి. క్రితం ఏడాది ఇదే సమయంలో చేసిన 6.11 బిలియన్ డాలర్ల డిపాజిట్లతో పోలిస్తే రెండు రెట్లు పెరిగాయి. దీంతో అక్టోబర్ 2024 చివరినాటికి ఎన్ఆర్ఐ డిపాజిట్లు 162.69 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అంతక్రితం ఏడాది ఇది 143.48 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఒక అక్టోబర్ నెలలోనే ప్రవాస భారతీయులు బిలియన్ డాలర్ల విలువైన పెట్టుబడులు పెట్టడం విశేషం. వీటిలో అత్యధికంగా ఎఫ్‌సీఎన్ఆర్(బీ) డిపాజిట్ల రూపంలో వచ్చాయని సెంట్రల్ బ్యాంక్ వెల్లడించింది. ఏడాది క్రితం 2.06 బిలియన్ డాలర్లు రాగా, ఈసారి మూడింతలు పెరిగి 6.1 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని తెలిపింది. ఏడాది నుంచి ఐదేండ్ల కాలపరిమితితో కూడిన డిపాజిట్లకు అత్యధిక మంది ఎన్ఆర్ఐలు ఆసక్తి చూపుతున్నారని, ఈ డిపాజిట్లు కూడా విదేశీ కరెన్సీ రూపంలో చేస్తుండటం విశేషం.

## 15 ఎ రూ.26,999కే ఐఫోన్ 15.. ఫ్లిప్‌కార్ట్ బంపర్ ఆఫర్..!



15 ఎ ఐఫోన్ ఈ పేరు గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. గ్లోబల్ టెక్ దిగ్గజం ఆపిల్ సంస్థకు చెందిన ఐఫోన్లను కొనుగోలు చేయాలని ప్రతి ఒక్కరూ కలలు కంటుంటారు. అయితే, ఆ కలలు అందరికీ నెరవేరవు. అందుకు కారణం సాధారణ ఫోన్లతో పోలిస్తే ఐఫోన్ ధరలు చాలా ఎక్కువగా ఉండడమే. దీంతో కొందరు బెస్ట్ డిస్కౌంట్స్ కోసం ఎదురుచూసి వాటిని సొంతం చేసుకుంటుంటారు. అలాంటి వారికి ఓ గుడ్ న్యూస్. గతేడాది మార్కెట్‌లోకి వచ్చిన ఐఫోన్ 15 (128)పై ప్రముఖ ఈ కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ ఊహించని డీల్‌ను ప్రకటించింది. రూ.69,990 విలువైన ఈ ఫోన్‌ను రూ.27వేలకే అందిస్తోంది. సాధారణంగా 15 128+ ధర రూ.69,990. ఈ ప్రీమియం డివైజ్ ఇప్పుడు పలు డిస్కౌంట్లు, ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లను కలుపుకుని కేవలం రూ. 26,999కే ఫ్లిప్‌కార్ట్‌లో అందుబాటులో ఉంది. ఎక్స్ఛేంజ్‌లో గరిష్ఠంగా రూ.31,500 వరకు ఆదా చేసుకునే అవకాశాన్ని ఫ్లిప్‌కార్ట్ కల్పించింది. అందుకోసం మనం ఐఫోన్ 14ను ఎక్స్ఛేంజ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా చేస్తే ఈ స్మార్ట్‌ఫోన్‌ను రూ. 26,999కే మీ సొంతం చేసుకోవచ్చు. ఎక్స్ఛేంజ్ ఆఫర్ మినహాయింపుతో అయితే గరిష్ఠంగా 16 శాతం తగ్గింపుతో రూ.58,499కు ఫోన్ లభిస్తోంది. అంతేకాదండోయ్.. దీనిపై ఫ్లిప్‌కార్ట్ 'మినిట్స్' డెలివరీ సేవను కూడా అందిస్తోంది. ఎంపిక చేసిన ప్రదేశాల్లో కేవలం 14 నిమిషాల్లోనే ఈ ఫోన్‌ను డెలివరీ చేయనున్నట్లు వెల్లడించింది. అయితే ఇందుకోసం అదనపు ఛార్జీలు వర్తిస్తాయి. ఈ ఆఫర్ డిసెంబర్ 20 నుంచి 25 వరకు మాత్రమే అందుబాటులో ఉంది. నేటితో ఈ ఆఫర్ ముగియనుంది. ఐఫోన్ 15 గతేడాది (2023) సెప్టెంబర్‌లోలో విడుదలైన విషయం తెలిసిందే. బ్లాక్, బ్లూ, గ్రీన్, పింక్, ఎల్లో రంగుల్లో లభిస్తుందీ ఫోన్. ఐఓఎస్ 17 వర్షన్‌పై పని చేస్తున్న ఐ-ఫోన్ 15 ఫోన్.. ఆపిల్ ఏ16 బయోనిక్ చిప్ కలిగి ఉంటుంది. 6.1 అంగుళాల సూపర్ రెటీనా ఎక్స్‌డీఆర్ ఓలెడ్ స్క్రీన్, డైనమిక్ ఐలాండ్ వంటి ఫీచర్లు ఉంటాయి.

## పెరుగుతున్న డిజిటల్ చెల్లింపుల ట్రెండ్ 33శాతం పెరిగిన యూపీఐ క్యూఆర్ లావాదేవీలు




ఈ ఏడాది సెమీ అర్బన్‌తో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని రిటైల్ షాపుల్లో యూపీఐ క్యూఆర్ లావాదేవీలు 33శాతం పెరిగాయి. దేశంలో డిజిటల్ చెల్లింపుల ట్రెండ్ పెరుగుతుందనడానికి ఇదే నిదర్శనమని పేనియర్‌బై విడుదల చేసిన నివేదిక చెబుతున్నది. వ్యాపార రుణాలు, వ్యక్తిగత బంగారం రుణాలు, ఈ ప్రాంతాల్లో సులభ నిబంధనలపై రివాల్వింగ్ ఇచ్చిన రుణాలతో సహా రుణ ఉత్పత్తుల్లో 297శాతం పెరుగుదల నమోదైంది. గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఆర్థిక, డిజిటల్ సేవలు అందిస్తున్న 10లక్షల కంటే ఎక్కువ చిన్న రిటైలర్ల నుంచి సేకరించిన వాస్తవ లావాదేవీల డేటా ఆధారంగా నివేదికను రూపొందించింది. నివేదిక ప్రకారం.. బీమా పాలసీ కొనుగోలు, ప్రీమియం సేకరణ కోసం యూపీఐ క్యూర్ లావాదేవీల సంఖ్య ఈ ఏడాది జనవరి నుంచి నవంబర్ వరకు 127 శాతం పెరిగింది. అలాగే, కొత్తగా 96శాతం వినియోగదారులు పెరిగారు. పేనియర్ బై ఎండీ-సీఈవో ఆనంద్ కుమార్ బజాజ్ మాట్లాడుతూ బీమా, ఈ కామర్స్, రుణాలు తదితర సేవలు అందించేందుకు అవసరమైన సాధనాలను అందించడం ద్వారా స్థానిక రిటైలర్లకు సాధికారత కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మైక్రో ఏటీఎంలు, ఆధార్ ఆధారిత చెల్లింపుల వ్యవస్థ నుంచి నగదు ఉపసంహరణలు ఈ ఏడాది తగ్గుముఖం పట్టాయి. అలాగే, పీఎం కిసాన్ వంటి పథకాల కింద నగదుల బదిలీ సమయంలో ఏఈపీఎస్ ద్వారా నగదు ఉపసంహరణలు 35-45శాతం పెరిగాయి. జమ్మూ కాశ్మీర్‌లో నగదు విత్‌డ్రాలు 74 శాతం పెరిగాయి.

## ఓలా ఒకేరోజు 3,200 స్టోర్లు




ప్రముఖ ఎలక్ట్రిక్ వాహన సంస్థ ఓలా స్పీడ్ పెంచింది. ఒకేసారి దేశవ్యాప్తంగా 3,200 అవుట్‌లెట్లను తెరిచింది. దీంతో మొత్తం అవుట్‌లెట్ల సంఖ్య 4 వేలకు చేరుకున్నాయి. కొనుగోలుదారులకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో మెట్రో, ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో సైతం స్టోర్లను ప్రారంభించినట్లు ఓలా ఎలక్ట్రిక్ సీఎండీ భావిశ్ అగర్వాల్ తెలిపారు. దీంట్లోభాగంగా హైదరాబాద్‌లోనూ స్టోర్‌ను ప్రారంభించింది. సర్వీస్ సెంటర్ కలుపుకొని ఏర్పాటు చేసిన ఈ స్టోర్లలో పూర్తిగా ఆధునీకరించినట్లు చెప్పారు.

# మీ దీపాన్ని ఆరనివ్వరు



'అనాయాసేన మరణం.. వినా దైన్యేన జీవితం..' అని భగవంతుడిని కోరుకుంటారు చాలామంది. రోగాల పాలై, ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ.. దుర్భరమైన మరణం రావొద్దని దైవాన్ని ప్రార్థిస్తారు. ఎన్ని ఆరోగ్య సూత్రాలు పాటించినా.. అవసాన దశలో శరీరానికి ఏవో రుగ్మతలు రావడం ఖాయం. ఎవరో అదృష్టవంతులు రాత్రికి రాత్రి నిద్రలో కన్నుమూస్తారు! వృద్ధాప్యంలో ఎవరికీ భారం కాకుండా, ఎవరినీ దేహీ అనకుండా జీవితం సాగాలంటే మాత్రం అది మీ చేతుల్లోనే ఉంది. వయసులో ఉన్నప్పుడు ముందుచూపు లేకుండా వ్యవహరిస్తే.. ముదిమి వయసులో దేవుడు కూడా మిమ్మల్ని ఉద్ధరించలేడు. రిటైర్మెంట్ ప్లాన్ కచ్చితంగా చేసుకుంటే.. అనాయాసేన మరణం మాటేమిటో గానీ, వినా దైన్యేన జీవితానికి మాత్రం గ్యారెంటీ లభిస్తుంది. యంగ్ ఏజ్‌లో ఉన్నప్పుడు మనిషి జీవితం రాజమౌళి సినిమాలా కలర్‌ఫుల్‌గా అనిపిస్తుంది. వయసు పైబడే కొద్దీ.. ముగింపు లేని డైలీ సీరియల్‌లా భారంగా సాగుతుంది. జీవిత చరమాంకం కూడా సూపర్‌హిట్ కావాలంటే.. రిటైర్మెంట్ ప్లాన్ పక్కాగా ఉండాలి. మీ శేష జీవితాన్ని విశేషంగా గడపాలంటే.. ఇబ్బడిముబ్బడిగా ఆస్తులు కూడబెట్టడం కాదు! నెలకు లక్ష రూపాయల దాకా పెన్షన్ వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేసుకుంటే%ా% గడ్డాల నాడు కూడా బిడ్డలు మీ మాటలు వింటారు. ఇప్పుడంటే లక్ష వస్తే సరిపోతుంది. ఇప్పుడు మీరు ముప్పయ్‌లో ఉంటే మాత్రం ఈ లెక్క సరిపోదు. మీకు అరవై వచ్చేనాటికి నెలనెలా కచ్చితంగా రూ.2 లక్షలు మీ ఖాతాలో పడితేగానీ.. ప్రశాంత జీవితం గడిపే ఆస్కారం ఉండదు. కొత్త పెన్షన్ విధానంలో ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులకు కూడా రిటైర్మెంట్ తర్వాత కచ్చితమైన పెన్షన్ వచ్చే అవకాశం లేకుండా పోయింది. ప్రైవేట్ ఉద్యోగుల సంగతి సరేసరి. ఏ ఉద్యోగం చేస్తున్నా అరవై దాటాక నెలకు కనీసం రూ.లక్ష వచ్చేలా పెన్షన్ ప్లాన్ చేసుకోవడం చాలా అవసరం. మీరు, మీ తదనంతరం మీ జీవిత భాగస్వామికి కూడా అంతే మొత్తం పెన్షన్ వచ్చేలా ప్లాన్ తీసుకోవాలి. నలభై ఏండ్ల వ్యక్తి%ా% నెలకు కనీసం రూ.20 వేల చొప్పున ఎస్ఐపీ కడితే.. రిటైర్మెంట్ నాటికి అది దాదాపు రూ.2 కోట్లకు చేరుతుంది. అప్పుడు ఆ మొత్తాన్ని ఇతర పెట్టుబడి సాధనాల్లో మేలైన దాన్ని ఎంచుకొని ఇన్వెస్ట్ చేసి.. ప్రతినెలా మీకు గ్యారెంటీగా పెన్షన్ వచ్చేలా చూసుకోవాలి. స్పష్టంగా చెప్పాలంటే%ా% రిటైర్ అయ్యాక మీరు బంగారు గుడ్డు పెట్టే బాతులా ఉండాలన్నమాట. అంటే మీరున్నంత కాలం ఆదాయం రావాలి. మీరు పోతేనే ఆదాయం వచ్చేపనైతే.. సమస్యలు కొని తెచ్చుకున్నట్టే. కూడబెట్టిన సొమ్మును ఒక్కసారిగా తీసుకోకుండా.. నెలవారీగా వచ్చే ఏర్పాటు చేస్తే.. మీ లెవల్ మరోలా ఉంటుంది.

### పైసా మే పరమాత్మ..

ఈ మాటలు కాస్త కఠినంగా అనిపించినా, వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుంటేనే తెలివైన వారు అనిపించుకుంటారు. మానవ సంబంధాలన్నీ ఆర్థికం చుట్టూనే తిరుగుతున్నాయి. నెలకు ఎలాంటి ఆదాయం లేకుండా, కేవలం ఆస్తులు మూటగట్టుకొని ముసలితనంలోకి ప్రవేశిస్తే ఆశించిన ఆదరణ దక్కకపోవచ్చు. 'ముసల్ది, ముసలోడు ఎప్పుడు పోతారో!?' అని గోతికాడ నక్కల్లాగా ఎదురుచూస్తుంటారు వారసులు. అదే మీరు కామధేనువు అయితే! అంటే, మీరు బతికి ఉన్నంతకాలం నెలనెలా పెన్షన్ వస్తుందంటే మాత్రం మీ ప్రాణం అదే వారసులకు అపురూపంగా మారుతుంది. ఆస్తుల కోసం హత్యలు చేసే కిరాతకులు కూడా.. పెన్షన్ సొమ్ముకోసం తల్లిదండ్రులను నెత్తిన పెట్టుకొని చూసుకుంటారు. మీకు తిండి పెట్టకపోయినా, మంచి బట్ట కట్టకపోయినా.. మీ మనసు వికలం చెంది ప్రాణానికే ప్రమాదం రావొచ్చని కంగారుపడతారు. పొద్దునే కొడుకు గుడ్ మార్నింగ్ చెబుతాడు. 'తాతయ్యా, బామ్మా బై!' అంటూ మనవలు బడికి దారితీస్తారు. 'ఏం టిఫిన్ చేయమంటారు అత్తయ్యా' అని కోడలు మీ సలహా కోరుతుంది. 'పైసా మే పరమాత్మా హై' అంటే ఇదే!

### ఆయుష్షు పెంచుతారు

ఒక్కమాటలో చెప్పాలంటే.. వాళ్ల చేతులు కాలినా మీ దీపాన్ని ఆరనివ్వరన్నమాట. ఒంట్లో నలతగా ఉందంటే చాలు.. హుటాహుటిన ఆసుపత్రికి తీసుకెళ్తారు. బైపాస్ సర్జరీ చేయిస్తారు. ఇద్దరు కొడుకులు ఉంటే స్టంట్లు నేను వేయిస్తానంటే నేను వేయిస్తానంటూ స్టంట్లు చేస్తారు. ఓ లక్ష ఆసుపత్రి బిల్లు కట్టి మీ ఆయుష్షును పెంచితే.. మరో రెండేండ్లు పెద్ద ప్రాణం ఉంటుందని వారి నమ్మకం. ఆ రెండేండ్లూ నెలకు లక్ష వస్తుందనే ఆశ. ప్రస్తుతం మనదేశంలో పెన్షన్ అందుకుంటున్న వారిలో వందేండ్ల పైబడినవారు ఆరువేల మంది వరకు ఉన్నారు. వీళ్లకు ప్రతినెలా వస్తున్న పెన్షన్ లక్షకు పైనే! ఆ వారసులు వీళ్లను ఎంత ఆరోగ్యంగా చూసుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు. అందరూ అలా ఉంటారని కాదు! ఈ రోజుల్లో కాసులకే విలువ ఇచ్చేవాళ్లు చాలామంది కనిపిస్తున్నారు. మరో పాతికేండ్లకు ఇంటింటా ఈ తరహా వ్యక్తి ఉండొచ్చు. వారి దురాశే.. పెన్షనర్‌కు శ్రీరామ రక్ష!



# బీమాకు తగ్గుతున్న గిరాకీ ఏటేటా పడిపోతున్న కొత్త పాలసీ కవరేజీలు

**2023-24లో 4 నుంచి 3.7 శాతానికి క్షీణించిన వృద్ధి**

**ఐఆర్‌డీఏఐ వార్షిక నివేదికలో తేటతెల్లం**



ఓవైపు దేశంలో 'అందరికీ బీమా' లక్ష్యంతో భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికారిక సంస్థ (ఐఆర్‌డీఏఐ) ముందుకెళుతుంటే.. మరోవైపు ఏటేటా పాలసీలు తీసుకునేవారి సంఖ్య క్షీణిస్తున్నది. 2047కల్లా ప్రతీ భారతీయునికి బీమా ఉండాలన్నది బీమా రంగ రెగ్యులేటర్ ఐఆర్‌డీఏఐ ఆశయం. కానీ గత రెండు ఆర్థిక సంవత్సరాల తీరును చూస్తే.. ఇది నెరవేరడం అంత ఈజీ కాదని స్పష్టమైపోతున్నది. అవును.. ఐఆర్‌డీఏఐ 2023-24 వార్షిక నివేదికలోని వివరాలను చూస్తే ఇంతే మరి. గత ఆర్థిక సంవత్సరం (2023-24) దేశంలో ఇన్సూరెన్స్ పెనెట్రేషన్ (జీడీపీలో వార్షిక ప్రీమియంల నిష్పత్తి) 3.7 శాతానికి పరిమితమైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2022-23) ఇది 4 శాతంగా ఉండటం గమనార్హం. ఇక 2021-22లోనైతే 4.2 శాతంగా నమోదైంది. దీంతో ఏండ్లు గడుస్తున్నకొద్దీ కొత్త పాలసీలు అంతకంతకూ పడిపోతున్నాయన్నమాట. ఏటేటా ఇన్సూరెన్స్ కంపెనీలు వసూలు చేస్తున్న బీమా ప్రీమియంల ఆధారంగా ఈ బీమా పెనెట్రేషన్‌ను అంచనా వేస్తారన్న విషయం తెలిసిందే.

### జీవిత బీమాలో..

జీవిత బీమాను తీసుకోవడంలో చాలామంది అంతగా ఆసక్తి చూపట్లేదని తాజా ఐఆర్‌డీఏఐ రిపోర్టు ఆధారంగా తేటతెల్లమవుతున్నది. ఈ ఏడాది మార్చి 31తో ముగిసిన సంవత్సర కాలంలో లైఫ్ ఇన్సూరెన్స్ పెనెట్రేషన్ వృద్ధిరేటు 2.8 శాతానికి తగ్గుముఖం పట్టింది. అంతకుముందు ఏడాదిలో ఇది 3 శాతంగా ఉన్నది. ఇక నాన్-లైఫ్ కవరేజీలు 1 శాతంతో స్థిరంగా ఉన్నాయి. దీంతో దేశంలో బీమా వ్యాప్తికి మరింతగా కృషి చేయాలని బీమా రంగ సంస్థలకు ఐఆర్‌డీఏఐ పిలుపునిచ్చింది. వచ్చే 23 ఏండ్లలో (2047 నాటికి) దేశంలోని మొత్తం జనాభాకు బీమా సదుపాయం ఉండేలా శ్రమించాలన్నది.

### పెరిగిన తలసరి ప్రీమియం

గత ఆర్థిక సంవత్సరం తలసరి బీమా ప్రీమియం 95 డాలర్లకు పెరిగింది. అంతకుముందు ఇది 92 డాలర్లే. నాన్-లైఫ్ ఇన్సూరెన్స్‌లో 22 నుంచి 25 డాలర్లకు పెరగగా.. లైఫ్ ఇన్సూరెన్స్‌ల్లో 70 డాలర్లుగానే ఉన్నది. కాగా, 2016-17 నుంచి ఏటా తలసరి బీమా ప్రీమియంలు పెరుగుతూనే ఉన్నట్టు ఐఆర్‌డీఏఐ చెప్తున్నది. ఇదిలావుంటే గత ఏడాది ప్రపంచ బీమా నమోదులో వృద్ధి 7 శాతంగా ఉన్నది. జీవిత బీమాలో 2.9 శాతంగా, జీవితేతర బీమా పాలసీల్లో 4.1 శాతంగా ఉన్నట్టు అంచనా. ఇక 2023లో ప్రపంచ తలసరి బీమా ప్రీమియం 889 డాలర్లుగా ఉన్నది. అమెరికా, దక్షిణ కొరియా, బ్రిటన్‌లలో ఇన్సూరెన్స్ పెనెట్రేషన్ వరుసగా 11.9, 11, 9.7 శాతాలుగా ఉన్నాయి. దక్షిణాఫ్రికాలోనూ 11.5 శాతం నమోదవడం విశేషం. నాన్-లైఫ్ ఇన్సూరెన్స్ ఇండస్ట్రీలో 2023-24కుగాను క్లెయిముల నిష్పత్తి స్వల్పంగా తగ్గినట్టు ఐఆర్‌డీఏఐ తెలిపింది. 82.52 శాతంగా ఉందన్నది. 2022-23లో ఇది 82.95 శాతంగా ఉన్నది.

# పసిడి పరుగో పరుగు ఏడాదికాలంలో 30 శాతం వరకు పెరిగిన ధరలు



### 2025లో పెద్దగా మార్పుండదంటున్న విశ్లేషకులు

బంగారం ధగధగ మెరుస్తున్నది. అంతర్జాతీయ దేశాల్లో అనిశ్చిత పరిస్థితులు ఏర్పడటంతో పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాలవైపు మళ్లించడంతో ప్రస్తుతేడాది ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. దీంతో గడిచిన ఏడాదికాలంలో బంగారం, వెండి ధరలు 30 శాతం వరకు పెరిగాయి. అగ్రరాజ్యం అమెరికా ఆర్థిక సంక్షోభంలోకి కూరుకుపోతుండటం, పశ్చిమాసియా దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితులు కారణంగా ఈ ఏడాది ధరలు భారీగా పెరిగాయని విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. ప్రస్తుతం బంగారం ధరలు దేశవ్యాప్తంగా రూ.76 వేల నుంచి రూ.78 వేల స్థాయిలో ఉన్నాయి. కానీ, వచ్చే ఏడాది తులం పుత్తడి ధర రూ.81 వేల స్థాయిలో ఉంటుందని విశ్లేషకులు అంచనావేస్తున్నారు. పుత్తడితోపాటు వెండి ధరలు భారీగా పెరుగుతున్నాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో పాటు ఎలక్ట్రానిక్స్, సోలార్ ప్యానెళ్లు, హెల్త్‌కేర్, ఎలక్ట్రిక్ వాహనాల్లోనూ వెండి వాడకం భారీగా పెరిగింది. సరఫరా-డిమాండ్ మధ్య వ్యత్యాసం అధికంగా ఉండటం కూడా ధరలు పెరగడానికి కారణమని వారు అంటున్నారు.

### ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లు తగ్గించడం

ఫెడరల్ రిజర్వు బ్యాంక్ వడ్డీరేట్లను క్రమంగా తగ్గించడం కూడా ధరలు పెరగడానికి ప్రధాన కారణమని విశ్లేషిస్తున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడానికి వడ్డీరేట్లను అర శాతం తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం కూడా కారణమన్నారు. యూఎస్ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ మళ్లీ గెలవడంతో వ్యాపార అనుకూల నిర్ణయాలు తీసుకునే అవకాశాలున్నట్లు వ్యాపార వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు, ఈక్విటీ మార్కెట్లు కుప్పకూలుతుండటం కూడా ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను సురక్షితమైన గోల్డ్‌వైపు మళ్లించారు. గడిచిన రెండు నెలల్లో ఈక్విటీ మార్కెట్లు 11 శాతం వరకు నష్టపోయాయి. అలాగే పలు దేశాల సెంట్రల్ బ్యాంక్‌లు 500 టన్నులకు పైగా బంగారాన్ని కొనుగోలు చేశాయి.

**ధరలు పెరగడానికి ప్రధాన కారణాలు**

**అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొనడం**

**అమెరికా ఆర్థిక సంక్షోభంలోకి జారుకోవడం**

**పెట్టుబడిదారులు ఈక్విటీల కంటే అతి విలువైన లోహాలకు మొగ్గుచూపడం**

**క్రమంగా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గిస్తుండటం కూడా..**

**మధ్య తూర్పుదేశాల్లో యుద్ధమేఘాలు కమ్ముకోవడం ..**

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com